తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

బుధవారం 16.10.2024 | సంపుటి : 11 సంచిక : 95 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




## పార్టీలకతీతంగా దేశాభివృద్ధిలో

# కలిసిసాగుదాం

## రాజ్‌నాథ్‌సింగ్ పిలుపు

### దామగుండం రిజర్వు ఫారెస్టులో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణానికి,సీఎం రేవంత్‌తో కలిసి శంకుస్థాపన చేసిన కేంద్ర రక్షణ మంత్రి



- రక్షణరంగ పరికరాల తయారీలో ఖ్యాతిగడించిన హైదరాబాద్
- దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం
- ప్రాజెక్టు ఏర్పాటుకు అండగా నిలిచిన సీఎం రేవంత్‌కు అభినందనలు
- కలాం జయంతి నాడు ప్రాజెక్టు ప్రారంభించడం ఆనందంగా ఉందన్న రాజ్‌నాథ్ సింగ్

వికారాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి): పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో

మిగతా 2లో..

### దేశరక్షణలో మరో కీలక ముందడుగు



- ఈ విషయంలో రాజకీయాలు చేయం.. చేయనివ్వం
- తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది
- హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం
- శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ

మిగతా 2లో..

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన

# ఎన్నికల నగారా



- మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్
- జార్ఖండ్‌కు రెండు విడతల్లో నవంబర్ 13,20తేదీల్లో..
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు
- ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక
- కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరు




గనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది.

మిగతా 2లో..

### ఫలితాల ఎగ్జిట్‌పోల్స్‌పై ఆత్మపరిశీలన అవసరం

ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు

ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. వీటికి ఎటువంటి శాస్త్రీయత లేనప్పటికీ భారీ అంచనాలను సృష్టిస్తున్నాయని పేర్కొంది. ఇలాంటి భారీ అంచనాలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందని, ఈ విషయంలో మీడియా సహా భాగస్వామ్య పక్షాలు ఆత్మపరిశీలన చేసుకునే సమయం

మిగతా 2లో..

# తీరు మారని కెనడా

### భారత్‌పై ఆంక్షలకు సిద్ధమంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు

### ట్రూడో ఆరోపణల్లో నిజం లేదన్న భారత్



న్యూఢిల్లీ(జనంసాక్షి): ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశా రు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో న్యూదిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. అయితే, కెనడా ఆరోపణలు న్యూదిల్లీ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఎలాంటి సాక్ష్యాలు ఇవ్వకుండా ఒట్టావా నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తీవ్ర పదజాలంతో ఆక్షేపించింది. తాజా పరిణామాల నేపథ్యంలో సంజయ్‌కుమార్ వర్మను, మరికొందరు అధికారుల్ని అక్కడినుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలని కూడా నిర్ణయం తీసుకుంది. వారు ఈనెల 19వ తేదీ రాత్రి 11.59 గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని గడువు విధించింది. ప్రతిగా కెనడా సైతం ఆరుగురు భారత

మిగతా 2లో..



## గ్రూప్ 1 అభ్యర్థులకు

# శుభవార్త

### మెయిన్స్‌కు లైన్ క్లియర్

పరీక్షలపై పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్(జనంసాక్షి): గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో

మిగతా 2లో..


## కుదరదు.. ఏపీకి వెళ్లాల్సిందే

### తెలంగాణ ఐఏఎస్‌లకు క్యాట్ ఆదేశం




దిల్లీ(జనంసాక్షి): ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు వాకాటికరుణ, కె.ఆమ్రపాలి,వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్, జి.సృజనలకు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)లో ఊరట లభించలేదు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. ”ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చో టుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయిం పులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా?” అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరఫు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు.ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని

మిగతా 2లో..





## డీఎస్సీ కౌన్సిలింగ్ యథాతథం

సాంకేతిక సమస్య పరిష్కారం కావడంతో తొలగిన అడ్డంకులు

హాజరవ్వాలంటూ అభ్యర్థులకు అధికారుల సమాచారం

హైదరాబాద్(జనంసాక్షి): డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు మంగళవారం ఉదయం విద్యాశాఖ ప్రకటించినప్పటికీ సాంకేతిక సమస్య పరిష్కారం కావడంతో వెంటనే మళ్లీ కౌన్సిలింగ్ ప్రారంభించింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. డీఎస్సీ కౌన్సెలింగ్‌ను మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కౌన్సెలింగ్ పక్రియలో తలెత్తిన సాంకేతిక సమస్యలను అధికారులు పరిష్కరించారు.

మిగతా 2లో..



## మహారాష్ట్ర, జార్ఖండ్‌లకు పరిశీలకులుగా తెలంగాణ నేతలు

ఉత్తమ్, భట్టి, సీతక్కలను నియమించిన కాంగ్రెస్ అధిష్టానం

న్యూఢిల్లీ(జనంసాక్షి):మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. జార్ఖండ్‌కు డిప్యూటీ సీఎం భట్టి తోపాటు పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని నియమించారు. మహారాష్ట్ర లోని 5 డివిజన్లకు 11 మంది పరిశీలకులను నియమించగా.. అందులో తెలంగాణ నుంచి మంత్రులు ఉత్తమ్,సీతక్కకుబాధ్యతలు అప్పగించారు.

## ఇరాన్ అణు, చమురు స్థావరాల జోలికెళ్లం



### నెతన్యాహు ప్రకటన

టెల్‌అవీవ్(జనంసాక్షి): ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈక్రమంలో ఇరాన్ దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దాని అణుస్థావరాలను ధ్వసం చేస్తుందా అనే ఆందోళన ప్రపంచవ్యాప్తంగా నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరాన్ అణు, చమురు స్థావరాలపై దాడి చేయబోమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో నెతన్యాహు పేర్కొన్నట్లు అమెరికాకు చెందిన పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులు ఫోన్‌లో సంభాషించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఇరువురు నేతలు ఇరాన్‌పై ప్రతీకార దాడులకు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు అమెరికాకు చెందిన ఓ అధికారి పేర్కొన్నారు. ఇరాన్ చమురు స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులకు తెగబడితే ఇంధన ధరలు పెరిగిపోతాయని పలువురు విశ్లేషకులు ఆందోళన చెందుతున్నారు. ఇది అమెరికా ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కావున ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయం ఆలోచించాలని నెతన్యాహుకు బైడెన్ సూచించారు. ఆయన సూచనల మేరకు ఇరాన్ చమురు స్థావరాలపై ఇజ్రాయెల్

మిగతా 2లో..



## అజ్ఞాతం వీడిన ఖుద్స్‌ఫోర్స్ చీఫ్

చాలారోజుల తర్వాత బాహ్య ప్రపంచంలోకి ఇస్మాయిల్ ఖానీ

బీరూట్(జనంసాక్షి) ఇరాన్‌కు చెందిన అత్యున్నత దళం ఖుద్స్ ఫోర్స్ చీఫ్ ఇస్మాయిల్ ఖానీ చాలారోజుల తర్వాత బాహ్య ప్రపంచానికి కనిపించారు. ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్రాలను ఇరాన్ ప్రభుత్వ టీవీ ప్రసారం చేసింది. కొన్నాళ్లక్రితం ఇజ్రాయెల్ చేసిన దాడిలో ఆయన మరణించినట్లు ప్రచారం జరిగింది. అనంతరం.. ఇరాన్ రహస్యాలను ఇజ్రాయెల్‌కు చేరవేయడంతో ఆయనను అరెస్టు చేసినట్లు

మిగతా 2లో..

## చిత్తవుతున్న పత్తి రైతు

ఇంకెప్పుడు కొనుగోళ్లు చేస్తారు?

ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

ప్రభుత్వ తీరుపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్(జనంసాక్షి): పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం ఆడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న పెట్టుబడి సాయం అందించేలేదు, నేడు కష్టపడి పండించిన పంటను పంటను కొనుగోళ్లు చేయరా అని ప్రశ్నించారు. మార్కెట్‌కు దిగుబడి

మిగతా 2లో..

ఎన్నికల్లో ఉచితాలపై పిటిషన్..

## ఈసీ,కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

వార్త 10లో

# దేశీయ డేటా భద్రమే

**సమాచారం లీకేజీకి ఆస్కారం లేదు ● ‘ఆత్మనిర్భర్’లో భాగంగా.. డేటా సెంటర్లు**

**టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ(జనంసాక్షి):నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. ’ఆత్మనిర్భర్’లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా

మిగతా 2లో..





# ప్రో కబడ్డీ క్రీడాకారులకు ఉప్పల ఫౌండేషన్ చేయూత

**హైదరాబాద్(జనంసాక్షి):**అండర్ 14 ప్రో కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నాగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫాం షూస్ నీ ఏసిపి నరేష్ రెడ్డితో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయాలని ఆయన అన్నారు.చదువుతో పాటు క్రీడల్లో రాణించి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలి అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడాకారులకుఅన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయి కి ఎంపిక కావడం అభినందనీయం అని ఆయన అన్నారు.ఏసిపి నరేష్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించాలని చిన్నప్పటి నుండి క్రీడల మీద ఆసక్తి కలిగి వుండాలి అని ఆయన అన్నారు.అనంతరం క్రీడాకారులను వారు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోచ్ శంకర్, మమత , వెంకటేష్, రవి కుమార్ జయప్రద ,మాధవి, విమల తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ అణు, చమురు స్థావరాల జోలికెళ్లం

దాడులను విరమించుకున్నట్లు తెలుస్తుంది.'మేము అమెరికన్ ప్రభుత్వ ఆలోచనలు వింటాము. కానీ, ఇజ్రాయెల్ దళాల అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాం' అని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది. నెతన్యాహుకు యూఎస్ విజ్ఞప్తులు ఇజ్రాయెల్‌లోని ప్రజల డిమాండ్‌తో సమానమని ఇజ్రాయెల్‌కు చెందిన ఇంటెలిజెన్స్ మాజీ డైరెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా యూఎస్ ఆయుధాలతోనే ఇజ్రాయెల్ పోరాడుతుందని స్పష్టంచేశారు. అయితే ఈ అంశాలపై వైట్‌హౌస్ ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.ఇటీవల ఇరాన్ ఇజ్రాయెల్‌పై క్షిపణల వర్షం కురిపించింది. దాదాపు 180 క్షిపణులతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రతిజ్ఞ చేసింది. ఈ క్రమంలోనే ఇరాన్‌కు చెందిన అణు, చమురు స్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేసేందుకు చర్చలు జరుపుతుందనే కథనాలు వెలువడ్డాయి. అయితే అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇరాన్ అణుస్థావరాలపై కాకుండా ప్రత్యామ్నాయంగా దాడి చేయాలని బహిరంగంగానే ఇజ్రాయెల్‌కు సూచించారు.మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్‌మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20వ తేదీన, ఝార్ఖండ్‌లో రెండు దశల్లో నవంబర్ 13న తొలి విడత, 20న రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లుగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారుమహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను ప్రకటించింది. మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20వ తేదీన, ఝార్ఖండ్‌లో రెండు దశల్లో నవంబర్ 13న తొలి విడత, 20న రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లుగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. రెండు రాష్ట్రాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు తెలిపారు.

## అజ్ఞాతం వీడిన ఖుద్స్‌ఫోర్స్ చీఫ్

వార్తలొచ్చాయి. హెజ్‌బొల్లా చీఫ్ హత్యలో కూడా ఖానీ పేరున్నట్లు కథనాలొచ్చాయి. ఒక దశలో ఇంటరాగేషన్‌లో ఆయన కుప్పకూలినట్లు వీటిల్లో పేర్కొన్నారు. నిన్న ఇరాన్ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇవి పూర్తిగా అవాస్తవమని దౌత్యవర్గాలు పేర్కొన్నాయి. ఆయనకు సుప్రీంలీడర్ ఖమేనీ చేతులమీదుగా అత్యున్నత పురస్కారం ఇవ్వనున్నట్లు మరోవైపు ఐఆర్‌జీసీ పేర్కొంది.ఇటీవల మరణించిన ఐఆర్‌జీసీ కమాండర్ అబ్బాస్ నీలోఫరుసన్‌కు సంబంధించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇది ఇరాక్‌లోని కర్బలాలో జరిగింది. ఇరాన్‌కు విదేశాల్లో అవసరమైన ఆపరేషన్లను ఖుద్స్ ఫోర్స్ నిర్వహిస్తుంది. లెబనాన్‌లో హెజ్‌బొల్లా, గాజాలో హమాస్, యెమన్‌లో హూతీలకు ఇది చేదోడువాదోడుగా ఉంటుంది.2020లో నాటి ఖుద్స్‌ఫోర్స్ చీఫ్ ఖాసీం సులేమానినిపై అమెరికా దాడిచేసి మట్టుబెట్టింది. అనంతరం ఆ బాధ్యతలను ఇస్మాయిల్ ఖానీకి అప్పజెప్పింది. ప్రస్తుతం గాజా, లెబనాన్‌లో జరుగుతున్న యుద్ధాల్లో ఆయనదే కీలక పాత్ర.

## చిత్తవుతున్న పత్తి రైతు

వచ్చినా సీసీఐ కేంద్రాలు ఎక్కడన్నారు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పి దళారుల రాజ్యం తెస్తారా అని నిలదీశారు. బడే భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం చేస్తుండగా, ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో పత్తికి మద్దతు ధరకు మించి రూ.8,257 ఇస్తున్నారని, మరి తెలంగాణలో రేతుకు చెల్లిస్తున్నది కేవలం రూ.5 వేలేనా అని ప్రశ్నించారు. రెండేండ్ల క్రితం పత్తి ధర రూ.10 నుంచి రూ.15 వేలు పలికిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ అనర్థం ఏమిటని ఎక్స్ వేదిగా ఫైర్ అయ్యారు. 'బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం. ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు. గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు. మరి తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా?. మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ?. ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా?. రెండేళ్ల క్రితం పత్తికి 10 నుంచి 15 వేల ధర. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏమిటీ అనర్థం?. నిన్న పెట్టుబడి సాయం అందించలేదు.. నేడు కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా..? పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం. ముందుచూపు లేని ముఖ్యమంత్రి వల్లే ఈ అన్యాయం.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

**ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి**

రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.గురుకుల భవనాలకు అ÷-దదె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని కేటీఆర్ విమర్శించారు. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా? రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో సర్కార్ చెలగాట మాడుతోందన్నారు.

# పార్టీలకతీతంగా దేశాభివృద్ధిలో కలిసిసాగుదాం

ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు."కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతిక యుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై



ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి" అని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు.

## దేశరక్షణలో మరో కీలక ముందడుగు



మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. "మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పా టుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివా దాలకు తెరలేపుతున్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌కు సిఎం రేవంత్ ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం నుంచి చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్ తో అనర్థాలు జరు గుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి . రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్దాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధించిన అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్దాలు చెబుతున్నారని సీఎం రేవంత్ విమర్శించారు.వికారాబాద్ జిల్లా నుంచి తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తాను ప్రాతినిధ్యం ఈ ప్రాజెక్టును అడ్డుకుంటే ఆ శివుడే వారికి తెలివి ప్రసాదిస్తారని అన్నారు దేశ రక్షణ కోసం రాజనీతితో ఆలోచించి ఒక మంచి కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు దేశ రక్షణ కోసం చేపట్టే పని కోసం అన్ని పార్టీలు ఏకమై కలిసి రావాలని దేశాన్ని అందరం కలిసి కాపాడుకోవాలని కోరారు ఇది సురక్షితమైన ప్రాజెక్టు అని లక్షల చెట్లు తీసేసేది ఏం లేదని అబద్ధాలు చెప్పే వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు వి ఎల్ ఎఫ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పని పూర్తయ్యే వరకు ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు దామగుండంలో ప్రజలు విశ్వసించే పవిత్ర దేవాలయం ఉందని అక్కడ ప్రజలు వెళ్లి దర్శనం చేసుకునే విధంగా దారిని ఏర్పాటు చేయాలని సౌకర్యాలు కల్పించాలని కోరారు ఈ ప్రాంత పిల్లలు చదువుకునే విధంగా అవకాశాలను కల్పించాలని అన్నారు నివి పాఠశాలలో మూడో వంతు స్థానిక పిల్లలు చదువుకునే విధంగా అవకాశం కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## గ్రూప్ 1 అభ్యర్థులకు శుభవార్త

తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమ తించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## భాజపా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కె.లక్ష్మణ్

**నియమించిన పార్టీ అధిష్టానం**

**ఢిల్లీ(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా భాజపా సంస్థాగత ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను భాజపా సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్‌కు అప్పగించింది. ఈ మేరకు ఆయన్ను భాజపా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమించింది. భాజపా ఉపాధ్యక్షురాలు రేఖా వర్మ, భాజపా లోక్‌సభ ఎంపీ సంబిత్ పాత్రా, రాజ్యసభ ఎంపీ నరేశ్ బన్సల్‌లను సహాయ రిటర్నింగ్ ఆఫీసర్‌లుగా నియమిస్తూ మంగళవారం భాజపా నోటిఫికేషన్ విడుదల చేసింది. భాజపా జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నియామకాలకు ఆమోదం తెలిపారు.తెలంగాణకు చెందిన కె.లక్ష్మణ్ ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. అంతేకాకుండా ఆయన భాజపా ఓబీసీ మోర్చ అధ్యక్షుడిగానూ కొనసాగుతున్నారు. మరోవైపు, భాజపా కొత్త అధ్యక్షుడిని ఎన్నికొనే ప్రక్రియ డిసెంబర్‌లో ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగిసి, దాదాపు సగం రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాక భాజపా నూతన అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది.

## డిఎస్సీ కౌన్సిలింగ్ యధాతథం

దీంతో కౌన్సెలింగ్‌కు వచ్చి వెనుదిరిగిన వారికి ఆయా జిల్లాల డీఈవోలు కౌన్సెలింగ్‌కు రావాలని మళ్లీ సమాచారం ఇచ్చారు.డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న కొత్త టీచర్లకు మంగళవారం పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అయితే సాంకేతిక కారణాలతో కౌన్సెలింగ్ వాయిదా పడింది. కాగా, కౌన్సెలింగ్ బుధవారం ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కానీ సమస్య పరిష్కారం కావడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

## కుదరదు.. ఏపీకి వెళ్లాల్సిందే..

పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. వాదనల అనంతరం .. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## డిఎస్సీ కౌన్సిలింగ్ యధాతథం

దీంతో కౌన్సెలింగ్‌కు వచ్చి వెనుదిరిగిన వారికి ఆయా జిల్లాల డీఈవోలు కౌన్సెలింగ్‌కు రావాలని మళ్లీ సమాచారం ఇచ్చారు.డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న కొత్త టీచర్లకు మంగళవారం పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అయితే సాంకేతిక కారణాలతో కౌన్సెలింగ్ వాయిదా పడింది. కాగా, కౌన్సెలింగ్ బుధవారం ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కానీ సమస్య పరిష్కారం కావడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉం టుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజీపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభు త్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

## ఎగ్జిట్‌పోల్స్‌పై ఆత్మపరిశీలన అవసరం

ఆసన్నమైందని తెలిపింది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ఈవిధంగా స్పందించింది. "ఎగ్జిట్‌పోల్స్ తో మాకు సంబంధం ఉండదు. అయితే, శాంపిల్ సైజ్ ఏంటి.,? సర్వేలు ఎక్కడ జరిగాయి. అంచనాలకు అనుగుణంగా ఫలితాలు రాకుంటే మన బాధ్యత ఎంతవరకు? అనే విషయంలో భాగస్వామ్య పక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. మీడియాకు స్వీయ నియంత్రణ అవసరం" అని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. అంచనాలు, వాస్తవ ఫలితాల మధ్య అంతరమనేది చివరకు నిరాశకు దారితీస్తుందన్నారు. ఇటీవల హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇవ్వగా.. వాస్తవ ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా వచ్చిన నేపథ్యంలో రాజీవ్ కుమార్ ఇలా స్పందించారు.మరోవైపు హరియాణా ఎన్నికల ఫలితాల సందర్భంగా కాంగ్రెస్ చేసిన ఆరోపణలపైనా ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చింది. ముఖ్యంగా ఈవీఎం బ్యాటరీలపై చేసిన ఆరోపణలకు స్పందిస్తూ.. అవి కాలిక్యులేటర్ మాదిరిగానే ఉంటాయని పేర్కొంది. ఈవీఎంలపై వచ్చిన 20 ఫిర్యాదులకు వాస్తవాలతో కూడిన వివరణ ఇస్తామని పేర్కొంది. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు మొదలైన అరగంటలోపే టీవీల్లో ఫలితాలపై విశ్లేషణలు చేయడాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రశ్నించారు.

## తీరు మారని కెనడా

దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది ఇంతటితో ఆగలేదు. ఈసారి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును తెరపైకి తెచ్చింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడా భూభాగంపై పని చేస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ఆంక్షల ప్రస్తావన తెచ్చారు. మరోవైపు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో భారత ఏజెంట్లకు సంబంధాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో పని చేస్తున్నారంటూ ఆరోపించింది. 'కెనడాలో ఉన్న భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి పని చేస్తున్నాయి' అని ఆరోపించింది. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి వివరాలను రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు సోమవారం రాత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఏజెంట్లు తమ భూభాగంపై హత్యలు, హింసాత్మక కార్యకలాపాలకు (బ၊సతినీబీబ ఇ఼సతిపతినిజీ జీఇ఼బితిలతిబా) పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. కెనడాలోని దక్షిణాసియా కమూనిటీని ముఖ్యంగా ప్రో ఖలిస్థానీలను భారత ఏజెంట్లు లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నేర కార్యకలాపాల్లో బిష్ణోయ్ గ్రూప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఈ గ్యాంగ్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధాలు ఉన్నట్లు తాము విశ్వసిస్తున్నామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ ఆరోపణలకు ఒట్టావా ఎలాంటి ఆధారాలను చూపకపోవడం గమనార్హం.

**ట్రూడో ఆరోపణల్లో నిజం లేదు : భారత్**

కెనడాలో నేర కార్యకలాపాలకు భారత్ మద్దతు ఇస్తోందంటూ ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే నిందలు మోపడం వంటి విధానాన్ని కెనడా మొదటి నుంచీ అవలంబిస్తోందని ఆరోపించింది. నిజ్జర్ హత్య కేసుకు సంబంధించి విశ్వసనీయమైన సమాచారాన్ని ఇచ్చామని కెనడా చేస్తున్న వాదనల్లో నిజం లేదని తెలిపింది. గతంలో చేసిన ఆరోపణల్లో భాగంగానే పాత విషయాలను ట్రూడో మళ్లీ తెరపైకి తెచ్చారని విదేశాంగశాఖ వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. "నిజ్జర్ హత్య కేసులో భారత్‌కు విశ్వసనీయమైన సాక్ష్యాధారాలను అందించామన్న కెనడా అధికారుల వాదనలో నిజం లేదు. అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే భారత్‌పై నిందలు మోపడం.. మొదటి నుంచి కెనడా విధానం ఇదే. దక్షిణాసియా వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి నేరస్థులను భారత ఏజెంట్లు ఉపయోగించుకుంటున్నారని కెనడా పోలీసుల ఆరోపణలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
W.P.No15535 of 2024
Between :
Samba Purnachander Rao S/o Late Venkatesham
...Petitioner
AND
The State of Telangana Rep.by its Principal Secretary, Energy Department Secretariat, Hyderabad & 4 Others
Respondent No.5: Valladasu Raghavulu S/o. Bhushanam, Occ : Business,R/o. Viswanadha Colony, Kothagudem Town and mandal, Bhadradri Kothagude District.
...Respondents
NOTICE
That the above names petitioner filed WP.No. 15535/2024 against the respondent No.5. i.e. Valladasu Raghavulu, the Writ petiton is posted on 25-10-2024 for your appearance, therefore, you are hereby informed to appear before the above said court on 25-10-2024 at 10.30 AM, either in person or through your counsel, else matter will be heard in your absence
// Bye order of the Hon'ble High Court//
R.R.KALYAN, Advocate,
H.No.8-84, Road No.3, Dilsukhnagar,
Hyderabad, cell : 9492050242

## దేశీయ డేటా భద్రమే

మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపె నీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్ర భుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరి స్తోం దన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.



**లింకు డాక్యుమెంట్ పోయినవి**

నా యొక్క ఇంటి లింకు డాక్యుమెంట్ పోయినవి. **మేస్త్రి రవి** తండ్రి: **మేస్త్రీ కురుమన్న.** నర్వ నుండి మరికల్‌కు తేది:27.9.2024న బస్సులో వస్తున్న సందర్భంలో నాడు నా ఇంటి ఒరిజినల్ లింకు డాక్యుమెంటు పోయినవి, లింకు డాక్యుమెంటు నెంబర్ 340,341/2006 పోయినవి9618721977 ఈ సెల్ నెంబర్‌కి తెలుపగలరు

### ఖుదాబక్ష్‌పల్లి గుట్టలలో జరిగిన

# భూ కుంభకోణంపై దర్యాప్తేదీ?

- బ్లాక్ మనీతో వందలు ఎకరాలు కొన్న బడాబాబులు ఎవరు?
- బోగస్ కంపెనీ పేరుతో అక్రమ మార్గాల ద్వారా భారీగా భూములు కొనుగోలు
- నల్లగొండ జిల్లా మర్రిగూడ, గట్టుపల్ మండలంలో భారీగా కొనుగోలు
- భూములు కొనుగోలు చేసిన బడా బాబులపై దర్యాప్తు జరిపేనా?



**మర్రిగూడ, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ హయాంలో ఖుదాబక్ష్ పల్లి గుట్టలలో జరిగిన భూ కుంభకోణంపై దర్యాప్తు జరగడం లేదు. బోగస్ కంపెనీల పేరుతో బ్లాక్ మనీతో వందల ఎకరాలు కొన్న బడాబాబులు ఎవరు? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మర్రిగూడ మండలంలోని ఖుదాబక్ష్ పల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 38,39,40,41,42,43,44, గట్టుపల్ మండలంలోని సోమరాజుగూడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 155, నుండి 204 వరకు గల వందల ఎకరాలు గట్టుప్పల మండలం ఏర్పడక ముందు సోమరాజుగూడ, అంతంపేట గ్రామాలు మర్రిగూడ మండలంలో ఉన్నాయి. 2000 నుండి 2022 అప్పటి రెవిన్యూ అధికారులతో అండదండలతో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రజాప్రతినిధులు బోగస్ కంపెనీల పేరుతో అక్రమ మార్గాల ద్వారా భారీగా భూములు కొనుగోలు చేశారు, బిఆర్ఎస్ నాయకులు ఈ గ్రామాల పరిధిలో ఎన్నో భూ కుంభకోణాలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తమ వద్ద ఉన్న నల్లధనాన్ని తెల్లదనంగా మార్చుకునేందుకే వేల ఎకరాలను బోగస్ కంపెనీల పేర్లతో కొన్నట్లు తెలుస్తోంది. అప్పటి తహసీల్దార్‌కు 5 నుండి 10 కోట్ల వరకు కమిషన్ రూపంలో వచ్చిందంటేనే అర్థం అవుతున్నది. ధరణిని అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎన్నో భూ కుంభకోణాలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎంపీ, ప్రజాప్రతినిధి కలిసి బినామీ కంపెనీల పేరుతో భారీ భూ కుంభకోణం జరిపినట్లు ఆరోపణలు వస్తున్నాయి, ప్రజా ప్రభుత్వంలో నైనా ధరణిని అడ్డుపెట్టుకొని అక్రమంగా భూములు కొన్న బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులపై, బినామీలపై విచారణ జరిగేనా, ఆదాయానికి మించిన ఆస్తులు ఆదాయ పన్ను ఎగ్గొట్టడానికి ఈ కొత్త తరహా పన్నాగం, ఆదాయ పన్ను, ఈడి భూములు కొనుగోలు చేసిన బడా బాబులపై దర్యాప్తు జరపాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### అద్దె భవనాల్లో కొనసాగుతున్న

# గురుకుల పాఠశాలలకు తాళాలు

- అయోమయంలో విద్యార్థులు
- స్పందించిన గురుకుల పాఠశాలల ఉన్నతాధికారులు
- వారం రోజుల గడువు





**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు యజమానులు తాళాలు వేశారు. గత ఏడు, ఎనిమిది నెలలుగా గురుకుల పాఠశాలల అధికారులను అద్దె డబ్బులు చెల్లించాలని అడిగినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన నేపథ్యంలో తాళాలు వేసినట్లు అద్దె భవన యజమానులు తెలిపారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఏడు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు ఉండగా ప్రతి గురుకుల పాఠశాల భవనం యజమానికి దాదాపు తొమ్మిది నెలల బకాయిలు ఉన్నప్పటికీ గురుకుల సొసైటీలు సకాలంలో అద్దె బిల్లులు చెల్లించడం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాలయ ప్రైవేట్ భవన యాజమాన్య సంఘం పిలుపుమేరకు గురుకుల పాఠశాలలకు తాళం వేసినట్లు భవన యజమానులు తెలిపారు. మంచిర్యాల జిల్లాలో బెల్లంపల్లి, తాండూరు, లక్షెట్టిపేట మహాత్మా జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల లకు యజమానులు తాళాలు వేశారు. బెల్లంపల్లి, లక్షెట్టిపేట భవన యజమానులు అధికారుల హామీ తాళం తీసి వెళ్లారు .తాండూరు బిసి గురుకుల పాఠశాల యజమాని మాత్రం తాళం వేసి వెళ్లిపోవడముతో దసరా సెలవులు ముగించుకొని పాఠశాలకు వచ్చిన విద్యార్థులు తాళం చూసి అయోమయానికి గురయ్యారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలకు అన్నింటికీ తాళాలు వేయాలని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర గురుకుల విద్యాలయ ప్రైవేట్ భవన యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో ప్రయివేట్ బిల్డింగ్ యజమానులు తాళాలు వేయడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నూరు లోని బిసి గురుకుల అద్దె భవన యజమాని సత్యం తాళం వేయడానికి వెళ్లగా ప్రిన్సిపాల్, డిసిఓ ,ఆర్సీఓ, స్థానిక ఎమ్మెల్యే వారం రోజులు గడువు ఇవ్వాలని ఈ లోపు భవన పూర్తి అద్దె బకాయిలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో తాళం వేయడం విరమించుకున్నట్లు తెలిపారు. గురుకుల విద్యాలయ ప్రైవేట్ భవన యాజమాన్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 320 గురుకుల పాఠశాలలుండగా అందులో తొమ్మిది గురుకుల పాఠశాలలు మాత్రమే ప్రభుత్వ భవనాలలో కొనసాగుతున్నాయని, మిగతా 311 గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులకు తాళాలు వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకుల విద్యాలయాలకు సంబంధించిన అద్దె బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు.

# న్యాయవాదుల సమస్యలను పరిష్కారానికి పని చేస్తా

- నాకు అవకాశం ఇవ్వండి
- ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా న్యాయవాదుల బార్ అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేసి వారి మద్దతును తనకు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ... నా రాజకీయ ప్రస్థానం కరీంనగర్ కోర్టు నుండి ప్రారంభమైందని నాకు ఈ సమాజంలో గుర్తింపును రాజకీయంగా ప్రోత్సాహం కూడ ఈబార్ అసోసియేషన్ నాకు ఇచ్చిందని, ఇప్పుడు ఎమ్మెల్సీగా కూడ ఈ బార్ అసోసియేషన్ సభ్యుల సహకరం అలాగే ఉండాలని కోరుతున్నానని వారు అన్నారు. బాధ్యత కలిగిన పౌరునిగా ఓటు హక్కును వినియోగించుకోవడం మన ప్రాదమిక హక్కు మీరు వేసే ఓట్లు పట్టభద్రుల జీవితాలలో ఒక భరోసా కల్పిస్తుందని 2021 నవంబర్ లోపు డిగ్రీ పూర్తైన వారందరూ నవంబర్ 6వ లోపు పట్టభద్రులు ఓటరుగా నామోదు చేయించుకోవాలని ఈ నియోజకవర్గ పరిధిలో అన్ని అన్ లైన్ సెంటర్లలో లేదా మా కార్యాలయంలో కానీ ఓటర్ ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు అందజేస్తే మేమే ఆన్లైన్ లో ఎంట్రీ చేస్తామని వారు తెలియజేశారు. డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్లు గా నామోదు చేసుకోవాలని పోయినసారి నామోదు చేసుకొని ఓట్లు వేసినవారు కూడ మళ్ళీ ఈసారి కూడ నామోదు చేసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడిగా మిలో ఒకడిగా నాకు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల, నిరుద్యోగుల, సమస్యల మీద ఒక అవగాహన కలిగిన వ్యక్తిగా వాటి పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని ఈ నాలుగు జిల్లాలకు చెందిన పట్టభద్రుల, నిరుద్యోగుల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని అన్నారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతిఒక్క పట్టభద్రుడికి దేశంలో ఎక్కడ లేనటువంటివిధంగా కేవలం ఒక్క రూపాయకే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు సర్దార్ తెలిపారు. రవీందర్ సింగ్ కు సన్మానం చేసి న్యాయవాది సుంకె దేవకిషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ఖర్చులకు రూ.10,116 విరాళాలం అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోలు రాజుకుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి నాగరాజు, న్యాయవాదులు అనీల్, తవుటు మురళి, పురెల్ల రాములు, విక్రం, సాదవేణి వినాయ్, మిరియల్ కర్ మునిందర్, కనకం వంశి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ




**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** కరీంనగర్ లో మంగళవారం రోజు అంబేద్కర్ నగర్ చౌరస్తాలో సామాజిక కార్యకర్త మహమ్మద్ అమీర్ ఆధ్వర్యంలో మిస్సైల్ మాన్ భారతరత్న , మాజీ రాష్ట్రపతి డా.ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూడ చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, టీపీసిసి అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు, సంయుక్తంగా కలిసి విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశం గర్వించదగ్గ నాయకులని మహామేధావి వారు చేసిన అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయని వారిని ఆదర్శంగా తీసుకొని అందరూ వారి అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. టిపీసీసీ అధికర ప్రతినిధి రోహిత్ రావు మాట్లాడుతూ...స్వాతంత్రం వచ్చి 77 సం..లలో ఇప్పటి వరకు కరీంనగర్ నగరంలో మైనార్టీ నాయకుని విగ్రహం నగరంలో లేదని ఇదే మొదటి ఒక మైనార్టీ నాయకుని విగ్రహం అని ఏపీజే అబ్దుల్ కలామ్ విగ్రహం పెట్టడం చాలా హర్ష నియమని, ఏపీజే అబ్దుల్ కలాం ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రజ్ఞుడని వారి కీర్తిని కొనియాడారు. సామాజిక కార్యకర్త, విగ్రహ వ్యవస్థాపకులు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ... నేను రాహుల్ గాంధీ పాదయాత్ర, భారత్ జోడోయాత్ర చేస్తున్న సమయంలో రామేశ్వరం వెళ్లి వారి ఇల్లు, మ్యూజియం, వారి సమాధిని సందర్శించడం జరిగిందని అక్కడ వారి గురించి తెలుసుకోవడానికి దేశం, ప్రపంచం నలు మూలల నుంచి వస్తున్న ప్రజలను చూసి నేను ఆశ్చర్య పోవడం జరిగిందని వారి విగ్రహం ఎలాగైనా కరీంనగర్ లో పెట్టాలని అక్కడే నిశ్చయం చేసుకొని రావడం జరిగిందని రెండు సంవత్సరాల తర్వాత అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం రోజు విగ్రహం పెట్టడం చాలా సంతోషమని మహమ్మద్ అమీర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, కార్పొరేటర్లు కుర్ర తిరుపతి, ఆర్ష మల్లేశం, షర్ఫుద్దీన్, మెండి చంద్రశేఖర్, అలీబా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, సమద్ నవాబ్, సయ్యద్ కామారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి జూపల్లి కలిసిన ఎమ్మెల్యే

**నిజంసాగర్ అక్టోబర్ 15 (జనంసాక్షి) :** దసరా పండుగను పురస్కరించుకొని మంగళవారం నాడు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హైదరాబాదులోని రవీంద్ర భారతి లో మంత్రి జూపల్లి కృష్ణారావును కలసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రికి శాలువా కప్పి విశ్వగుచ్చం అందించారు. ఆయనతోపాటు నిజంసాగర్ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మహమ్మద్ నగర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండలం కాంగ్రెస్ నాయకులు చీకోటి మనోజ్ కుమార్, మల్లయ్య గారి ఆకాష్, గుర్రపు శ్రీనివాస్, వెంకటేశం, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం సంస్కృతి బండి జీ!



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 15 (జనం సాక్షి) :** కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమైతే గడీల పాలన అన్నారాయన. గాంధీ కుటుంబం అధికారంలోకి వస్తే కుటుంబ పాలన అంటూ ఎద్దేవా చేశారు. బిజెపి అగ్ర నేతలు తెలంగాణకు వస్తే ఒకసారి చెప్పులెత్తి రెండోసారి కాళ్లకు వంగి దండం పెట్టారు. ఇదేం సంస్కృతి బండి అంటూ జనం చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేవీ రాడార్ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడానికి వస్తున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎయిర్ పోర్టులో స్వాగతం పలకడానికి వెళ్లారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజు నాథ్ సింగ్ విమానం దిగగానే స్వాగతం పలుకుతూ ఆయన కాళ్లకు వంగి దండం పెట్టడం చర్చనీయాంశంగా మారింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు వేదికపై ఆయనకు చెప్పులు అందిస్తున్న వీడియో అప్పట్లో ప్రసారం మాధ్యమాల్లో తెగ వైరల్ అయింది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రావడం మర్యాదపూర్వకంగా ఆయన కాళ్లకు వంగి దండం పెట్టడం చర్చనీయాంశంగా మారింది. అప్పట్లో బండి సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్రం బీజేపీ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ఇప్పుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హోదాలో ఉండి దండం పెట్టడం హాట్ హాట్ టాపిక్ గా మారింది. పదవుల కోసం దిగజారుడా.. లేక బాంచన్ దొర అనడమా..? అయినా అందరికీ నీతులు చెప్పే బండి సంజయ్ జి.. ఇదేం సంస్కృతిని అందరూ చర్చించుకోవడం కోసం మెరుపు.

### అర్ధరాత్రి ఆటో ఎక్కిన

# యువతిపై లైంగికదాడి

- ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్, అక్టోబర్15 (జనంసాక్షి) :** తనపై ఆటో డ్రైవర్ మరొకరు కలిసి అత్యాచారం చేశారని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై ఇద్దరు యువకులు అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో యువతి పేర్కొంది. అత్యాచారం చేసిన అనంతరం ఆటో డ్రైవర్‌తో పాటు అతడి స్నేహితుడు పారిపోయినట్లు తెలిపింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అయిన ఓ యువతి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. కానీ అదే ఆమె జీవితాన్ని నాశనం చేస్తుందని ఆయువతి ఊహించి ఉండదు. ఆర్సీపురం నుంచి గచ్చిబౌలి వెళ్లేందుకు యువతి ఆటో ఎక్కింది. అయితే యువతిపై కన్నేసిన ఆ ఆటో డ్రైవర్ ఆమెను నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అతడితో పాటు ఇంకో వ్యక్తి కూడా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చీకటి ప్రదేశానికి తీసుకువెళ్లి ఆటలో ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. మసీద్ బండ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆపై ఆ ఇద్దరు యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ గటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నవతరానికి స్ఫూర్తి అబ్దుల్ కలాం

- పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్




**వరంగల్, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** కష్టాలు ఎదురైనప్పుడే మనిషికి విజయం విలువ ఎంతో తెలుస్తుంది. అలాగే సామాన్య కుటుంబంలో జన్మించి, అత్యున్నత శిఖరాలను అధిరోహించిన భారతరత్న అబ్దుల్ కలాంను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశర్ అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాస్ రాష్ట్ర అధ్యక్షులు డా. సంగని మల్లేశ్వర్ హాజరయ్యారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ చిన్నతనంలో అనేక కష్టాలను ఎదుర్కొని, ఒక ఊరి దీక్షతో ఆత్మవిశ్వాసం విద్యాభ్యాసం కొనసాగించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని,నిరంతర సాధన తో ఇంజనీరింగ్ పూర్తి చేసి, ఇంజనీర్ గా,శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా, తన సేవలను జాతికి అందించాలని అన్నారు.కష్టాల నుండి రాష్ట్రపతిగా ఎదిగినటువంటి అబ్దుల్ కలాం జీవిత చరిత్రను తెలుసుకొని నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డా. టి.శాస్త్రి,ప్రధాన కార్యదర్శి డా. నల్లాని శ్రీనివాస్,పాస్ నాయకులు డా. కొట్టె భాస్కర్,డా. మోటె చిరంజీవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42% వాటా ఇవ్వాలి

- బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర




**రంగారెడ్డి, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** స్థానిక సంస్థలలో బీసీలకు 42% వాటా ఇవ్వాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో ప్రముఖ తెలంగాణ రచయిత సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ రచించిన మా వాటా మాకే అనేపుస్తకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర, సీనియర్ న్యాయవాదులు సామాజిక కార్యకర్తలు అభ్యుదయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన జరిపి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో అధికారంలోకి వస్తే కులగణన జరిపి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే కులగననా జరిపి బీసీల రిజర్వేషన్లు పెంచాలని అన్నారు. సీనియర్ న్యాయవాది సదానందం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలకు సరైన న్యాయం జరగడం లేదని అన్నారు. వెంటనే బీసీలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రెటరీ న్యాయవాది దేవరాజు మాట్లాడుతూ కేంద్రంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయం చేస్తామని ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్రం వచ్చి మాట ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విషయంలో జాప్యం చేయడం తగదని వెంటనే ఈ వర్గాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉన్నదని ఆయన అన్నారు సీనియర్ న్యాయవాది బిక్షమయ్య మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉద్యమాలు నిర్వహిస్తామని రాబోయే కాలంలో దేశంలో ఉన్న ఓబీసీ సంఘాలతో కలిసి దేశవ్యాప్తంగా బీసీలకు రావలసిన న్యాయమైన వాటా కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాస్ ఆంజనేయులు గౌడ్ పాండు సత్యనారాయణ రెడ్డి జయ ప్రసాద్ కిషన్ రమేష్ యాదవ్ వెంకటకృష్ణ శివ కుమార్ గౌడ్ ప్రభాకర్ నర్సింగ్ రోజు కళ్యాణ్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక వీరునికి కడసారి వీడ్కోలు

2024 అక్టోబర్ 14,హైదరాబాద్, మౌలాలిలోని ఒక పెద్ద అపార్ట్ మెంట్ కింద కార్ పార్కింగ్ ప్లేస్ అంతా జనంతో కిటకిటలాడుతోంది. మధ్యాహ్నం 12 దాటుతోంది. జనం వస్తూనే వున్నారు. అల్విదా.. సాయిబాబా అంటున్నారెవరో!

ఎఱ్ర గులాబీల దండల కింద ఒక కవి ఏ కదలికా లేకుండా వున్నాడు. సుత్తికొడవలితో మెరు స్తున్న ఎఱ్ర జెండా కింద... రాజీపడని, తలవంచని, భయమెరుగని యోధుడొకడు అచేతనంగా వున్నాడు. ప్రొఫెసర్ గోకరకొండ నాగసాయిబాబా అనే ప్రజల మనిషిని చివరిసారి చూడడం కోసం జనం తోసుకుని వస్తున్నారు. జోహార్ కామ్రేడ్ సాయిబాబా అంటూ నినదిస్తున్నారు.అక్కడంతా ఉద్రిక్తంగా వుంది. ఒక ఉద్వేగం, విషాదం కలిసి అక్కడ ప్రవహిస్తున్నాయి. వందల మంది స్త్రీలు కుర్చీల్లో కూర్చుని ఉన్నారు. వందలాది మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, ఏదో పోగొట్టుకున్న వాళ్ళలా అక్కడ తిరుగుతున్నారు.



గులాబీ పూల రేకులు తీసి, సాయిబాబా వున్న చల్లని గాజుపేటిక మీద వేసి, పిడికిలి బిగిస్తున్నారు కొందరు. నాతో వచ్చిన కవి గాయకుడు లేల్లె సురేష్ ఈ ఉద్విగ్న సన్నివేశాన్ని వీడియో తీస్తున్నాడు . నాయకులు, ఉద్యమకారులు, పేద జనం కోసం పని చేస్తున్న వాళ్లు, కళాకారులు, రచయితలు, కవులు, సంపాద కులు, జర్నలిస్టులు, పబ్లిషర్లు, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు, సాయిబాబా మిత్రులు, మాజీలు, మావో యిస్టులు, అర్బన్ నక్సలైట్లు... ఎందరెందరో.. ఎక్కడో ఆంధ్రప్రదేశ్‌లో అమలా పురంలో పుట్టి, ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉద్యోగం చేసినాయన కోసం, హైదరాబాద్ లో ఇంత జనం రావడమేమిటి? సాయిబాబా పీజీ చదువు కున్నది ఇక్కడ. పీహెచ్‌డీ చేసింది యిక్కడే. ప్రజాస్వామ్య తెలంగాణా కోసం పోరాడిన వాడు. మిత్రులతో, సామాన్య జనంతో కలుపుగోలుగా వుండే మనిషి. నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ పొందిన ఉత్తమ విద్యార్థి. నిరంతరం చదువుతో, మేల్కొలిపే మాటలతో ఎందరిలోనో జ్ఞాన దీపాలు వెలిగించినవాడు. నాగపూర్ అండా సెల్ మృత్యు నీడల్లో రోజులు వెళ్ళదీస్తున్న కాలంలో కూడా ఆదివాసీలైన అక్షరం ముక్క రాని అక్కడి ఖైదీలు కొందరికి సాయిబాబా చదువు చెబితే వాళ్లు డిగ్రీ పరీక్షలు పాసయ్యారు. అక్రమం,అధర్మం నాలుగు పాదాలమీదా నడిచే నేల మీద నిర్భీతి, నిజాయితీ, నిబద్ధతలను మూడు చక్రాల మీద ముందుకు నడిపించిన వాడు సాయి బాబా. దుర్మార్గపు వ్యవస్థల్ని తప్పితే వ్యక్తుల్ని ద్వేషించే మనిషి కాదతను!

అతి సామాన్య జనాన్ని అమితంగా ప్రేమించే మనసు. వాళ్ళ హక్కుల కోసం తెగించి పోరాడే సంకల్పం. అందుకే ఈరోజు సాయిబాబా కోసం అంతమంది జనం దుఃఖించారు.ఆలోచనాపరుడు స్వాప్నికుడు, పేద జనంతో కలిసి నడిచిన యోధున్ని కోల్పోయామన్న వేదన అక్కడికి వచ్చిన అందరి లోనూ గూడుకట్టుకుని వుంది. ప్రపంచ సాహిత్యాన్ని చదువుకున్న ఆ దీపాల్లాంటి కళ్ళని దానం చేశాడు. పోరాడి అలసిపోయిన దేహాన్ని గాంధీ మెడికల్ కాలేజికి యివ్వమని చెప్పాడు. ఆదివాసులను తరిమివేసి, లేదా అంతం చేసి ఆ కొండలూ, భూములూ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే దుర్మార్గం పేరే 'ఆపరేషన్ గ్రీన్ హంట్.' దానికి వ్యతిరేకంగా పోరాడినందుకే సాయిబాబాకి జీవిత ఖైదు. మోడీ, అమిత్ షా ప్రభుత్వం యిప్పుడు 'ఆపరేషన్ కగార్'అంటోంది. 2026 కల్లా ఆదివాసులనూ, మావోయిస్టులనూ సమూలంగా హతమార్చి, కార్పొరేట్ ఇండియాగా మార్చే పథకం పేరే కగార్. అంటే 'అంతిమ యుద్ధం' అని అర్థం.

బలహీనులైన నిస్సహాయులైన ఈ దేశ ప్రజల్ని బలి యిచ్చి, కార్పొరేట్లకు కోట్ల డాలర్లు కట్టబెట్టే ఈ అమానుషాన్ని మనందరం వ్యతిరేకించాలని సాయిబాబా గట్టిగా చెప్పారు. ఆచరించి చూపారు. కలలు కలలుగానే మిగిలిపో యాయి. 3558 రోజులు, అంటే దాదాపు పదిసంవత్సరాలు ఇనపవూచల వెనక , గోడల మధ్య ఇరుకు గదిలో ఒంటరిగా మిగిలిపోయిన మనిషికి కన్నీళ్ళు తప్ప కలలేముంటాయి? ఒక్కటే ఒక్క కల. ఎప్పటికైనా ఈ నరకం నుంచి బయటపడాలి. వెలుతురు చూడగలగాలి. లేటుగా అయినా ఆ కోర్కె నెరవేరింది. బైటికి రాగలిగాడు. తన కోసం పోరాడి, తపించి, నిరీక్షించిన వసంతకి భర్తగా ఒకింత ఆనందాన్ని యివ్వాలి. ఎమ్మే లిటరేచర్ చేస్తున్న కూతుర్ని యిష్టంగా, కళ్ళ నిండా చూసుకోవాలి. మృతదేహమై కాకుండా, తమ్ముడు రాందేవ్ ఇంటికి వెళ్లి, వాణ్ణి పలకరించి, టీ తాగి రావాలి... రాసి వున్న కవితలన్నీ ఒక చోట చేర్చి పుస్తకం వేయాలి. ఎన్నేళ్ళయిపోయింది! పాత కామ్రేడ్స్ అందర్నీ కలిసి మాట్లాడి కొత్త కార్యాచరణకి సిద్ధం కావాలి. సుకవి సాయిబాబా కన్న కలలన్నీ పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి మార్చురీ ఉక్కలో చీకటిలో వూపిరాడక విలవిల్లాడి చచ్చిపోయాయి. కవి వెళ్ళిపోయాడు. కలలు మిగిలిపోయాయి. అదిగో, పాటలు పాడే విమలక్క వచ్చింది. సాయిబాబా మీద అప్పటికప్పుడే కట్టిన పాట అందుకుంది. డప్పులు మోగుతున్నాయి. నలుగురు కోరస్ పాడుతున్నారు. అమరవీరుడి పోరాటాలను గుర్తు చేసుకున్న విమల గొంతు జీరపోతోంది. ఒక మంచి ఉపన్యాసకుడు మైక్ అందుకున్నాడు. తెల్లవాడు నిన్ను నాడు భగత్ సింగ్ అన్నాడు. నల్లవాడు నిన్ను నేడునక్సలైట్ అన్నాడు...శ్రీశ్రీ గీతం జనానికి వినిపిస్తున్నాడు. వూగరా, వుగరా!వూగరా ..నువ్వూగితే శత్రువులకు గాభరా!అన్న శ్రీశ్రీ ఫేమస్ పోయెమ్ లోని మాటలివి. అంతిమ వీడ్కోలుకి అందరూ సిద్ధం అవుతున్నారు. వీరుడా.. జోహార్లు... అమరుడా.. లాల్ సలామ్. నీ త్యాగం వృధా కాదు. గొంతులు విచ్చుకుంటున్నాయి. నినాదాలు నిప్పు రవ్వలై ఎగురుతున్నాయి. నిజాయితీని ఆయుధంగా ధరించిన మనిషి ఒకడు అక్కడ దీర్ఘ నిద్రలో వున్నాడు. ప్రేమ పూల జలపాతం ఒకటి అక్కడ విశ్రాంతి తీసుకుంటోంది. అన్ని దిక్కుల నుంచీ, దిగులు నిండిన అందరి హృదయాల నుంచి ఒక భావోద్వేగం తన్నుకు వస్తోంది. కన్నీటి వాన కురవడానికి ఆకాశంలో నల్లమబ్బులన్నీ సమాయత్తమౌతున్నాయి.

**అల్విదా.. సాయిబాబా.. అల్విదా!**
**వీరుడా.. మానవుడా.. అల్విదా!**

తాడి ప్రకాష్, 9704541559

# ఓటమి గుణపాఠం కాకుంటే కష్టమే..



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

ఓటమి అనేది గుణపాఠం కాకుంటే ఎవరికైనా కష్టమే. అతి నమ్మకం, మొదటికే మోసం. ఇండియా కూటమిలో ఐక్యత ఈరోజు అవసరం, అనివార్యం. ఒంటరి ఎన్నికల పోరు మంచిది కానే కాదు. హర్యాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి స్వయం కృతాపరాధమే కారణంగా ఏ కోణం నుంచి చుసినప్పటికి స్పష్టం అవుతున్నది. బీజేపీ గెలిచిన 48 స్థానాల్లో 7, ఆర్‌ఎల్డి గెలిచిన 2 స్థానాలు ఇలా తొమ్మిదింటి లో మొత్తం గెలిచిన వాళ్ళ కు కాంగ్రెస్ కన్నా 22 వేల పైచిలుకు ఓట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయి. కాంగ్రెస్ రెబల్స్ వల్ల, ఆమ్ ఆద్మీ పార్టీ వల్ల ఈ నష్టం జరిగింది. ఒక కాంగ్రెస్ అభ్యర్థి అయితే తమ రెబల్ అభ్యర్థి మీద 32 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. రెబల్ కు 31 వేల ఓట్లు వచ్చాయి. గెలిచిన 8మంది కూడ చాలా తక్కువ ఓట్ల మెజారిటీ తో గెలిచారు. కాంగ్రెస్ లో రాష్ట్ర పార్టీ చీఫ్ బూపెన్ హుడా గ్రూప్‌కు 70 టికెట్‌లు ఇస్తే గెలిచింది 30 మంది మాత్రమే. శైలేజా గ్రూప్ కు 10 టికెట్స్ ఇస్తే 6 గురు గెలిచారు. అమె ట్రస్టయికింగ్ రేట్ 60 శాతం ఉంది. ఇక్కడ హుడా కాంగ్రెస్ ను ముంచాడు. ఇండియా కూటమి, ముఖ్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ తో పొత్తు కుదరనీయకుండా చేసింది ఆయనే.

### కాంగ్రెస్‌లో అవుట్ డేటెడ్ నేతలు

కాంగ్రెస్ పార్టీ దాదాపు అన్ని రాష్ట్రాల్లో సీనియర్ల పేరిట ఎప్పుడూ ఏదో ఒక కిరి కిరి పెట్టే అవుట్ డేటెడ్ నేతలతో ఇబ్బందులు పడుతున్నది. ఒక కాలు బొందలో మరోటి బయట అనే పరిస్థితి ఉన్నోళ్ల లొల్లే ఎక్కువ. అన్ని స్థాయిల్లో ఇదే పరిస్థితి ఉన్నది. కొత్త రక్తం, యువతకు ఛాన్స్ తక్కువే!నిజానికి హుడా అక్కడ కాంగ్రెస్ పార్టీ లో అవుట్ డేటెడ్ నేత అయిపోయాడు. గత పదిఏండ్లుగా, మళ్ళీ ఇప్పుడు కూడ కాంగ్రెస్ కు అధికారం రాకుండా హుడా తన అతి రాజకీయాలతో అంతా పార్టీ లో మానేజ్మెంట్ లేకుండా చేసాడని, పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. తాను ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక లక్ష్యంతో శైలజ లాంటి సీనియర్లను కార్నర్ చేస్తూ, ఇండియా కూటమి తో పొత్తు కుదరకుండా చేసాడని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.హర్యాణ లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పై ఇండియా కూటమిలో కాంగ్రెస్ మీద గుస్సా అవుతూ స్టేట్మెంట్స్ ఇవ్వడం మొదలు అయిపోయాయి.




> బీజేపీ లాంటి బలమైన పార్టీని ఓడించాలనుకున్నపుడు కాస్త కసరత్తును ఇండియా కూటమి కలిసి కట్టుగా చేసుకోవాలి. అన్నింటికీ మించి ఫ్రండ్లి ఫైట్ ఉంటుంది, లాంటి, ఐ వాష్ మాటలను, పొత్తులను పక్కన బెట్టి, పక్కాగా సీట్ షేరింగ్ తో, ఓట్ల ట్రాన్స్ఫర్ మీద కూడ ప్రణాళికతో ముందుకు పోవాలి.

### కాంగ్రెస్ మిత్రుల్లో అసంతృప్తి

కాంగ్రెస్ మీద కూటమి మిత్రులు కోపంగా, అసంతృప్తిగా ఉన్నారు. చిన్నపాటి తొందరపాటు ఇప్పుడు రాజకీయాల్లో ముఖ్యంగా ఎన్నికల్లో ప్రమాదం, మొదటికే మోసం కాగలదు. దేశమంతా పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఎదురు చూసిన హర్యాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమిని నిరాశ పరిచాయి, అనక తప్పదు. ఇలాంటి రిజల్ట్స్ ను ఎవరూ ఊహించలేదు. హర్యాణలో ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ తక్కువ అంచనా వేసింది. సమాజ్ వాది పార్టీని కూడ పట్టించుకోలేదు. దీనికంతటి కారణం అక్కడి కాంగ్రెస్ నేత హుడ్డా అహంకారం, అటు సీనియర్ నేత శైలజను కూడ పట్టించుకోలేదు. అమె అసలు ప్రచారంలో కనిపించలేదు. ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాది పార్టీలతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని ఉంటే తప్పనిసరిగా హర్యాణ గెలిచేవారు. జమ్మూ కాశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్ తో పొత్తు వల్ల కాంగ్రెస్ కు ఆరు సీట్లు లభించాయి. జమ్మూలో కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో అంత బాగా తన బలంను ప్రదర్శించలేకపోయింది.



### హర్యాణ ఓటమి తర్వాత కూటమిలో అసంతృప్తి

హర్యాణలో కాంగ్రెస్ పార్టీ ఓటమి, వ్యవహారం మీద ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు తమ అసంతృప్తి స్టేట్మెంట్లకు అప్పుడే శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ యాట్టిట్యూడ్ మీద కోపం వెళ్ళగక్కుతున్నారు. ఉద్ధవ్ ఠాక్రే శివసేన నేత ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ కాంగ్రెస్ ఇప్పటికైనా హర్యాణ ఓటమిని గుణపాఠంగా తీసుకుని తన సహచర మిత్ర పార్టీలతో మాట్లాడాలన్నారు. యూపీలో జరగాల్సి ఉన్న పది అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిలో మాజీ సీఎం, సమాజ్ వాది చీఫ్ అఖిలేష్ యాదవ్ అభ్యర్థులను ప్రకటించేసారు. త్వరగా మహారాష్ట్ర, ఝార్కండ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండగా మహాఅఘాడి (ఇండియా కూటమి) మహారాష్ట్రలో ఉంటుందా? లేదా? అనే పరిస్థితి కనిపిస్తున్నది. అప్పుడే ఉద్దవ్ ఠాక్రే నెక్స్ట్ సీఎం అని పెద్ద, పెద్ద హోర్డింగ్ లు మహారాష్ట్రలో వెలిసాయి. ఎంపీ సంజయ్ రావత్ హర్యాణలో కాంగ్రెస్ ఓటమికి, ఇండియా కూటమిలోని మిత్రపక్ష పార్టీలతో సయోధ్య చేసుకొక పోవడమే అని కుండబద్దలు కొట్టినట్లే చెప్పారు. ఢిల్లీలో త్వరగా ఎన్నికలు ఉంటాయి. ఇలాంటి సమయంలో హర్యాణలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరు ఇండియా కూటమిలోని సహచర పార్టీల నేతల నుంచి కాంగ్రెస్ పార్టీ విమర్శలను ఎదురుకునే పరిస్థితి వస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రధాన విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వెంటనే ఇండియా కూటమి లోని సహచర పార్టీ ల నేతలను సంప్రదించాలి. హర్యాణలో కాంగ్రెస్ తో జరిగిన తప్పు, మరోచోట జరుగకుండా చూడాలి. పార్లమెంట్ ఎన్నికల్లో చూయించిన ఐక్యతను కొనసాగించాలి. సీనియర్లతో సమావేశం కావాలి. హర్యాణలో నిజానికి జరిగిన తప్పులు పునావృతం కాకుండా జాగ్రత్త పడాలి. దేశంలో ఇప్పుడున్న పరిస్థితులను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కన్నా ఎక్కువ కాంగ్రెస్ పార్టీలో అర్థం చేసుకునే నేత మరొకరు ఉన్నారని, మాత్రం అనుకునే పరిస్థితి లేదు. ఇండియా కూటమిని విడిపోయేలా, ముక్కలు, చెక్కలు చెయ్యాలని ఎప్పటికి నుంచో భావిస్తున్న బీజేపీకి ఇప్పుడు ఒక అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. మహారాష్ట్ర, ఝార?ండ్, అటు యూపీలోని ఉప ఎన్నికలు జరుగనున్న పది స్థానాల్లో అయినా ఇండియా కూటమి గా కలిసి సీట్స్ షేరింగ్ తో ఎన్నికల్లోకి వెళ్లాలి. వెంటనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆ చొరవ తీసుకోవాలి. అడుగులు నెమ్మదిగా వేసే సమయం కాదిది. ఏఐసీసీ అద్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కూడ శ్రద్ధ తీసుకోవాలి.

### కూటమి సమావేశం కావాలి..

వెంటనే ఇండియా కూటమి సమావేశం కావాలి. ఒకరిని మరొకరు తక్కువ అంచనా వేసే సమయం, తమ ఈగోను, అహంను పక్కన బెట్టి మాట్లాడుకోండి. పార్లమెంట్ ఎన్నికల్లో తరహా ఐక్యతను చూయించాలి. ఛలో దేర్ నా హొజాయే. జరా జోర్ లగాకే, ఆవాజ్ దో హమ్ ఏక్ హై. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలను కాంగ్రెస్ వదిలేసి ఒంటరిగా పోటీ చేసే పరిస్థితి ఎక్కడ కూడ లేదు. అతి నమ్మకం అస్సలు మంచిది కాదు. కేంద్రంలో పదకొండు ఏండ్లుగా అధికారంలో ఉండి అన్ని హంగులు, సామ, దాన, దండోపాయాలు ఉన్న బీజేపీ లాంటి బలమైన పార్టీని ఓడించాలనుకున్నపుడు కాస్త కసరత్తును ఇండియా కూటమి కలిసి కట్టుగా చేసుకోవాలి!అన్నింటికీ మించి ఫ్రండ్లి ఫైట్ ఉంటుంది, లాంటి, ఐ వాష్ మాటలను, పొత్తులను పక్కన బెట్టి, పక్కాగా సీట్ షేరింగ్ తో, ఓట్ల ట్రాన్స్ఫర్ మీద కూడ ప్రణాళికతో ముందుకు పోవాలి. ఆ దిశన ఇండియా కూటమిని తీసుకెళ్లే భాధ్యతను రాహుల్ గాంధీ తీసుకోవాలి. ఇక వెనుకడుగు వేసే సమయం ఇది కాదు.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యకరమే..!

డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

***ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగం పారిశ్రామిక అభివృద్ధి పరిశీలిస్తే రోజురోజుకు క్షీణిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పశ్చిమ ఆసియా లో యుద్ధ వాతావరణం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మంద గమనానికి దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయి.***

గ్లోబల్ వార్మింగ్ విషయంలో ప్రపంచ దేశాలు అనుసరిస్తున్న విధానం భవిష్యత్తు తరాలకు గొడ్డలి పెట్టుగా మారే ప్రమాదం ఉంది. ప్రపంచ దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెట్టుబడులు పెట్టి లాభాలను అర్జించాలని చూస్తున్నాయి. అయితే దీనివల్ల ఇప్పుడిప్పుడే ఆర్థిక అభివృద్ధి సాధించుటకు ప్రయత్నం చేస్తున్న దేశాలపై ప్రభావాన్ని చూపుతోందని ఆర్థిక నిపుణులు అంటున్న మాటలు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభాలు వ్యవసాయం, నిరుద్యోగం ప్రధానమైనవిగా చెప్ప వచ్చు. వీటిని బలోపేతం చేసే దిశగా ప్రపంచ దేశాలు ఆలోచించడం లేదని తెలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగం ఎంత ఉంది! 2024లో అదనంగా రెండు మిలియన్ల మంది కార్మికులు ఉద్యోగాల కోసం వెతుకుతారని అంచనా వేయబడింది, ఇది 2023లో 5.1 శాతం ఉన్న ప్రపంచ నిరుద్యోగిత రేటును 5.2 శాతానికి పెంచుతుంది.

> ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం తలెత్తే పరిస్థితులు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంటున్న మాటలు. ముఖ్యంగా పచ్చిమాసియా పూర్తిగా యుద్ధ వాతావరణం ఆవరించింది. రష్యా ,ఉక్రెయిన్, ఇజ్రాయిల్, అమోస్ మధ్య తీవ్రమైన అంతర్ యుద్ధాలు జరుగుతున్నాయి. ఇది మరింత బలపడి ప్రపంచ యుద్ధంగా మారే పరిస్థితులు లేకపోలేదని ఆర్థిక రక్షణ రంగా నిపుణులు అంటున్న మాటలు.

గ్లోబల్ గ్రోత్ అణచివేయబడినప్పటికీ భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది.2030 నాటికి 1 ట్రిలియన్ సరుకుల ఎగుమతులను చేరుకోవడానికి వాణిజ్యానికి గొప్ప బహిరంగత కీలకం అవుతుంది. సెప్టెంబర్ 3, 2024 - ప్రపంచ బ్యాంకు యొక్క తాజా ఇండియా డెవలప్‌మెంట్ అప్‌డేట్: మారుతున్న గ్లోబల్ కాంటెక్స్ట్‌లో భారతదేశం యొక్క వాణిజ్య అవకాశాలు ప్రకారం, ప్రపంచ పరిస్థితులను సవాలు చేస్తున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యకరమైన వేగంతో వృద్ధి చెందుతోంది . కానీ 2030 నాటికి దాని 1 ట్రిలియన్ సరుకుల ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకోవడానికి, భారతదేశం తన ఎగుమతి బుట్టను వైవిధ్యపరచాలి , ప్రపంచ విలువ గొలుసులను ప్రభావితం చేయాలి అని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఇండియా డెవలప్‌మెంట్ అప్‌డేట్ (%×ఖఖ%) ప్రకారం భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మిగిలిపోయింది , 2023-24లో 8.2 శాతం వేగంగా వృద్ధి చెందింది. పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ , రియల్ ఎస్టేట్‌లో గృహ పెట్టుబడులు పెరగడం వల్ల వృద్ధి పెరిగింది. సరఫరా వైపు, ఇది 9.9 శాతం వృద్ధిని పెంచే ఉత్పాదక రంగం , వ్యవసాయ రంగంలో బలహీనమైన పనితీరును భర్తీ చేసే స్థితిస్థాపక సేవల కార్యకలాపాల ద్వారా మద్దతునిచ్చింది. ఈ ధోరణులను ప్రతిబింబిస్తూ, మహమ్మారి నుండి ముఖ్యంగా మహిళా కార్మికులకు పట్టణ నిరుద్యోగం క్రమంగా మెరుగుపడింది. 2024-25 ప్రారంభంలో స్త్రీ పట్టణ నిరుద్యోగం 8.5 శాతానికి పడిపోయింది, అయినప్పటికీ పట్టణ యువత నిరుద్యోగం 17 శాతానికి పెరిగింది. కరెంట్ ఖాతా లోటు తగ్గడం , బలమైన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫ్లోలతో, విదేశీ మారక నిల్వలు ఆగస్టు ప్రారంభంలో 670.1 బిలియన్ల ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి, ఇది 11 నెలల పాటు కవర్ చేయడానికి 2023-24 దిగుమతి నిబంధనలలో) సమానం.సవాళ్లతో కూడిన బాహ్య పరిస్థితుల మధ్య, భారతదేశం యొక్క మధ్యకాలిక దృక్పథం సానుకూలంగా ఉంటుందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది.2024-25లో వృద్ధి 7 శాతానికి చేరుకుంటుందని , 2025-26 , 2026-27లో బలంగా ఉంటుందని అంచనా వేయబడింది. బలమైన రాబడి వృద్ధి , మరింత ఆర్థిక ఏకీకరణతో, రుణ- జిడిపి నిష్పత్తి 2023-24లో 83.9 శాతం నుండి 2026-27 నాటికి 82 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. 2026-27 వరకు జిడిపి లో కరెంట్ ఖాతా లోటు దాదాపు 1-1.6 శాతంగా ఉంటుందని అంచనా. వృద్ధిని పెంచడానికి వాణిజ్యం యొక్క కీలక పాత్రను కూడా ఐ డి యు హైలైట్ చేస్తుంది. ప్రపంచ వాణిజ్య ప్రకృతి దృశ్యం ఇటీవలి సంవత్సరాలలో పెరిగిన రక్షణవాదాన్ని చూసింది. మహమ్మారి ద్వారా ప్రేరేపించబడిన గ్లోబల్ వాల్యూ చెయిన్‌ల పోస్ట్ పాండమిక్ రీకాన్ఫిగరేషన్ భారతదేశానికి అవకాశాలను సృష్టించింది. జాతీయ లాజిస్టిక్స్



పాలసీ , వాణిజ్య వ్యయాలను తగ్గించే డిజిటల్ కార్యక్రమాల ద్వారా భారతదేశం తన పోటీతత్వాన్ని పెంచుకుందని నివేదిక నొక్కి చెప్పింది. ఏది ఏమైనప్పటికీ, సుంకం , నాన్-టారిఫ్ అడ్డంకులు పెరిగాయని ,వాణిజ్య కేంద్రీకృత పెట్టుబడులకు సంభావ్యతను పరిమితం చేయవచ్చని కూడా ఇది పేర్కొంది.

తగ్గుతున్న ద్రవ్యోల్బణంతో పాటు భారతదేశం యొక్క బలమైన వృద్ధి అవకాశాలు తీవ్ర పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడతాయి" అని భారతదేశంలోని ప్రపంచ బ్యాంక్ కంట్రీ డైరెక్టర్ అగస్టే టానో కౌమే అన్నారు. "భారతదేశం తన ప్రపంచ వాణిజ్య సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా దాని వృద్ధిని మరింత పెంచుకోవచ్చు. ఐటి, బిజినెస్ సర్వీసెస్ , ఫార్మాతో పాటు అత్యుత్తమంగా, టెక్స్‌టైల్స్, దుస్తులు , పాదరక్షల రంగాలు, అలాగే ఎలక్ట్రానిక్స్ ,గ్రీన్ టెక్నాలజీ ఉత్పత్తులలో పెరిగిన ఎగుమతులతో భారతదేశం తన ఎగుమతి బుట్టను వైవిధ్యపరచగలదు.వాణిజ్య వ్యయాలను మరింత తగ్గించడం, వాణిజ్య అడ్డంకులను తగ్గించడం , వాణిజ్య ఏకీకరణను మరింతగా పెంచడం ద్వారా 1 ట్రిలియన్ సరుకుల ఎగుమతి లక్ష్యాన్ని సాధించడానికి ఐ డి యు త్రిముఖ విధానాన్ని సిఫార్సు చేస్తుంది ."పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు ఉత్పాదకత క్షీణించడంతో, ప్రపంచ దుస్తుల ఎగుమతుల్లో భారతదేశం వాటా 2018లో 4 శాతం నుండి 2022 నాటికి 3 శాతానికి తగ్గింది " అని నివేదిక సహ రచయితలు, సీనియర్ ఆర్థికవేత్తలు నోరా డిహెల్ , రాన్ లీ అన్నారు. "మరింత వాణిజ్య సంబంధిత ఉద్యోగాలను సృష్టించడానికి, భారతదేశం ప్రపంచ విలువ గొలుసులతో మరింత లోతుగా ఏకీకృతం చేయగలదు, ఇది ఆవిష్కరణ , ఉత్పాదకత వృద్ధికి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. "

2.ఆర్థిక సంక్షోభాల జాబితా ఇది ఆర్థిక సంక్షోభాలు, మాంద్యం జాబితా

1వ శతాబ్దం, 3వ శతాబ్దం, 7వ శతాబ్దం, 14వ శతాబ్దం, 15వ శతాబ్దం, 17వ శతాబ్దం, 18వ శతాబ్దం, 19వ శతాబ్దం, 20వ శతాబ్దం, 21వ శతాబ్దం..


ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం తలెత్తే పరిస్థితులు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంటున్న మాటలు. ముఖ్యంగా పచ్చిమాసియా పూర్తిగా యుద్ధ వాతావరణం ఆవరించింది. రష్యా ,ఉక్రెయిన్, ఇజ్రాయిల్, అమోస్ మధ్య తీవ్రమైన అంతర్ యుద్ధాలు జరుగుతున్నాయి. ఇది మరింత బలపడి ప్రపంచ యుద్ధంగా మారే పరిస్థితిలు లేకపోలేదని ఆర్థిక రక్షణ రంగా నిపుణులు అంటున్న మాటలు. అయితే పచ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు అక్కడి వాతావరణాన్ని పూర్తిగా కలుషితం చేశాయి. దీనివల్ల వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బ తినే పరిస్థితులు ఉన్నాయి.

రష్యా , యుక్రెయిన్ మధ్య జరిగే యుద్ధం ఇప్పటికే ప్రపంచ దేశాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది యుక్రెన్ నుండి భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ముడి చమురు, వ్యవసాయ రంగానికి ఉపయోగించే రసాయనిక ఎరువులు తదితర దిగుమతులు ఉన్నాయి. యుద్ధ కారణంగా అయ్యా దేశాలకు యుక్రెన్ ఎగుమత్తులను చేయలేక పోతుంది. అదేవిధంగా రస్య నుండి అనేక దేశాలకు ఎగుమతులు ఎన్నో నిలిచిపోతున్నాయి దీని కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారే పరిస్థితులు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంటున్న మాటలు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన వాతావరణ మార్పులు అతివృష్టి ,అనావృష్టి, కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. దీనివల్ల 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఆహార కొరత ఏర్పడుతుందని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే హెచ్చరించిన విషయాన్ని గమనించాలి.

మాంద్యం వస్తోంది:ఐఎంఎఫ్ మేనే డైరెక్టర్ ఇటీవలి కాలంలో రాబోయే సంవత్సరంలో మాంద్యం యొక్క సంభావ్యత పెరిగిందని , ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారిందని పేర్కొన్నారు. అనేకమంది విద్యావేత్తలు , ఆర్థిక నిపుణులు కూడా మాంద్యం-సంబంధిత హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, జర్మనీ, కొరియా, జపాన్ యూరోజోన్‌లోని దక్షిణ దేశాలు (యూరోపియన్ దేశాలు "యూరో" ను తమ అధికారిక కరెన్సీగా ఉపయోగిస్తున్నాయి) మాంద్యంలోకి ప్రవేశించే ప్రమాదం ఎక్కువగా ఉంది. ఎన్ని ఆర్థిక వ్యవస్థలు ప్రమాదంలో ఉన్నాయో, ప్రపంచవ్యాప్త మాంద్యం యొక్క సహేతుకమైన సంభావ్యత ఉంది. ఆర్థిక మాంద్యాన్ని నడిపించే కారకాలు ,దాని అనుబంధ నివారణల గురించి మనం లోతుగా పరిశీలిద్దాం.

తీవ్రమైన ఆర్థిక వ్యవస్థ విషయంలో, ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం సరఫరా ,మొత్తం డిమాండ్ మధ్య అసమతుల్యత ఏర్పడినప్పుడు, ద్రవ్యోల్బణం ఏర్పడినప్పుడు, ఆర్థిక వ్యవస్థ వేడెక్కినట్లు చెబుతారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు చాలా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై విస్తృత విధ్వంసం సృష్టిస్తున్నారని తప్పక తెలుసుకోవాలి. **(మిగతా రేపటి సంచికలో..)**

# జీఎన్ సాయిబాబాబు మావోయిస్టు పార్టీ వినమ్ర నివాళి



శనివారం రాత్రి నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన పౌర హక్కుల నేత, ప్రజాస్వామికవాది, రచయిత, మేధావి ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది. సాయిబాబా నెలకొల్పిన ఆశయాలను, ఆదర్శాలను, కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధు మిత్రులు తన వారసులుగా కొనసాగించాలని కోరుతున్నది. పౌర హక్కులను పరిరక్షించడానికి ప్రజల తరుపున గొంతెత్తిన సాయిబాబాను బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు రాజ్యమే పథకం ప్రకారం హత్య చేసింది. ఢిల్లి ప్రొఫెసర్ గా కొనసాగుతూ మలి దశ తెలంగాణ ఉద్యమానికి మార్గ నిర్దేశం చేశాడు. 1997 డిసెంబర్ లో ఏఐపీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక తెలంగాణ కొరకు రెండు రోజుల సదస్సు జరిగింది. ఈ సభలోనే వరంగల్ డిక్లరేషన్ జరిగింది. ఆ సదస్సుకు జీఎన్ సాయిబాబా నాయకత్వం వహించాడు. ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరం(ఏఐపిఆర్ఎఫ్)లో కొనసాగుతూ ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణకై పోరాడాడు. ఫోరం ఎగనెస్ట్ వార్ ఇన్ పీపుల్స్ వేధికలో క్రియాశీలంగా పనిచేస్తూ, సామ్రాజ్యవాదుల కార్పోరేట్ల సంస్థల ప్రయోజనాల కోసం దేశ సంపదను, ప్రకృతి వనరులను కొల్లగొట్టడానికి దేశ ప్రజలపై, ప్రధానంగా ఆదివాసీ ప్రజలపై సల్వాజుడుం, గ్రీన్ హంటి పేర్లతో సాగుతున్న పాశవిక దాడులను నిర్ధాక్షిణంగా ఖండించాడు. దేశంలో పాశవికంగా కొనసాగుతున్న రాజ్యహింసను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశాడు.

ప్రజాస్వామికబద్ధంగా ప్రశ్నించడం, ప్రశ్నించే శక్తులను తయారు చేయడం నేరంగా భావించిన రాజ్యం కుట్ర పూరితంగా, మానవహక్కులను ఉల్లంగిస్తూ పెగాసస్ వంటి మాల్వేర్స్ సాఫ్ట్ వేర్ల ద్వారా జీఎన్ సాయిబాబా కంప్యూటర్ లో చొరబడి అందులో మావోయిస్టు సాహిత్యాన్ని చొప్పించి మావోయిస్టులతో సంబంధాలు కలిగి వున్నాడని నిందారోపణ చేసి రాజ్యంగ విరుద్ధ చట్టాలను అక్రమంగా మోపారు. నిర్దోషిని, 90 శాతం అంగవైకల్యంతో కదలేని స్థితిలో వీల్ చైర్ లో ఒకరి మద్దతు లేకుండా తన పని తాను చేసుకోలేని స్థితోలో వున్న సాయిబాబాను అన్యాయంగా పది సంవత్సారాలు ఒంటరి అండా సెల్ లో నిర్బంధించారు. తీవ్రమైన అనారోగ్యంతో, బాదపడుతున్న జైల్ లో ఎలాంటి వైద్య సౌకర్యాలు అందకుండా చేశారు. చివరి దశలో నిర్దోషిగా నిరూపించబడి విడుదల చేయాలని మహారాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చినప్పటికీ తీర్పును సవాబ్ చేస్తూ హిందుత్వ శక్తులు ఎన్ఐఏ తన విడుదలను అడ్డుకుంది. జైలులో దుర్భర పరిస్థితులను కల్పించి తన ఆరోగ్యాన్ని క్షీణించేలా చేశారు. మరణానికి బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థలే పూర్తి బాధ్యత వహించాలి. జీఎన్ సాయిబాబా వది సంవత్సరాలు అండ సెల్ లో ఒంటరిగా దుర్భర జీవితాన్ని అనుభవించాడు. దృఢ దీక్షతో చీకటి అమానవీయ చర్యలను ఎదుర్కొన్నాడు. ఫాసిస్టు పాలకులు ఎన్ని మానసిక చిత్రహింసలు పెట్టినప్పటికీ తాను ఏనాడు రాజీ పడలేదు. జైలులో ఖైదీల హక్కుల కోసం ధైర్యంగా పోరాడాడు. అత్యంత ధైర్యశాలి మొక్కవోని ధైర్యంతో రాజ్యాన్ని ప్రశ్నించిన ప్రజాస్వామికవాదికి, బుద్ధి జీవికి, అంగవైకాల్యన్ని లెక్కచేయక నిస్వార్థ నిలబడిన ప్రజల పక్షపాతికి మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర కమిటీ తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నది.

**జగన్**
**అధికార ప్రతినిధి,**
**భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ**

# దౌర్జన్యంగా స్కూల్ బిల్డింగులో చొరబడ్డారు!

- ర్యాంపును ధ్వంసం చేసిన ఖాజా మినహాజోద్దీన్
- బిల్డింగ్ యజమానితో సాక్షుల సమక్షంలోనే మేం అగ్రిమెంట్ చేసుకున్నాం
- హుదా హైస్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫీ వెల్లడి



కరీంనగర్ (జనంసాక్షి) :
కరీంనగర్‌లోని హుదా హైస్కూల్‌పై వచ్చిన ఆరోపణలను సెక్రటరీ కరస్పాండెంట్ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫీ ఖండించారు. కేకే హాస్పిటల్ ఎదురు వీధిలోగల హుదా హైస్కూల్ భవనంలో విలేకరులతో వారు మాట్లాడారు. బిల్డింగ్ యజమాని ఇఫ్ఫత్ యాస్మిన్‌తో కేవలం లీజు అగ్రిమెంట్ మాత్రమే చేసుకున్నామని, ఈ బిల్డింగ్‌ను కబ్జా చేసే ఉద్దేశమే లేదన్నారు. 15 ఏండ్లపాటు సమీర్, అబ్దుల్ రషీద్ సాక్షుల సమక్షంలో అగ్రిమెంట్ చేసుకున్నామని చెప్పారు. కబ్జా చేసినట్లు తప్పుడు ఆరోపణలను కరీంనగర్ ప్రజలు నమ్మొద్దని కోరారు. ఆ బిల్డింగులో గతంలో మెల్‌రోజ్ అనే పాఠశాలను భవన యజమాని ఇఫ్ఫత్ యాస్మిన్ నడిపించారని గుర్తుచేశారు. అకస్మాత్తుగా సెప్టెంబర్ 7న మరణించడంతో కొందరు వారసులమని వచ్చి తమను వెళ్లగొట్టేందుకు దౌర్జన్యం చేస్తున్నారని వాపో యారు. తమవద్ద పనిచేసేవారిని దూషిస్తూ చంపుతామని బెదిరిస్తున్నారని, సుమారు రెండు లక్షల విలువైన ర్యాంపును ఖాజా మినహాజోద్దీన్ అతడి అనుచరులు వచ్చి ధ్వంసం చేశారన్నారు. కరీంనగర్ టూ టౌన్ పీఎస్‌లో ఫిర్యాదు కూడా చేశామని, ఖాజా మినహాజోద్దీన్‌పై కేసు నమోదైందని చెప్పారు. ప్రస్తుతానికి బిల్డింగులో తామే కబ్జాలో ఉన్నామని, హుదా హైస్కూల్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను, టీచర్లను భయభ్రాం తులకు గురిచేయడానికి మినాజుద్దీన్, రజీవుల్లా ఖురేషి, అలీముల్లా ఖురేషిలు ప్రయత్నిస్తున్నారని, ఇతర మతానికి చెందిన మహిళలను బిల్డింగులో ఉంచి విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. గత ఐదు నెలలుగా 50 లక్షల రూపాయలతో బిల్డింగుకు మరమ్మతు పనులు చేయిస్తున్నామని, పూర్తి కావొచ్చాయని తెలిపారు. కుల మతాలకతీతంగా మానవతా దృక్పథంతో 800 మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హుదా హైస్కూల్ నడుపుతున్నందుకు కరీంనగర్ ప్రజలు తమకు మద్దతుగా నిలవాలని కోరారు. ఖాజా మినాహాజొద్దీన్ నుంచి స్కూలుకు ప్రమాదం పొంచి ఉందని, అతని నుంచి రక్షణ కల్పించాలని జిల్లా పోలీసు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. యాస్మిన్ జీవించి ఉన్నప్పుడు తన ఆస్తి తన మరణాంతరం సమీర్ అనే యువకుడితో పాటు రెండు మసీదులకు చెందుతుందని నగరానికి చెందిన ఎంతోమంది ప్రముఖుల ఎదుట చెప్పారని తెలిపారు. ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ఇప్పుడు తమను బద్నాం చేయడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో హుదా హైస్కూల్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రావుఫ్, హాలిద్, లతీఫ్, అబ్దుల్, ఫత్తా, లతీఫీ తదితరులు పాల్గొన్నారు.

# 'ట్రూ గుడ్' 9 మిలియన్ డాలర్లు సేకరణ

## మొత్తం పెట్టుబడులు రూ.130 కోట్లకు చేరువ



హైదరాబాద్, అక్టోబర్ 15 (జనం సాక్షి) :
భారత్‌లో అతిపెద్ద మిల్లెట్ ఆధారిత స్నాక్ బ్రాండ్ ట్రూ గుడ్ కంపెనీ బలోపేతానికి నిధులు సేకరించింది. పురో వెల్నెస్ నేతృత్వంలోని ఫండింగ్ రౌండ్‌లో తొమ్మిది మిలియన్ల డాలర్లు వచ్చింది. ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులు ఓక్స్ అసెట్ మేనేజ్‌మెంట్, వీ ఓషన్ ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా హాజరయ్యారు. వీరు ట్రూ గుడ్ వృద్ధికి మద్దతుగా నిలిచారు. ఈ నిధులను మౌలిక వసతులు, విస్తరణ, ఆవిష్కరణలు, బ్రాండ్ బలోపేతానికి ఉపయోగిస్తారు. ట్రూ గుడ్ మొత్తం పెట్టుబడులు రూ.130 కోట్లకు చేరుకున్నాయి. ట్రూ గుడ్ నవంబర్ 2021లో సిరీస్ ఏ రౌండ్ ద్వారా రూ. 55 కోట్లు సమీకరించింది. ఈ సందర్భంగా ఓక్స్ అసెట్ మేనేజ్‌మెంట్ పార్టనర్ వివేక్ ఆనంద్ పీఎస్ మాట్లాడుతూ ట్రూ గుడ్ ప్రతి ఏడాది విలువను పెంచుకుంటుందని తెలిపారు. ఇది ఈ సంస్థ వ్యవస్థాపకుడు రాజు భుపతి అసాధారణ నాయకత్వానికి నిదర్శనం అన్నారు. దీంతో బ్రాండ్‌పై విశ్వాసం మరింత పెరిగిందన్నారు. ట్రూ గుడ్ వ్యవస్థాపకుడు, సీఈవో రాజు భూపతి మాట్లాడుతూ.. మా ఉత్పాదక సామర్థ్యాలను మెరుగుపరచడానికి, మరింత మంది వినియోగదారులను చేరుకోవడానికి, మా కస్టమర్ అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా కొత్త ఉత్పత్తులతో ఆవిష్కరణలు చేయడానికి ఈ నిధులు మాకు సహాయపడతాయని పేర్కొన్నారు.

# క్రమబద్ధీకరణ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



మెదక్ బ్యూరో అక్టోబర్ 15 (జనం సాక్షి):
సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులు ఆదేశించారు. మంగళవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో హౌసుల పల్లి వార్డ్ నెంబర్ రెండు, సంబంధిత అధికారులతో కలిసి సరళీకృత చెల్లింపు పథకం (ఎల్‌ఆర్‌ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణ పై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 3782 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాల న్నారు. జిల్లాలోని మున్సిపల్, పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో, పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తుల ను శాఖల సమన్వయము క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం సందీప్, ఇరిగేషన్ ఈఈ, రెవిన్యూ, ఆర్ఐ లక్ష్మణ్ మున్సిపాలిటీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రాజోళలో.."త్వరలో సర్వే" : తహసిల్దార్ భూపాల్

న్యాల్ కల్, అక్టోబర్ 15, (జనం సాక్షి) : గత కొన్ని నెలలుగా వివాదాస్పదంగా మారిన రాజోళ గ్రామంలోని ప్రభుత్వ, ప్రవేట్ స్థల వివాదాన్ని అతి త్వరలోనే సర్వే చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని మండల తహసిల్దార్ భూపాల్ తెలిపారు. మంగళవారం ఉదయం మండలంలోని రాజోళ గ్రామంలో మండల సర్వేయర్ లాల్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావులు స్థానిక హద్దునూర్ పోలీస్ ల రక్షణ మధ్య సర్వే కొనసాగించారు. వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ, ప్రవేట్ స్థలాన్ని సర్వే కొనసాగిస్తుండగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, రైతులు సర్వే ఆపండి. గతంలో సైతం సర్వే చేశారు. ఇంతవరకు ఎలాంటి సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. జిల్లా సర్వే అధికారులతో సర్వే చేయించండి. అప్పుడే ఈ స్థల వివాదం పరిష్కారానికి నోచుకుంటుందని సర్వే అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన మరి కొందరు వ్యక్తులు, రైతులు సర్వేను యధావిధిగా కొనసాగించాలని అధికారులను ప్రశ్నించారు. ఎట్టకేలకు స్థానిక తహసిల్దార్ భూపాల్ సర్వే అధికారులు, గ్రామానికి చెందిన రైతులుతో చరవాణిలో మాట్లాడుతూ.. ఈ వివాదాస్పద సమస్యను జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, మరో మూడు, నాలుగు రోజుల్లోనే ఆర్డిఓ ఆదేశం మేరకు త్వరలోనే జిల్లా సర్వే అధికారులతో సర్వే చేపడతామని తెలిపారు. అంతవరకు గ్రామానికి చెందిన ఇరు వర్గీయులు సమయమనంతో వ్యవహరించాలని, వివాదాస్పద స్థలం నుండి గ్రామానికి చెందిన రైతుల రాకపోకలను ఎవరు అడ్డుపడకూడదని సూచించారు. త్వరలోనే సర్వే చేయించి సమస్యను పరిష్కరిస్తామని అంతవరకు ఇరు వర్గీయులు సమయమనంతో ఉండాలన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సంతోష్.



గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 15 జనం సాక్షి :
గ్రామ పంచాయితీ స్థాయిలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్. ఆర్. ఎస్. క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రతి రోజు కనీసం 25 దరఖాస్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, వారం రోజుల్లో 250 దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులు పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమి, కోర్టు కేసులు, ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉందా అనే అంశాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. వారానికి మూడు రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరిగి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండల స్థాయిలో ఎంపీఓలు, గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు టీంములుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తు సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శ్రీనివాస రావు, ఎంపిఓలు, ఇరిగేషన్ ఏఈలు, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో....
# యుటర్న్‌ల సమస్య పరిష్కారం చేయాలి



ఎల్ బి నగర్ అక్టోబర్ 15(జనం సాక్షి) : ఎల్‌బి నగర్ నుండి మల్కాపూర్ వరకు నిర్మిస్తున్న రోడ్ విస్తరణ పనుల్లో యు టర్న్ సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదురు కొంటూ నారని - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పేరుకొన్నారు. హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం నాడు ట్రాఫిక్ మరియు జాతీయ రహదారుల రోడ్ విస్తరణ అధికారులతో కలిసి హయత్ నగర్ పుల్లారెడ్డి స్వీట్ హౌస్ వద్ద ఎల్. బి. నగర్ నుండి మల్కాపూర్ నిర్మిస్తున్న జాతీయ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రోడ్డు విస్తరణ పనుల వల్ల హయత్ నగర్ లో యు టర్న్ సమస్య ప్రధానంగా ఏర్పడుతుందని, హయత్ నగర్ నుండి వనస్థలిపురం వరకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఒక యు టర్న్ ఉంటే ఉంటే దాదాపు త్రి కిలోమీటర్స్ తర్వాత ఆటో నగర్ వద్ద ఒక యు టర్న్ ఉందని.. రోడ్డుకు ఇరువైపులా కాలనీలు ఉండడంతో కాలనీ వాసులు చిన్న పని కోసం రోడ్ ఎక్కిన దాదాపు మూడు త్రి కిలో మీటర్స్ మేర ప్రయాణం చేయవలసి వస్తుందని..వారు ఆవేదన వెక్త పరిచారు. అనంతరం ఇట్టి సమస్యల పైన తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అడిషనల్ ట్రాఫిక్ డీసీపీకి వారి కార్యాలయం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. అదేవిధంగా భాగ్యలత వద్ద ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను కూడా ఏర్పాటు చైయాలని వారు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .. ఈ కార్యక్రమంలో అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ కుమార్, ట్రాఫిక్ సి ఐ శ్రీనివాస్ రెడ్డి, జాతీయ రోడ్డు విస్తరణ అధికారులు, బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వినర్ బండారి భాస్కర్, జిల్లా ఎసి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు గంగాని శ్రీను పాల్గొన్నారు..

# రవాణా శాఖ మంత్రిని కలసిన స్వర్ణ కార సంఘం నాయకులు రాఘవచారి

ఎల్‌బి నగర్ అక్టోబర్ 15(జనం సాక్షి)
తెలంగాణా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకరును మంగళవారం కలసి తమ సమస్యలు పరిష్కారం చేయాలనీ వినతి పత్రం అంద చేశారు. సంఘం అధ్యక్షులు ఇంజమూరు రాఘవ చారి నాయకులు ముష్టి పెల్లి రత్నయ్య చారీ మండలోజు బిష్మచారి బావోజు సిద్దేశ్వర్ చారీ మంత్రికి కులవృత్తి సమస్య లు వివరించారు. స్వర్ణ కారులకు వడ్డీ లేకుండ శురిటీ లేకుండా రుణాలు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్స్ మంజూరు చేయాలనీ. ఆధునిక యంత్రాలు సమాకూర్చాలని చట్ట సభలో అవకాశం కల్పించాలి అని విజ్ఞప్తి చేశారు. మంత్రిని నాయకులు శాలువా తో సత్కరించా రు. వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తా నని హామీ ఇచ్చారు.

# విధుల పట్ల పోలీసు అధికారులు, అంకితభావంతో పనిచేయాలి

## కొత్తకోట పోలీస్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి బ్యూరో అక్టోబర్ 15 (జనంసాక్షి) :
విధుల పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట పోలీస్టేషన్ "వార్షిక తనిఖీలలో" భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి స్టేషన్లో రికార్డ్సను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయని, ఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ ఆవరణంలో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయ బద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు.
కొత్తకోట పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు.ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారు లు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకొని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్, శివ కుమార్, కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు



# భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కారం చేయాలి : అధికారులకు వినతి

ఎల్ బి నగర్ అక్టోబర్ 15(జనం సాక్షి) :
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు పేరు కొన్నారు. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జలమండలి కార్యాలయానికి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అందరితో కలిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శివారు కాలనీలలో అతి త్వరలోనే భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించక పోతే కాలనీ సభ్యులందరికీ కలిసి నిరాహార దీక్ష చేస్తామని ఎచ్చరించారు. సమస్యలు పరిష్కా రం చేయాలనీ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్,కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నందకిషోర్, చిత్రంజన్, శ్రీశైలం, సత్యనారాయణ, యాది రెడ్డి, రమేష్ కుమార్, రాజు గౌడ్, పాండురంగా రెడ్డి, యాదయ్య, శశికాంత్, మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి, రవికుమార్, సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, నారాయణ, దేవేందర్,శర్మ, వెంకటేష్, మరియు కాలనీ సంక్షేమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సిటీని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చాలి

## గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 15 (జనం సాక్షి) :
ప్రతి ఇంటి నుండి 100% చెత్త సేకరణ చేసి హైదరాబాద్ సిటీని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చాలని గ్రేటర్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి సూచించారు. డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద టీటీయుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి స్వచ్ఛ ఆటో రిక్షలను పారిశుధ్య కార్మికులకు డిప్యూటీ మేయర్ పంపిణీ చేశారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, కాలనీలతో పాటు స్లమ్ ఏరియాలో కూడా చెత్త సేకరణ చేపట్టాలన్నారు. స్వచ్ఛ ఆటో రిక్షాలు ప్రతి రోజు 5:00 గంటలకు తమకు కేటాయించిన ఏరియాలో క్రమం తప్పకుండా చెత్త సేకరణను చేపట్టడం ద్వారా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెత్తను బయట పారవేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. డ్రెస్ కోడ్ తో కూడిన టీ-షర్టులను, హెల్త్ కార్డులతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ లో హైదరాబాద్ ను ముందంజలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవన్ కళ్యాణ్, సన్నీ, రాజ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్కీం కమిటీల కోసం ప్రత్యేక సమావేశం

శామీర్ పేట (జనంసాక్షి ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల స్కీం కమిటీల ఏర్పాటు కోసం మంగళ వారం తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్ర రెడ్డిలు హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు చేర వెయ్యడానికి కమిటీలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్,వేణుగోపాల్ రెడ్డి , తుంకుంట మున్సిపల్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట మండల అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ నిహారిక, కార్పొరేటర్లు, కౌన్సిల్లర్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.






# గ్రిల్ హౌజ్‌లో షోవర్మ తిని 17 మందికి అస్వస్థత



## అల్వాల్ సర్కిల్లో ఘటన గ్రిల్ హౌస్‌ను సీజ్ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్

అల్వాల్, అక్టోబర్ 15 (జనం సాక్షి) :
ఆహ్లాదం కోసం తినుబండారాలలో ఆహారం తినేందుకు వచ్చిన పలువురికి చేదు అనుభవం ఎదురైంది. గ్రీన్ హౌస్ రెస్టారెంట్లో అందజేసిన ఆహారం వల్ల సుమారు 17 మంది అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన ఘటన చోటు చేసుకుంది. అనేకమార్లు ఈ హొటల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు చిన్నపాటి చర్యలతో సరిపెట్టడం పరిపాటిగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అల్వాల్ సర్కిల్ లోని లోతుకుంత గ్రిల్ హౌజ్ హొటల్ లో శోవర్మ తిని 17 మంది అస్వస్థత గురయ్యారు. అస్వస్థతకు గురైన బాధితులు బొల్లారం కంటోన్మెంట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. జిహెచ్ఎంసి ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ శోవర్మ శాంపిల్స్ ను సేకరించి హొటల్ ను సీజ్ చేశారు. అనేక సందర్భాల్లో అపరిశుభ్రమైన షోవర్మా వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. అల్వాల్‌లోని గ్రిల్ హౌస్‌లో శోవర్మ తిన్న వినియోగదారులు అస్వస్థతకు గురికావడం, గ్రిల్ హౌస్ రెస్టారెంట్ పై జిహెచ్ఎంసి అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకోవడం వల్ల తరచూ ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటున్నాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆహార భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన సంబంధిత యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తరచూ తనిఖీలు పరిశీలనలు చేయకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భాలలో అపరిశుభ్రమైన ఆహార పదార్థాల వల్ల ఇన్ఫెక్షన్లు పెద్ద సమస్యగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా లోతుకుంటలో 17 మంది వ్యక్తులు ఇన్ఫెక్షన్‌కి గురై ఆసుపత్రిలో చేరడం వంటి ఘటనలు దీనికి ఉదాహరణ. అపరిశుభ్రమైన ఆహారం తినడం వల్ల అనారోగ్యకర పరిస్థితులు ఏర్పడటాన్ని నివారించేందుకు ఆహార పరిశ్రమలో ఖచ్చితమైన నియమాలు, పరిశుభ్రత నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం మిన్నకుండటం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి

### జడ్జి జకీయా సుల్తానా

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):**
సంస్కృతి సాంప్రదాయాల గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలకు చిన్నప్పటి నుంచీ తెలియజేయాలని నారాయణపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిం చగాముఖ్యఅతిథిగా న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు అవగాహన కల్పించడం మన సంస్కృతి సాంప్రదాయాలను గురించి తల్లిదండ్రులుఉపాధ్యాయులు బాల బాలికలకు తెలియజేయాలన్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడటం జరగాలన్నారు. లింగ అసమానతలు, విద్యా పోషణ చట్టపరమైన హక్కులు మొదలగునవి బాల్య వివాహం పై, వివక్ష పై అవగాహన పెంచడం అని తెలిపారు. అలాగే ఏపీపీ సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకం పొందిన వారు బాధ్యతగా పని చేయాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 15 (జనంసాక్షి):**
జోగులాంబ గద్వాల జిల్లాలో కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకమైన స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రాధాన్యత క్రమంగా అవసరమైన పాఠశాలలకు కేటాయించడం జరుగుతుందన్నారు. మెరిట్ ఆధారంగా ఆన్ లైన్ పద్ధతిలో పూర్తి పారదర్శకతతో కేటాయింపులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయ అభ్యర్థులు కేటాయించిన పాఠశాలలో బుధవారం విధులకు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. కేటాయింపులు అనంతరం ఎలాంటి సిఫారసులకు తావు లేదని,ఉపాధ్యాయులందరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రాబోయే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి జిల్లాను మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు, జెడ్పి సిఈఓ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనువుకాని చోట.. ఆట స్థలాలు..

- ఆటలాడేందుకు యువకులు, చిన్నారులు ఆనాసక్తి..
- లక్షల రూపాయిల ప్రజాధనం వృధా..

**ఝరాసంగం, అక్టోబర్ 15 (జనంసాక్షి):**
గ్రామీణ ప్రాంతంలోని యువకులు, చిన్నారుల్లో క్రీడాల పట్ల ఆసక్తి కనబర్చాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వ హాయంలో ప్రతి గ్రామ పంచాయితీలో వేలాది రూపాయిలు వెచ్చించి క్రీడా ప్రాంగణలను ఏర్పాటు చేసింది. ఈ క్రీడా ప్రాంగణాల స్థలాలు ఆటలకు అనుకూలంగా ఉండే విధంగా సేకరించాలని అప్పట్లో జిల్లా అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లా అధికారులు ఒత్తిడి మేరకు ఎక్కడపడుతే అక్కడ ఏర్పాటు చేసి మామా అనిపించారు. ఏ పంచాయితీలో కూడా క్రీడా ప్రాంగాణలు ఆటలు ఆడుకునేందుకు వీలుగా లేవు. మండలంలోని 33 గ్రామ పంచాయితీలలో ఉపాధి హామీ పథకం నిధుల ద్వార రూ.50 వేలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. అదే విధంగా క్రీడా కిట్లను కూడా అందజేశారు. కానీ క్రీడాలకు అనుకులమైన స్థలాలు ఏర్పాటు చేయకపోవడంతో యువకులు,చిన్నారులు క్రీడాల పట్ల ఆనాసక్తి చూపుతున్నారు. ఉదాహరణకు మండలంలోని గుంతమర్పల్లి గ్రామంలో క్రీడా ప్రాంగణమును గట్టుపై రాళ్ళు ఉన్న చోట ఏర్పాటు చేశారు. ఈ స్థలంలో క్రీడా ప్రాంగణం బోర్డును పెట్టారు. ఈ బోర్డు గాలికి కింద




పడడంతో దానిని తిరిగి ఏర్పాటు చేద్దామని ఆలోచన అధికారుల్లో కన్పించడం లేదు. మండలంలోని మాచునూర్, గినియార్పల్లి గ్రామాల్లో గ్రామాలకు కిల్లో మీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. జీర్లపల్లిలో పిచ్చిమొక్కలు పెరిగే చోట ఏర్పాటు చేయడంతో వృధాగా మారింది. ఇలా చాల గ్రామాల్లో అనువుకాని చోట క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసి ఎవ్వరికి ఉపయోగం లేకుండా మార్చేశారు.



## ఉపాధ్యాయులు క్రమశిక్షణ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

- డిఎస్ సి నియామకాల్లో ఎంపికైన ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):**
డి.ఎస్.సి.2024 ఉపాధ్యాయ నియామకం లో ఎంపికైన ఉపాధ్యాయులు క్రమ శిక్షణ, చిత్త శుద్ధితో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మంది రంలో పోస్టింగ్ ఆర్డర్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.సి 2024 ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి పోస్టింగ్ అందిన అభ్యర్థులను ఆమె అభినందించారు. దేశ భవిష్యత్ ఉపాధ్యాయుల పైనే ఉందని, విద్యార్థులకు మంచి విద్యా బోధన అందించాలని కోరారు. కోరుకున్న చోట పోస్టింగ్ వచ్చినా రాక పోయినా విధులు క్రమ శిక్షణ , చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు .జిల్లా కలెక్టర్ చైర్మన్ , అదనపు కలెక్టర్(రెవెన్యూ) , జడ్.పి.సి. ఈ. ఓ,డి. ఈ. ఓ సభ్యులుగా గల కమిటీ మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఆప్షన్ తీసుకొని కమిటీ నియామకం చేశారు. 196 మంది అభ్యర్థులను పోస్టింగ్ ఎంపిక చేసినట్లు డి.ఈ.ఓ








వివరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు , జడ్పి . సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.ఈ.ఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కథల పోటీలలో సత్తా చాటిన దీక్షిత

**ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కథల పోటీలలో సత్తా చాటిన శనిగరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి దర్శనాల దీక్షితని అభినందించిన హెచ్ ఎం, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు..**



**కోహెడ అక్టోబర్ 15 (జనంసాక్షి) :**
తెలుగు భాష ఔన్నత్యాన్ని, ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా మాచిరాజు బాల సాహిత్య పీఠం హైదరాబాదు వారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్రస్థాయి కథల పోటీలను హైదరాబాదులో నిర్వహించారు. ఈ పోటీలలో సిద్దిపేట జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కాగా అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనిగరంలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని దర్శనాల దీక్షిత తాను వ్రాసిన "బాల్య వివాహము" అనే కథనానికి గాను రాష్ట్రస్థాయి ప్రోత్సాహక బహుమతికి ఎంపిక కావడం జరిగింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 232 కథలు పోటీకి రాగా అందులో విజేతగా నిలిచిన దర్శనాల దీక్షితకు నవంబర్ 3న హైదరాబాద్ నగరం రవీంద్ర భారతిలో సన్మానం తో పాటు, నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటుగా మంచి విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు కూడా అందజేయనున్నారు. విద్యార్థికి సరియైన శిక్షణ, తర్ఫీదుని ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయులు రచ్చ జగన్ , శారద లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సరళ, ఉపాధ్యాయులు వేణుగోపాల్, బాల్ రెడ్డి, జగదీశ్వర్, లక్ష్మి, శ్రీనివాస్, ఎండి.కరీం, రవీందర్, కరుణశ్రీ, గణేష్, పద్మ, రమేష్, భాస్కర్, మల్లేశం, షబానా, సీఆర్పీలు రాజేశం, రాజు అలాగే గ్రామస్తులు అభినందించారు.

## వే బ్రిడ్జి తూకంలో తేడాలు

### మద్దతు ధర కంటే తక్కువ రేటు కు కొనుగోలు నష్టపోతున్న రైతన్నలు



**హుస్నాబాద్ (జనంసాక్షి):**
హుస్నాబాద్, అక్కన్నపేట మండలలైసెన్స్ ట్రేడర్స్ ధాన్యంను నిబందనల ప్రకారం మార్కెట్ లో కొనుగోలు చేయాలని బియస్ పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవిందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మొక్కజొన్న, పరిధాన్యం, పత్తి, ట్రేడర్స్ నిబంధనలకు విరుద్దంగా వారి స్వంత దుకాణలలో రైతుల నుండి మద్దతు ధర కంటే తక్కువగా కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. పట్టణంలో వివిధ మిల్లుల వేబ్రిడ్జ్ కేంద్రాల తూకాలలలో తేడాలు రావడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు, వెంటనే వేబ్రిడ్జ్ కేంద్రాలలో తనిఖీలు చేపట్టి రైతులును అదుకోవాలని, వివిద పంటధాన్యంలను మార్కెట్లో ట్రేడర్స్ కొనగోలు చేసే విదంగా చర్యలు చేపట్టాలని కోరారు. లేనిచో బి.యస్.పి పార్టి పక్షాన, రైతు సంఘాల పక్షాన, దర్నాలు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## అత్యంత పారదర్శకంగా కౌన్సిలింగ్ ప్రక్రియ

- అనివార్య కారణాలవల్ల (03) పోస్టింగ్స్ నిలుపుదల
- జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 15 ( జనంసాక్షి):**
జిల్లాలో అత్యంత పారదర్శకంగా కౌన్సిలింగ్ ప్రక్రియ నడుమ 269 ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సమావేశహాలు నందు డిఎస్సీ - 2024 నియామకల్లో భాగంగా మెదక్ జిల్లా నుండి ఎంపిక కాబడిన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి వివిధ పాఠశాలల్లో పోస్టింగ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటిస్తూ కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని మొత్తం-272 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాగా ముగ్గురు పోస్టింగ్ అనివార్య కారణాలవల్ల పక్కన పెట్టడం జరిగిందని, మొత్తం ఈరోజు 269 వివిధ కేటగిరీలో కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ కేటాయించడం జరిగిందన్నారు. నూతనంగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టే ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ పలు సూచనలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను బోధించడంతోపాటు భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది ఉత్తమ ఉపాధ్యాయులుగా పాఠశాలకు పేరు ప్రఖ్యాతులుగా తీసుకురావాలని ఆకాంక్షించారు.

## తెలుగు రాష్ట్రాల సలహాదారునిగా ఎస్. రంజిత్ కుమార్



**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 15 జనంసాక్షి:**
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం లో మంగళవారము రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ ని తెలుగు రాష్ట్రాల దళిత జర్నలిస్టు ఫోరం సలహాదారునిగా కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానాన్ని దళిత జర్నలిస్ట్ ఫోరం సలహాదారునిగా నియమించి, నియామక పత్రం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టు ఫోరం కమిటీకి ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ రాష్ట్ర సలహాదారునిగా నియామక పత్రం అందజేశామని అన్నారు. దళిత జర్నలిస్టు ఫోరం కమిటీకి ఆయన సేవలను అందించాలని కోరారు. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల దళిత జర్నలిస్ట్ ఫోరమ్ సలహాదారునిగా నియమింపబడ్డ పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర దళిత జర్నలిస్ట్ ల సమస్యలపై పనిచేస్తూ,జర్నలిస్ట్ లకు అందాల్సిన వివిధ అభివృద్ధి పట్ల పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు,జర్నలిస్ట్ రాముడు,దళిత జర్నలిస్ట్ ఫోరమ్ కమిటీ సభ్యులు దర్రెన్న, రజినీకాంత్,కిరణ్, విజయ్ భాస్కర్, ఎస్.తిరుమలేష్ పాల్గొన్నారు.

### రూ. 10నాణేలు తీసుకోవాలి

**తీసుకోని వారిపై ఫిర్యాదు చేయచ్చు**

# చెల్లవంటే కుదరదు

- వద్దని చెప్పొద్దు.. తీసుకోవాల్సిందేనట
- దుకాణాల వద్ద స్టిక్కర్‌లు

**సంగారెడ్డిప్రతినిధి, అక్టోబర్ 15, (జనంసాక్షి):**
అసలు 10 రూపాయల కాయిన్స్ చెల్లుబాటులో ఉన్నాయా..? అన్నది ప్రతి పౌరుడి మనసులో ఉన్న ప్రశ్న. ఎందుకంటే రూ.10 కాయిన్స్ ఇప్పుడు ఎక్కడా తీసుకోవడం లేదు. ఆటో ఎక్కి.. దిగిన తర్వాత రూ.10 కాయిన్ ఇస్తే.. ఇది చెల్లదు అని అటు వైపు నుంచి ఆన్సర్ వస్తుంది. ఏ షాపుకు వెళ్లినా.. పెట్రోల్ బంక్ అయినా, ఛాయ్ దుకాణమైనా.. ఇదే ఆన్సర్. కాస్త అవగాహన ఉన్నవారు%ౌ% అరె.. రూ.10 కాయిన్స్ వాడుకలోనే ఉన్నాయి అంటే.. 'ఏమో మా దగ్గర ఎవరూ తీసుకోవడం లేదు.. అందుకే మేము కూడా తీసుకోవడం మానేశాం'.. ఇది తిరిగి వస్తున్న సమాధానం.

**చెలామణీలోనే ఉంది..**
ప్రజలు చాలా ఎక్కువ స్వేచ్ఛను తీసుకుంటారు. ఒక్కోసారి చట్టాలను కూడా వారికి నచ్చినట్లు మార్చేసుకుంటారు. 10 రూపాయల కాయిన్ విషయంలో అదే జరుగుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం.. పది రూపాయల నాణెం చెలామణీలోనే ఉంది. కానీ చాలా మంది ప్రజలు ఆ నాణేలను తీసుకోవట్లేదు. ఎందుకంటే తమ దగ్గర ఎవరూ తీసుకోవట్లేదని అంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చింది. తెలంగాణ బస్సుల్లో కండక్టర్లు కూడా 10 రూపాయల నాణేలను తీసుకునే విషయంలో సందేహిస్తున్నారు. తమ దగ్గర ఎవరూ తీసుకోవట్లేదనీ, అవి తమ దగ్గర పోగవుతున్నాయని చెబుతూ, కొందరు కండక్టర్లు ఆ నాణేలను తీసుకొని టికెట్ ఇవ్వడానికి వెనకాడుతున్నారు. దీనిపై టీజీఎస్ఆర్టీసీకి కంప్లైంట్స్ రావడంతో.. యాజమాన్యం అలర్ట్ అయ్యింది.

**ఎక్కువ శాతం అక్కడే సమస్యలు..**
ఎక్కువశాతం ఈ నాణేల సమస్య కూరగాయల వ్యాపారులు, కిరాణా, బడ్డీ కొట్లు, చిన్నచిన్న హొటళ్ల దగ్గర ఎదురవుతున్నాయి. వ్యాపారులు చిల్లర నాణేల కొరతతో ఇబ్బంది పడుతుంటారు.. అయినా సరే వారు రూ.10 కాయిన్ ఇస్తే మాత్రం తీసుకోబోమని చెబుతున్నారు. వ్యాపారులు బాగా పాతబడిన, నలిగిపోయిన రూ.10 నోటులు కూడా తీసుకుంటున్నారు.. కానీ పది నాణేలు మాత్రం వద్దని చెబుతున్నారు. చిన్న, చిన్న వ్యాపారులు మాత్రమే కాదు.. పెద్ద, పెద్ద మాల్స్‌లో కూడా ఇలాగే జరుగుతోంది.
పది రుపాయల నాణెల చెల్లుబాటుపై ఇప్పటికే ఆర్‌బిఐ పలుమార్లు ప్రకటనలు చేసినా ప్రజల్లో ఆశించిన స్పందన రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని చర్యలు చేపడితేనే ప్రజల్లో నాణెలపై నమ్మకం సాధ్యమవుతుందన్నారు. రూ.10 నోట్లతో పో లిస్తే నాణేల జీవిత కాలం రెండు దశాబ్దాలుపైన ఉంటుందని వివరించారు.









**రూ. 10నాణేల పై యూనియన్ బ్యాంక్ అవగాహన..**
రూ. 10నాణేల పై యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. పది రూపాయల నాణేలు చెలామణిలో ఉన్నాయని వాటిని తప్పకుండా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే షాపింగ్ మాల్స్, దుకాణాలు, కూరగాయల మార్కెట్, టీ కొట్టులో రూ.10 నాణేలు అందించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. చిన్న వ్యాపారస్తుల లో ఉన్న అపోహలను తొలగించేందుకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా పది రూపాయల నాణ్యాలు చెల్లుతాయని ఆదేశించిందని వారు తెలిపారు. ఆర్బీఐ ద్వారా జారీ చేసినట్లు ముద్రించిన స్టిక్కర్లను మండల కేంద్రం లోని అన్ని వాణిజ్య, వ్యాపార, కిరాణా, హొటల్లు ఇతర దుకాణాల ఎదుట గోడలపై బ్యాంకు సిబ్బంది ద్వారా అతికించారు.

**10నాణేలను తీసుకరండీ... తీసుకుంటాం**
**యూనియన్ బ్యాంకు మేనేజర్ గోవర్ధన్ సాహూ**
రోజువారీ లావాదేవీల్లో రూ.10 నాణేలు చెలామణీ చేయాలని యూనియన్ బ్యాంకు బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ గోవర్ధన్ సాహూ పేర్కొన్నారు. రూ.10 నాణెం పై ఉన్న అపోహలను తొలగించేందుకు రెండు రోజుల పాటు ప్రత్యేక ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం రూ.10 నాణేలను ప్రజలు రోజువారీ లావాదేవీల్లో ఉపయోగించాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో రూ.10 నాణేలు చలామణి అవుతున్నాయని, ఎందుకో ప్రజలు అపోహపడుతున్నారని చెప్పారు. 10 రూపాయల నాణ్యాలు ప్రజల వద్ద నుంచి తీసుకోవాలని వ్యాపారస్తులకు సూచిస్తున్నామని వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి సంగారెడ్డి యనియన్ బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకుని ప్రతీ ఖాతాదారునికి రూ.100 చొప్పున రూ. పది 'పది నాణ్యాలు'ను వారికి ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.



## ఆరునెలల పాపకు ప్రాణం పోసిన అంకురా హాస్పిటల్

**ఖైరతాబాద్, అక్టోబర్ 15 (జనం సాక్షి) :** స్త్రీ, శిశు ఆరోగ్యంలో ప్రత్యేక సేవలందించే ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అంకురా ఫర్ ఉమెన్, చిల్డ్రన్, మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న ఆరు నెలల పాపకు ప్రాణం పోయడం ద్వారా ఒక అద్భుతమైన ఘనతను సాధించిందని అత్తాపూర్ అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అంకుష్ కొమ్మవార్ తెలిపారు. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్‌లో నైపుణ్యం కలిగిన వైద్యులు రోగికి పెరిటోనియల్ డయాలసిస్ చేయించగా తద్వారా రోగి యొక్క జీవితాన్ని నింపారన్నారు. పిల్లల తల్లిదండ్రులలో ఆశను నింపారు. రోగిని అంకురా హాస్పిటల్‌కు తీసుకువచ్చినప్పుడు, పిల్లవాడు బహుళ అనారోగ్యాల కారణంగా తీవ్రమైన స్థితిలో ఉన్నాడని తెలిపారు. వేగంగా శ్వాస తీసుకోవడం, తీవ్రమైన నిర్జలీకరణం, మూడు నుండి నాలుగు నెలల వరకు బరువు పెరగకపోవడం, పొటాషియం స్థాయిలు తక్కువగా ఉండటం, శరీరంలో ఆమ్లం పెరగడం, అత్యవసర భావాన్ని గుర్తించిన అత్తాపూర్ అంకురా ఆసుపత్రికి చెందిన పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ ఖలీల్ ఖాన్ వెంటనే చిన్నారిని ఐసీయూలో చేర్చి వెంటిలేటర్‌పై ఉంచినట్లు చెప్పరు. క్లినికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా, శిశువు మూత్రపిండ గొట్టపు అసిడోసిస్‌తో బాధపడుతున్నట్లు తేలిందన్నారు.

## నిబంధనల ప్రకారమే మా వెంచర్ : శ్రీనిధి యాజమాన్యం

**ఖమ్మం, (జనం సాక్షి):** రియల్ ఎస్టేట్ రంగంలో అన్ని ప్రభుత్వ అనుమతులను పాటిస్తూ స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని శ్రీనిధి రియల్ ఎస్టేట్స్ యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పేద, మధ్యతరగతి ప్రజల కలలను సాకారం చేసేందు కు అతి తక్కువ ధరలో ప్లాట్లు అందుబాటులో ఉండే విధంగా వెంచర్‌ను ఏర్పాటు చేశామని తెలియజేశారు.

# ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

- కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కలాం, రతన్ టాటాల విగ్రహాల ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** విద్యాభివృద్ధికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 65 ఐటిఐ కళాశాలలను అప్ గ్రేడ్ చేసి, అడ్వాన్స్ ట్రేనింగ్ సెంటర్లు గా మార్చి, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో టైఅప్ చేసి, మన పిల్లలకు లేటెస్ట్ టెక్నాలజీ కోర్సులను ఇచ్చి నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిందని, ఐటిఐ చేసిన ప్రతి ఒక్కరికి టాటా కన్సల్టెన్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి ఐటిఐ కళాశాలను అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌గా మార్చుతున్నామని, అక్కడ 6 కోర్సులు ప్రవేశపెట్టబోతున్నామని, ఈ నెల 23 న తేదీన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ ఐటిఐ కళాశాలకు, అలాగే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.
రాబోయే రోజుల్లో కౌన్సిల్‌లో చెర్చించి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపిజే అబ్దుల్ కలాం, వ్యాపార దిగ్గజం రతన్ టాటాల విగ్రహాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. వారు చూపిన బాటలో నడవాలని అందుకోసమే కలెక్టరేట్ ఆవరణలో రతన్ టాటా విగ్రహం ఏర్పాటు చేయడానికి ఒక అభిప్రాయానికి వచ్చామని తెలిపారు. పంచాయితీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ద్వారా 15 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, హన్వాడ మండలంలోని గుడ్డి మల్కాపూర్, టంకర, బుద్దారం నవాబు పేట రోడ్ కు కనెక్ట్ కోసం అన్నింటినీ క్లియర్ చేస్తూ ఫతేపూర్ మైసమ్మ నుంచి రోడ్ కనెక్టివిటీ 3.8 కిలోమీటర్లకు 4.5 కోట్ల రూపాయలతో త్వరలో పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అటవీ అనుమతి తీసుకుంటామని చెప్పారు. కిష్టంపల్లి నుంచి జూలపల్లి రోడ్ కూడా మంజూరైందని, ఎక్కడైతే తాండాలకు బిటి రోడ్డు లేవో అక్కడ బిటి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం అని ఆయన చెప్పారు. అందుకు మొదటి భాగంగా 15 కోట్లు మంజూరు అయిందని, గత 75 సంవత్సరాలుగా పరిష్కారం కానిది ఇప్పుడు పరిష్కారం లభించిందని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తుంటే, వాటికి శంకుస్థాపన చేసిన రోజే దిష్టి చుక్క లాగా బిఆర్ఎస్ నాయకులు శివాలు ఎత్తుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మన పక్కనే వికారాబాద్ జిల్లాలోని దామగుండంలో నేవీకి సంబంధించిన రాడార్ కేంద్రాన్ని ఓపెన్ చేస్తున్నారు. అది మన దేశ భద్రత అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన చెప్పారు. ఈ విషయంలో కూడా బిఆర్ఎస్ నాయకులు తెలివితక్కువగా ఆలోచన చేస్తున్నారని ఆయన అన్నారు. 2500 కిలోమీటర్ల వరకు ఈ రాడార్ కేంద్రం నుంచి వచ్చే సిగ్నల్స్ ను ట్యాప్ చేసి శత్రువుల కదలికలను గుర్తించవచ్చు అని ఆయన చెప్పారు. హైదరాబాద్ సురక్షిత ప్రాంతం కాబట్టి వికారాబాద్ ను ఎంచుకున్నారని ఆయన స్పష్టం చేశారు. కానీ దేశ భద్రత విషయంలో కూడా అవగాహన లేకుండా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.పి.వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు చాంద్ పాషా, లక్ష్మణ్ నాయక్, మీడియా ఇంచార్జీ సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# పశు సంరక్షణకు విధిగా టీకాలు





- పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సదానందం
- కొడంగల్‌లో గాలికుంటు వ్యాధి నివారణకు పలు సూచనలు

**కొడంగల్, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నుంచి పశువులను సంరక్షించుకునేందు కు విధిగా టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సదానందం, డాక్టర్ నోహ అసిస్టెంట్ డైరెక్టర్ అన్నారు. కొడంగల్ పట్టణ కేంద్రంలో ప్రాంతీయ పశు వైద్యశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ హాజర య్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నోహా మాట్లాడుతూ పాడి పశువులపై రైతులు తగిన జాగ్రత్తలు వహించాలని అధిక పాల దిగుబడికి మేతతో పాటు మిశ్రమ దాణా అదనంగా ఇవ్వాలని సూచించారు. గర్భకోశ, ఎదకు రాని పశువులను పరిశీలించి తగు సూచనలు చేశారు. పశు సంవర్ధక అధికారులు తమకు కేటాయించిన గ్రామాలను క్రమం తప్పకుండా వెళ్లి పశువులను పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పశు వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు శాతాన్ని పెంచాలి

- పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిది, అక్టోబర్ 15 (జనంసాక్షి)** యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా పార్టీల ప్రతినిధులు చొరవ తీసుకోవాల ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా 18 ఏళు నిండిన యువత శాతం ఎక్కువగా ఉన్నప్పటికి, ఓటరు నమోదు శాతం పెరగడం లేదని అన్నారు. వార్డు సభ్యులు భాగస్వామ్యంతో యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా చూడాలని, పార్టీ ప్రతినిధులను కోరారు. జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలన్నారు. భారత ప్రభుత్వ ఎన్నిక కమీషన్ సూచనల మేరకు జిల్లాలో ఓటర్లకు అనుకూలంగా ఉండేలా 1500 మందికి ఒక పోలింగ్ బూత్ ప్రకారం, జిల్లాలో అదనంగా 38 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అదనంగా నియోజక వర్గాల వారిగా మేడ్చల్ నందు 21, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్‌లో 10 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయడంతో, ప్రస్తుతం జిల్లాలో 2435 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. ఓటర్లకు సమీపంగా, సౌకర్యవంతంగా ఉండేలా పరిశీలించి, ఈ బూతు లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నంబర్ల సవరింపులో కొన్ని బూతుల నంబర్లు మారుతాయని, బూతు పోలింగ్ అధికారులు, ఈ మార్పు పై ఓటర్లకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి కోతలు మొదలైన పత్తాలేని కొనుగోలు కేంద్రాలు

- రుణమాఫీ పూర్తయ్యేదెప్పుడు.. రైతు భరోసా వచ్చేదెన్నడు..?
- బోగస్ మాటలు ఆపి.. రైతులకు బోనస్ ఇవ్వండి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**హుస్నాబాద్ (జనంసాక్షి):** ఆరుగాలు శ్రమించే రైతులను రాజులను చేస్తామని, అధికారం చేపట్టిన రోజే పంట పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా అందజేస్తామని, అన్నదాతలు ఎవరు అడగని, ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి, అబద్దాల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను తీవ్ర ఇబ్బందులపాలు చేస్తోందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మంగళవారం ఒక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. వరి కోతలు మొదలైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఊసే లేకపోవడం, వడ్లకు ఇస్తామన్న బోనస్ హామీ బోగస్ గా మారడం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బోగస్ మాటలు ఆపి రైతుల పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న పెట్టుబడి సాయం ఇవ్వలేదని, ఏకకాలంలో రుణమాఫీ చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పెట్టుబడి సాయం అందజేయడంతో పాటు వారు పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు. సవాలక్ష సాకులు పెట్టీ రైతు రుణమాఫీ ఎగవెట్టే ప్రయత్నం చేస్తుందని, రైతులు, ప్రజలు ముఖ్యమంత్రి పై మండిపడుతున్నారని చెప్పారు. వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని లేకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. అన్ని రకాల పంటలకు 500 బోనస్ అని, ఇప్పుడు సన్నాలకి మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు చేయకపోవడంతో రేవంత్ రెడ్డి దయ వల్ల రాహుల్ గాంధీ మీద నమ్మకం లేకుండా పోతుందన్నారు. రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని, రైతులదరికి రుణమాఫీ చేసేదాకా వదిలి పెట్టమన్నారు. ఒక్క బస్సు తప్ప ఆరు గ్యారెంటీలు తుస్సేనన్నారు. రైతులెవరు అధైర్య పడొద్దని, బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి మీకు రుణమాఫీ అమలు చేయిస్తామన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారం భించేందుకు వచ్చే మంత్రిని, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, నియోజకవర్గ రైతులను కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న, ఎప్పుడూ ప్రజల పక్షమే పరితపిస్తామన్నారు. వరదల వల్ల పంట నష్టం పోయిన రైతులకు 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కొంపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 (జనం సాక్షి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దాదాపు రెండు కోట్ల 56 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివారు మున్సిపాలిటీ ప్రాంతా లను అభివృద్ధి పరచడానికి తాను కృషి చేస్తానన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్లు, వీధి దీపాలు, ఓపెన్ జిమ్ తదితర పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, చింతల రవీందర్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే శ్రీహరి, డి ఈ నరేష్, ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు ప్రవీణ్, సుంకరి కిట్టు, సన్నరాజు, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి, కాలనీవాసులు మహేష్, సుభాని , శ్రీరామ్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, సంజీవరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు స్వాగతం

**పిఆర్‌టియు టీఎస్ మండల శాఖ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గౌడ్**





**మర్పల్లి అక్టోబర్ 15 (జనంసాక్షి)** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ 2024 లో ఉత్తీర్ణులైన వారికి ఈనెల 9వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకొని, మంగళవారం జిల్లా కేంద్రంలో కౌన్సిలింగ్ నిర్వహించి అభ్యర్థులకు వివిధ పాఠశాలలను కేటాయించిన అధికారులు నేటి నుండి నూతన ఉపాధ్యాయులు విధులకు హాజరవుతున్న వారికి పి ఆర్ టి యు టీఎస్ మర్పల్లి మండల శాఖ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నీలకంఠం వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గది అనే నూతన ప్రపంచంలో అడుగుపెడుతున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులకు సర్వతో ముఖ అభివృద్ధి చెందేలా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికి తీసి వారిని భావితరాలకు ఒక మంచి పౌరులుగా తయారు చేయాలని అన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు సేవించి యువకుడు మృతి




**కోట్ పల్లి,అక్టోబర్15( జనం సాక్షి):** అప్పుల బాధతో ఓ వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన లక్కాకుల శివ కుమార్ (31) ఫర్టిలైజర్ షాప్ నిర్వహిస్తు న్నాడు. జలసాలకు అలవాటు పడి అప్పుల ఊబిలో కూరుకు పోయాడు. అప్పు ఇచ్చిన వారు తిరిగి డబ్బులు ఇవ్వాలని వత్తిడి చేస్తున్నారు. దీంతో జీవితంపై విరక్తి చెంది శివ కుమార్ తన కారులో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మైలార్ దేవరం పల్లి గ్రామస్తులు పోలీసుల కు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు శివ కుమార్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం చేయడానికి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# నిర్బంధాల మధ్య నేవీ రాడార్ ప్రాజెక్ట్ శంకుస్థాపన

- జిల్లావ్యాప్తంగా 60 మంది ఉద్యమకారుల అరెస్ట్
- వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ హౌస్ అరెస్ట్





**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని దామగుండం నేవీ రాడార్ ప్రాజెక్ట్ నిర్బంధాల మధ్య కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం జరిగింది. దావమగుండం ప్రాంతంలో నేవీ రాడార్ ప్రాజెక్ట్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత కొన్ని నెలలుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెఎసి ఏర్పడి ఉద్యమిస్తున్నాయి. వీరికి మద్దతు గా కొందరు శాస్త్రవేత్తలు మేధావులు బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలకడంతో ఆందోళన ఉధృతమైంది. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా పరిగి వికారా బాద్ తాండూర్ కొడంగల్ నియోజకవర్గం అనేకమంది ఉద్యమకారులను పోలీసులు సోమవారం అర్ధరాత్రి నుంచి అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మోమిన్ పేట మండలంలో అంత్యక్రియల కోసం వెళు న్న మాజీ ఎమ్మెల్యే ను పోలీసులు అడ్డగించి అరెస్టు చేశారు దీంతో పోలీసుల పనితీరుపై మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మండిపడ్డారు తాను అంత్యక్రియల కోసం వెళుతున్నాను విఐపి లను అడ్డగించడానికి కాదని అవసరం అనుకుంటే తన వాహనంలో పోలీసులు రావాలని లేదా పోలీసు జీపులో తనను అంత్యక్రియలకు హాజరు కావడానికి తీసుకువెళ్లాలని కోరిన ప్రయోజనం లేకపోయింది. దీంతో ఆయన నిస్సహాయత వ్యక్తం చేశారు జిల్లా వ్యాప్తంగా దాదాపు 60 నుంచి 70 మంది ఉద్యమకారులను అరెస్టు చేసినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. నేవీ రాడార్ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి అనేకమంది ఉన్నతస్థాయి అధికారులు వీఐపీలు వస్తున్నారన్న సమాచారంతో ఉద్యమకారులు వారిని అడ్డగించే ప్రయత్నం చేస్తారని ఇంటెలిజెన్స్ నిఘ వర్గాల సూచన మేరకు ముందస్తు అరెస్టులు నిర్బంధాలు జరిగాయి. విఐపి లకు భద్రత దృశ్య ఎన్నెపల్లి వెంకటాపూర్ తండా మహవీర్ ఆస్పత్రి మన్నెగూడ చౌరస్తా నుంచి ఇరువైపులా రోడ్డు వెంట పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు రోడ్డుపైకి జనాలు రాకుండా భద్రత ఏర్పాట్లు చేశారు దీంతో సామాన్య ప్రజలు కొంతమేరకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముందు జాగ్రత్త చర్యగా అరెస్టు చేసిన ఉద్యమకారులను నేవీ రాడార్ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం పోలీసులు వారిని విడుదల చేశారు

### అరెస్టులు ఇళ్ల దగ్గర చేయొద్దు : దోమ మండల బిఆరెస్ నేతలు



**దోమ :** ప్రభుత్వాలు ఆయా ప్రాంతాల ప్రజలకు వ్యతిరేకంగా తీసుకునే నిర్ణయాలను వ్యతి రేకించే ప్రతిపక్ష నాయకుల అరెస్టుల విషయంలో పోలీసులు తీసుకునే నిర్ణయాలు మార్చుకోవాలి అని దోమ మండల బి ఆరెస్ నాయకులు సర్పంచుల సంగం అధ్యక్షులు రాజిరెడ్డి వైస్ ఎంపీపీ మల్లేశం పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ లు పేర్కొన్నారు. మంగళవారం నేవి రాడర్ ప్రారంభ కార్యక్రమం సందర్భంగా పోలీసులు అర్ధరాత్రి ఇళ్లకు రావడం కరెక్ట్ కాదని కె రాజిరెడ్డి అన్నారు. ప్రారంభకుల కార్యక్రమ నిరసనకు వెళ్లే వారిని గుర్తించి రోడ్ల మీద గాని కార్యక్రమ పరిసర ప్రాంతాల్లో గాని అడ్డుకోవాలి అరెస్టులు చేయాలి కానీ రాత్రిళ్ళ ఇళ్ల దగ్గరకు రావడం మానుకోవాలి అని పోలీసు అధికారులకు విన్నవించారు.

# నమస్కారం, బాగున్నారా.. నేను మీ జిల్లా కలెక్టర్..

- ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా...
- వ్యాపార పెట్టుబడి కోసం బ్యాంకు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తాం
- సమస్యలు ఉంటే నేరుగా తనను కలెక్టరేట్ లో వచ్చి కలవాలి
- నగరంలోని ఫుట్ వేర్ షాప్, ఆటో స్టాండ్ వద్ద ఆగి వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 15, (జనంసాక్షి) :**
నమస్కారం, బాగున్నారా, నేను మీ జిల్లా కలెక్టర్ ని, ఎలా నడుస్తున్నది వ్యాపారం, ఇక్కడి నుండి ఎక్కడి వరకు ఆటో నడుపుతారంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆటో డ్రైవర్ లు, ఫుట్ వేర్ యజమాని వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఖమ్మం బస్ స్టాండ్ కు ఆనుకొని షాదీఖాన వెళ్ళే రోడ్డులో ఉన్న ఫుట్ వేర్ షాప్ లోకి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా వెళ్లి వ్యాపారం ఎలా నడుస్తున్నది, రోజువారీ సంపాదన, కుటుంబ పోషణ, పిల్లల చదువు నేపథ్యం మొదలగు వివరాలను షాప్ యజమాని సయ్యద్ బిలాల్ పాషా తో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యాపార నిమిత్తం చెప్పుల స్టాక్ ఎక్కడి నుండి తెస్తారు, దానికి పెట్టుబడి ఎలా వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారాలు చేసే వారి కోసం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా, అలాగే ముద్ర పథకం ద్వారా తక్కువ వడ్డీతో పెట్టుబడి కోసం రుణాలు పొందవచ్చని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తర్వాత బస్టాండ్ సిగ్నల్ ప్రాంతం మూల మీద ఆగి ఉన్న ఆటో స్టాండ్ వద్దకు వెళ్లి ఆటో డ్రైవర్ లతో మాట్లాడారు. ఆటో డ్రైవర్ లు రోజుకు ఎంత సంపాదిస్తున్నారు, కుటుంబ పోషణకు సరిపోతున్నాయా, ఆటో సొంతందా , కిరాయికి తెచ్చుకున్నారా వంటి వివరాలు



తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గా మీరే మా వద్దకే వచ్చి మాకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం చాలా సంతోషంగా ఉందనిలి ఆటో డ్రైవర్ లు తెలిపి, ఖమ్మం నగరంలో 3 వేల వరకు ఆటోలు ఉంటాయని, ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆటో అడ్డాలు పెంచాలని , వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఖమ్మం జిల్లాలో పని చేసే మున్సిపల్ కార్మికులు, పంచాయతీ వర్కర్లకు ఇటీవల ఇన్సూరెన్స్ కల్పించామని, ఆటో డ్రైవర్ లు ప్రతి సంవత్సరం ఆర్.టి.ఓ. దగ్గర రెన్యువల్ చేసే సమయంలో కొంత మొత్తం చెల్లించడానికి ముందుకు వస్తే, ఆటో డ్రైవర్లకు కూడా ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని, దీనిపై త్వరలో జిల్లా స్థాయి ఆటోల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆటో అడ్డాల దగ్గర త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో చదువు తున్నారని తెలుపగా, గురుకులాలలో, ప్రభుత్వ బడులలో పిల్లలు ఎలా చదువుతున్నారు, టీచర్లు జవాబుదారీ తనంతో ఉన్నారా, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు హాజరవుతున్నారా వంటి వివరాలు కలెక్టర్ ఆరా తీశారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు రెగ్యులర్ గా హాజరు కావాలని, ప్రభుత్వ బడులలో ఏదైనా లోపాలు ఉంటే వెంటనే తెలియజేయాలని వాటిని సవరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పిల్లల చదువులపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుంది, ఆటో డ్రైవర్లు వెళ్లినప్పుడు అవసరమైన మందులు ఇచ్చారా వంటి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్ లకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తనను కలెక్టరేట్ కు వచ్చి కలవాలని, సమస్యల పరిష్కారానికి వీలైనంతవరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి..

- సుమారు 180 లక్షల నిధులతో 12 గదుల నిర్మాణం..
- గ్రామీణ ప్రాంత విద్యార్థినిలకు మెరుగైన సౌకర్యాల కల్పన..



**మణుగూరు ,అక్టోబర్ 15 (జనంసాక్షి):**
పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మించబోయే అదనపు గదుల నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి మంగళవారం శంకుస్థాపన చేశారు. మంత్రికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. ఆశ్రమ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం ఆర్టికల్ 275(1) నిధులనుంచి సుమారు రూ. 180 లక్షలతో 12 గదులను ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ఆశ్రమ పాఠశాలలో సుమారు 168 విద్యార్థులు చదువుతున్నారు. ఎంతోకాలం నుంచి తరగతి గదులు లేక విద్యార్థినిలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఐదు గదులు ఉండటం వల్ల అదనంగా మరో 12 గదుల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ పాటీల్, ఐటీడీఏ పీవో రాహుల్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఈఈ తానాజీ, డిడి మణమ్మ, పాఠశాల హెచ్ఎం మహాలక్ష్మి, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాలు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**నూతన పంచాయతీ, అంగన్వాడీ భవనాల ప్రారంభం**

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**బూర్గంపహాడ్ అక్టోబర్ 15 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయతీలో రూ. 20లక్షల ఎస్ఆర్జీఎస్ నిధులతో నిర్మించిన నూతన పంచాయతీ భవనం, ఐటీసీ నిధులు రూ. 12లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. పంచాయతీ భవనం ఉండటంతో ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని, ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పంచాయతీ కార్యాలయానికి వచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. శాశ్వత అంగన్వాడీ భవనం నిర్మాణంతో గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు సకల సౌకర్యాలు అందుతాయన్నారు. తొలుత మోరంపల్లి బంజర కు చేరుకున్న మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకత్వం పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అలాగే మణుగూరు క్రాస్ రోడ్ వద్ద కూడా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పినపాక, భద్రాచలం, ఇల్లెందు, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు. కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీసీసీబీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ వినయ్ కుమార్, ఎస్సైలు రాజేష్, కిన్నెర రాజశేఖర్, తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్ శర్మ, ఐసీడీఎస్. సీడీపీవో రేవతి, పంచాయతీరాజ్ డీఈ పాదెం వెంకటేశ్వర్లు, ఐటీసీ హెచ్ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్, అడ్మిన్ మేనేజర్ చెంగల్రావు, ఈవో మహేష్, పంచాయతీ కార్యదర్శి తలగాని మురళి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఇడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, కైపు శ్రీనివాస రెడ్డి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, క్రాంతి రెడ్డి, బెల్లంకొండ రామారావు, వాసుదేవరావు, చల్లా వెంకటనారాయణ, కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.





# నేటి నుండి లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

**కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,ఎస్పీ శరత్చంద్ర పవార్**

**నల్లగొండ బ్యూరో,అక్టోబర్15,(జనంసాక్షి):**
నేటి నుండి ఈ నెల19 వరకు నిర్వహించనున్న సయ్యద్ లతీప్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.నల్గొండ పట్టణంలోని సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలపై మంగళవారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షించారు.ఉర్స్ ఉత్సవాలు గతంలో కంటే ఇంకా బాగా నిర్వహించేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు,శానిటేషన్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.16న ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని,17న గంధం ఊరేగింపు ఉంటుందని చెప్పారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా, శాంతి యుతంగా ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులతో కోరారు. ఆర్డీవోడిఎస్పీ లు ఉత్సవాలను పర్యవేక్షించాలని చెప్పారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట తాగునీరు, శానిటేషన్ ను నల్గొండ మున్సిపల్ కమిషనర్,జిల్లా పంచాయతీ అధికారి మిషన్ భగీరథ ఎస్.ఈ లు ఏర్పాటు చేయాలని చెప్పారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకుగాను సంబంధిత అధికారులు అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఉర్సు ఉత్సవాలు జరిగే చోట పార్కింగ్,క్యూ లైన్ల ఏర్పాటు,బ్యారికేడింగ్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు.రాత్రి సమయంలో బందోబస్తుకు గార్డును ఏర్పాటు చేస్తామని, ట్రాఫిక్ ను నియంత్రించడం జరుగుతుందని,సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర,అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్,ఇన్చార్జి ఆర్డిఓ శ్రీదేవి,పలువురు జిల్లా అధికారులు డిఎస్పి శివరామిరెడ్డి,నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,పోలీస్, ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలి

**సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగాలి**

**రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా చూసుకోవాలి**





**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 15 ( జనంసాక్షి)**
రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన వానాకాలం పంట ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమావేశానికి ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓ లతో , పీపీసీ సెంటర్ ఇన్చార్జి లు , ట్యాబ్ ఎంట్రీ అపరేటర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తిగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే అంతవరకు పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగాలించాలన్నారు. నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకొని రైతులకు నష్ట పరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరగదన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలు 500 రూపాయలు బొనస్ చెల్లిస్తున్నందున ధాన్యం సేకరించి చే విషయంలో జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారుల పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, జిల్లా కోపరేటీవ్ అధికారి శ్రీధర్, జిల్లా సహకార ఆడిట్ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, డి సి ఎస్ ఓ వన జాత, డి ఎం సి ఎస్ జగదీష్ కుమారు వివిధ మండలాల సీఈఓ లు, ట్యాబ్ ఇంచార్జీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సన్నదొడ్డు వడ్ల ను వేరువేరుగా కొనుగోలు చేయాలి

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**నల్లగొండ బ్యూరో,అక్టోబర్15,(జనంసాక్షి):**
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నవడ్లు, దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. రైతులు సైతం సన్న వడ్లు, దొడ్డు వడ్లను వేరు వేరుగా కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని కోరారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా,తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి1నుండి చౌక ధర దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు ఇది వరకే ప్రకటించిందని, అందువల్ల సన్న వడ్లను ప్రత్యేకంగా కొనుగోలు చేస్తే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని,దీనివల్ల రైతులకు, కార్డుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రత్యేకించి రైతులకు లాభం చేకూర్చేందుకు సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను సైతం ప్రకటించినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ వానాకాలం పండించిన గ్రేడ్-ఏ ధాన్యానికి 2320-రూపాయలు,సాధారణ రకానికి 2300రూపాయలు క్వింటాలకు మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తున్నదని, సనధాన్యానికి మరో 500 రూపాయల బొనుస్ ను అదనంగా ఇస్తున్నదని తెలిపారు.అందువల్ల ఎట్టి పరిస్థితులలో దొడ్డు ధాన్యాన్ని సన్నధాన్యాన్ని మిక్స్ చేయవద్దని చెప్పారు.సనాధాన్యంలో సైతం వెరైటీ వారిగా రైస్ మిల్లులకు పంపించి సన్నబియ్యాన్ని పొందినట్లయితే సన్న బియ్యం తినే అందరికీ మేలు జరుగుతుందని అన్నారు.జిల్లాలో తిప్పర్తి ధాన్యం కొనుగోలు సెంటర్ కు ప్రత్యేక స్థానం ఉందని, గతంలో సైతం పెద్ద ఎత్తున ఇక్కడి నుండి ధాన్యం కొన్నట్టు తెలిపారు.ఈ సంవత్సరం జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నామని,గతం కంటే100 కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామం నుండి దాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,తదితరులు మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,పి ఏ సి ఎస్ చైర్మన్ సంపత్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రామి రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిసిఒ,ఇతర అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పత్తి రైతులను నిండా ముంచుతున్న నల్ల బజార్ వ్యాపారస్తులు

- సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు
- ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు రూ 7521 తో కొనుగోలు ప్రారంభించాలి
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో పత్తికి గిట్టుబాటు ధర రాక రైతులు ఆందోళన చెందుతున్నారు
- బహిరంగ మార్కెట్లో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నది
- క్వింటాల్ కు రూ 5000 మాత్రమే
- వెంటనే సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి



**మర్రిగూడ, అక్టోబర్ 15,( జనంసాక్షి)**
ప్రభుత్వం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రైతులను నిండా ముంచుతున్నారు, రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని తక్కువ ధరకు క్వింటాల్ కు 5000 రూపాయలకు మించి కొనడం లేదు, ఆరుగాలం కష్టించిన పత్తి రైతుకు దుఃఖమే మిగిలిన ఉందా? ప్రభుత్వం మద్దతు ధర రూ 7521 కల్పించి సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలను వెంటనే ప్రారంభించాలి, ప్రజా ప్రభుత్వం రైతు ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు వివరిస్తుందో అర్థం కాని ప్రశ్న, రెండు మూడు వారాల క్రితం క్వింటాల్ కు 8,250 వరకు చెల్లించిన వ్యాపారులు, ఒక్కసారిగా ధర తగ్గడం ఏంటని రైతు మదిలో మెదులుతున్న ప్రశ్న! మార్కెట్ లో పత్తి పంట అంతంత మాత్రం గానే వస్తుంది మరి ధర ఎందుకు తగ్గిస్తున్నారని ప్రశ్న? ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సిసిఐ) కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు మరింత రేటు తగ్గించే అవకాశం స్పష్టంగా కనబడుతుంది, ఈ నెల ఆఖరి నుంచి మార్కెట్లోకి పెద్ద ఎత్తున పత్తి రానుంది, ఇప్పటివరకు ప్రభుత్వం సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయలేదు వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## ఇక వారానికి 3 రోజులే ఆఫీస్..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** దేశంలోని అన్ని ప్రధాన కంపెనీలు తమ ఉద్యోగులకు కరోనా కాలంలో వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం కల్పించిన తర్వాత హైబ్రిడ్ వర్క్ విధానాన్ని పరిచయం చేసిన సంగతి తెలిసిందే. అయితే పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత ప్రధాన ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులను పూర్తి స్థాయిలో ఆఫీసులకు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పేశాయి. అయితే ప్రస్తుతం టాప్-5 ఐటీ సేవల కంపెనీల్లో ఒకటిగా ఉన్న విప్రో మాత్రం వీటికి విరుద్ధంగా తన ఉద్యోగులకు కొత్త హైబ్రిడ్ వర్క్ పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను విప్రో చీఫ్ హెచ్ఆర్ సౌరభ్ గోవిల్ పంచుకున్నారు. కొత్తగా తెస్తున్న పాలసీ ప్రకారం ఇకపై ఉద్యోగులు వారానికి మూడు రోజుల పాటు వారికి కేటాయించిన కార్యాలయం నుంచి పనిచేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ఇదే క్రమంలో ఏడాదిలో నిర్దిష్ట రోజులు మాత్రమే రిమోట్ వర్కింగ్ చేసే అవకాశం ఉంటుందని ఆయన వెల్లడించారు. వాస్తవానికి గతంలోనే టెక్ దిగ్గజం తప్పనిసరి కొత్త హైబ్రిడ్ వర్క్ పాలసీని తీసుకురానున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



**ముంబై, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే బెంచ్ మార్క్ సూచీలు లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో అమ్మకాలతో ఒత్తిడికి గురయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 600 పాయింట్లకుపైగా నష్టపోయింది. సెన్సెక్స్ ఉదయం 82,101.86 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 82,300.44 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,635.57 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరి సెషన్‌లో స్వల్పంగా కోలుకున్నాయి. చివరకు 152.93 పాయింట్ల నష్టంతో 81,820.12 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 70.60 పాయింట్లు తగ్గి.. 25,057.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,967 షేర్లు పెరగ్గా.. 1,808 షేర్లు క్షీణించాయి. నిఫ్టీలో ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, బీపీసీఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, భారత్ ఎలక్ట్రానిక్స్ టాప్ గెయినర్లు నిలిచాయి. బజాజ్ ఆటో, విప్రో, బజాజ్ ఫైనాన్స్, హిందాల్కో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ నష్టపోయాయి. మెటల్ ఇండెక్స్ 1.5 శాతం, ఆటో దాదాపు ఒక శాతం, ఫార్మా 0.5 శాతం పతనమయ్యాయి. రియల్టీ ఇండెక్స్ 2శాతం, మీడియా ఇండెక్స్ 0.7 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం వృద్ధిని నమోదు చేశాయి.




## ఐసీఐసీఐ బ్యాంక్‌లో మోసంపై సీఐడీ విచారణ

- ఖాతాదారులకు నగదు ఇచ్చివేస్తున్న బ్యాంక్



**విజయవాడ, అక్టోబర్15 (జనంసాక్షి):** బెజవాడ ఐసీఐసీఐ బ్యాంక్‌లో సీఐడీ విచారణ ముగిసింది. బ్యాంక్ మేనేజర్ నుంచి సీఐడీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. బ్యాంక్ మాజీ ఉద్యోగులు నరేష్, గోల్డ్ కౌన్సిలర్ మహేష్, నరసరావు పేట బ్రాంచ్ మాజీ ఉద్యోగి కరుణాకర్‌పై సీఐడీ కేసు నమోదు చేసింది. ఖాతాదారుల దగ్గర నుంచి వసూలు చేసిన కోట్ల రూపాయలతో ఫైనాన్స్ సంస్థ, ట్రేడింగ్ సంస్థలను ఏర్పాటు చేసి పెట్టుబడి పెట్టినట్టు సీఐడీ గుర్తించింది. గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరేశ్ ఖాతాదారులను మోసం చేశాడని బ్యాంక్ ఉన్నతాధికారులు నిర్ధారించారు. అతను పనిచేసిన కాలంలో వివిధ శాఖల్లో కలిపి మొత్తం 72 మంది ఖాతాదారుల నుంచి రూ.28 కోట్లు కాజేసినట్లు గుర్తించారు.స్కాంలో పాత్రధారులుగా ఉన్న ప్రభు శేఖర్, అజిత్ సింగ్ సహా మరికొందరి పాత్రపై సీఐడీ ఆధారాలు సేకరిస్తోంది. చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంక్ స్కాంకి బెజవాడలో లింకులపై సీఐడీ ఫోకస్ పెట్టగా.. స్కాంలో బ్యాంక్ మాజీ ఉద్యోగి నరేష్‌కు ప్రభుశేఖర్ సహకరించినట్టు గుర్తించారు. నరేష్ ఆర్థిక సాయంతో ప్రభుశేఖర్ నీరజ ఫైనాన్స్ కంపెనీ ఏర్పాటు చేసినట్టు గుర్తించారు. ఈ సంస్థ ద్వారా ఆర్థిక లావాదేవీలు భారీగా చేసినట్టు సీఐడీ అధికారులు తెలుసుకున్నారు. దీంతో పాటు అక్లాస్ అనే సంస్థకు కూడా పెట్టుబడి పెట్టినట్టు ఆధారాలు సేకరిస్తున్నారు. స్కాంలో కీలక పాత్ర పోషించిన నరసరావు పేట బ్రాంచ్ మాజీ ఉద్యోగి కరుణాకర్, స్టానికుడైన రాజేష్ వివరాలను సేకరిస్తున్నారు. ప్రభుశేఖర్‌ను వారం క్రితం ఒక కేసులో హైద్రాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించినట్టు సీఐడీ గుర్తించింది. బెజవాడలో పలువురు కస్టమర్ల నుంచి ఇదే విధంగా చేసినట్టు గుర్తించింది. ఖాతాదారుల నుంచి సీఐడీ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు ఏపీలోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ భారతీనగర్ ఐసీఐసీఐ బ్రాంచ్‌లలో మోసపోయిన ఖాతాదారులకు ఊరట లభించింది. బాధిత ఖాతాదారులకు అధికారులు నగదును వెనక్కి ఇచ్చే పక్రియను ప్రారంభించారు.

## ఐదేళ్లలో 5 లక్షల జాబ్స్ ఇస్తాం

- టాటా సన్స్ ఛైర్మన్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించటానికి ప్రభుత్వాలు ఎంత కృషిచేస్తాయో దానికి తగినట్లుగా ప్రైవేటు వ్యాపార సంస్థలు సైతం తమ వంతు పాత్ర పోషిస్తుంటాయి. ఇదే క్రమంలో దేశంలో అనేక వ్యాపారాల్లో నిమగ్నమై ఉన్న టాటా గ్రూప్ ఉపాధి అవకాశాలను కల్పించటంలోనూ ముందు వరుసలో నిలిచేందుకు సిద్ధం అవుతోంది. దీనికి సంబంధించి టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ కీలక ప్రకటన చేశారు. రానున్న 5 ఏళ్ల కాలంలో టాటా గ్రూప్ 5 లక్షల మ్యానుఫ్యాక్చరింగ్ ఉద్యోగాలను సృష్టించనుందని టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ నేడు ఇండియన్ ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ మొదటి ఎడిషన్‌లో వెల్లడించారు. తయారీ రంగం ఒకపెద్ద అవకాశంగా తాను నమ్ముతున్నట్లు చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాల సృష్టి వికసిత్ భారత్ లక్ష్యాలు సాధించటానికి కీలకమని పేర్కొన్నారు. ప్రతి నెల 10 లక్షల మంది జాబ్ మార్కెట్లోకి వస్తుండగా కోటి ఉద్యోగాల సృష్టి అవసరమన్నారు. సెమీకండక్టర్స్ లాంటి రంగంలో ఒక ప్రత్యక్ష ఉద్యోగానికి 8-10 పరోక్ష ఉపాధి అవకాశాలు పుట్టుకొస్తాయని అన్నారు. "టాటాసన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ వేతనం రూ.65.25 కోట్లు" ఈ తరుణంలో టాటా గ్రూప్ అసెంబ్లింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు సంబంధిత పరిశ్రమల్లో రానున్న5 సంవత్సరాల్లో 5 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని చంద్రశేఖరన్ ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రశేఖరన్ ప్రకారం ఉత్పాదక ఉద్యోగాలను సృష్టించడానికి కనీసం 500-1,000 ఎంఎస్ఎంఈల ఏర్పాటు కీలకంగా తెలుస్తోంది. దేశీయంగా మ్యాను ఫ్యాక్చరింగ్ పెంచటంతో దేశంలోకి దిగుమతులు తగ్గటంతో పాటు విలువైన విదేశీ కరెన్సీ సేవ్ చేసుకోవచ్చు. అలాగే ట్రేడ్ డెఫిసిట్ సైతం క్రమంగా అదుపులోకి వస్తుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. పైగా రూపాయి విలువ సైతం దీర్ఘకాలంలో పెరుగుదలను చూస్తుంది. ఏటా లక్షల సంఖ్యలో బయటకు వస్తున్న గ్రాడ్యుయేట్లకు ఉపాధి, సరైన ఉద్యోగాల కల్పన గురించి ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కూడా అతిధిగా హాజరయ్యారు. గత దశాబ్దకాలంగా ఐఐటీ, ఐఐఎం వంటి విశ్వవిద్యాలయాల సంఖ్య పెరిగిందని ఆయన అన్నారు. సామాజిక, డిజిటల్, భౌతిక మౌలిక సదుపాయాలలో పెట్టుబడి కూడా ముఖ్యమైనదని అభిప్రాయపడ్డారు. యూపీఐ సక్సెస్ చూశామని, ప్రస్తుతం దేశంలో వేగంగా మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్న క్రమంలో తయారీ రంగానికి దేశంలో పునాది వేయాల్సిన సమయం ఆసన్నమైందని కేంద్ర మంత్రి నొక్కి చెప్పారు. ఇది వేగంగా వృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థతో పాటు పెరుగుతున్న జనాభాకు ఉపాధి కల్పనకు తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹75,110 (24 క్యారెట్లు) | ₹ 68,850 (22 క్యారెట్లు) |

| చెన్నై | |
|---|---|
| ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹97,500

# జాతీయం అంతర్జాతీయం

## ఢిల్లీ-షికాగో విమానానికి బాంబు బెదిరింపు

**అత్యవసరంగా కెనడాకు మళ్లించిన సిబ్బంది**

**న్యూఢిల్లీ, అక్టోబర్15(జనంసాక్షి) :** దేశీయంగా నడిచే, విదేశాలకు వెళ్లే పలు విమానాలకు బాంబు బెదిరింపులు హెచ్చరికలు రావడం కలకలం సృష్టిస్తోంది. తాజాగా దిల్లీ నుంచి షికాగో వెళ్తున్న ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా కెనడా కు మళ్లించినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది. దిల్లీ-షికాగో మధ్య నడిచే ఎయిరిండియా విమానం ఏఐ127 మంగళవారం దిల్లీ నుంచి బయలుదేరింది. ఈ క్రమంలోనే విమానానికి భద్రతా ముప్పు పొంచి ఉందంటూ ఆన్‌లైన్‌లో ఓ పోస్టు కనిపించింది. ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని కెనడాలోని ఇకాలూట్ ఎయిర్‌పోర్టుకు మళ్లించినట్లు ఎయిరిండియా పేర్కొంది. భద్రతా నిబంధనల ప్రకారం విమానంతోపాటు ప్రయాణికులందరినీ క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని తెలిపింది. ఈ పక్రియ పూర్తయ్యే వరకు ప్రయాణికులకు సహాయం చేసేందుకు అక్కడి ఎయిర్‌పోర్టు విభాగాలన్నింటినీ అప్రమత్తం చేశామని, అనంతరం తిరిగి వారి ప్రయాణం కొనసాగుతుందని ఎయిరిండియా ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే, మంగళవారం తెల్లవారుజామున దిల్లీ నుంచి బయలుదేరిన ఈ విమానం అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 7గంటలకు షికాగో చేరుకోవాల్సి ఉంది. ఆన్‌లైన్ ట్రాకింగ్ ప్రకారం ప్రస్తుతం ఆ విమానం ఇంకా కెనడాలోని ఎయిర్‌పోర్టులోనే ఉన్నట్లు సమాచారం.

## రోడ్డున పడ్డ ఆడబిడ్డకు లూలూ చైర్మన్ అండ

- ఆర్థిక సాయం అందించి ఆదుకున్న యూసుఫ్ అలీ

**తిరువనంతపురం, అక్టోబర్15 (జనంసాక్షి) :** ఆసరా కోల్పోయి ఇద్దరు పిల్లలతో ఎటు వెళ్లాలో తెలియక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక కేరళ మహిళకు బిలియనీర్ లూలూ గ్రూప్ ఛైర్మన్ ఆపన్నహస్తం అందించారు. ఆమె అప్పుకట్టి, మరో పది లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు. ఆయనే లులు గ్రూప్ ఛైర్మన్ ఎంఏ యూసుఫ్ అలీ. ఈ వ్యాపారవేత్త చూపిన ఉదారతపై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. కేరళలోని నార్త్ పరవుర్‌కు చెందిన సంధ్య అనే మహిళ, ఆమె భర్త ఇంటి నిర్మాణం కోసం ఒక ప్రైవేటు సంస్థలో రుణం తీసుకున్నారు. 2019లో రూ.4 లక్షల అప్పు చేశారు. అయితే రెండేళ్ల తర్వాత పిల్లల్ని భార్యను వదిలేసి ఆ భర్త వెళ్లిపోయాడు. దాంతో ఆ అప్పు భారం మొత్తం ఆమెపై పడింది. వడ్డీలు పెరిగి రూ.8 లక్షలైంది. ఆ మొత్తం చెల్లించాలంటూ ఆమెకు నాలుగుసార్లు వార్నింగ్ ఇచ్చామని సదరు సంస్థ వెల్లడించింది. తర్వాత చట్టపరమైన చర్యలు ప్రారంభించింది. బతుకుదెరువు కోసం ఒక దుస్తుల దుకాణంలో పనిచేస్తోన్న ఆమె.. ఇటీవల పనిలోకి వెళ్లిన తర్వాత రుణం ఇచ్చిన సంస్థ ఆ ఇంటిని స్వాధీనం చేసుకుంది. ఆ విషయం తెలిసిన ఆమె.. తన సామాన్లు తీసుకుంటామని అభ్యర్థించినా వారు అంగీకరించలేదు. దాంతో వారు కట్టుబట్టలతో రోడ్డుపై నిలబడాల్సి వచ్చింది. ఈ వ్యవహారం స్థానికుల్లో ఆగ్రహం తెప్పించింది. ఆ వ్యవహారం అంతా మీడియాలో ప్రసారం కావడంతో విషయం యూసఫ్ అలీ దృష్టికి చేరింది. ఆయన తన సిబ్బందిని పంపి రుణం మొత్తం చెల్లించడమే కాకుండా, ఆమెకు రూ.10లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు. లులు గ్రూప్ మీడియా ప్రతినిధి ఆమెకు ఇంటి తాళం చెవి అందజేశారు. ఈ బిలియనీర్ చేసిన సహాయం ప్రతిఒక్కరినీ కదిలించింది. దీనిపై సంధ్య మీడియాతో మాట్లాడుతూ.. తన కుటుంబాన్ని దుర్భరస్థితి నుంచి బయటపడేసిన యూసఫ్ అలీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవలకాలంలో ఈ లులు ఛైర్మన్ స్టోరీలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఎప్పటికప్పుడు తన అభిమానులకు బిగ్ సర్‌ప్రైజ్‌లు ఇస్తూ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవల ఒక అభిమానికి ఖరీదైన వాచ్ ఇచ్చారు.

## నేడు ఎపి కేబినేట్ భేటీ

### పలు కీలక నిర్ణయాలపై చర్చ

**అమరావతి, అక్టోబర్15 (జనంసాక్షి) :** చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తూ వస్తుంది. ఆ క్రమంలో దీపావళి పండగ వేళ.. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుంది. అందుకోసం బుధవారం అంటే.. అక్టోబర్ 16వ తేదీ ఉదయం సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలపై చర్చించి.. ఓ నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వరదప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై నిర్ణయించే అవకాశముందని సమాచారం. అలాగే చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. ఇక 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 పోస్టుల భర్తీ ప్రతిపాదనపై ఈ కేబినెట్ భేటీలో చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ చేసేందుకు పలు ప్రతిపాదనకు రానున్నాయి. వాటిపై చర్చించి.. కేబినెట్ ఓ నిర్ణయం తీసుకోనుంది. దేవాలయాల పాలక మండలిలో 15 నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించి ఓ కీలక నిర్ణయం తీసుకోనుంది. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై ఈ సందర్భంగా చర్చించనుంది. దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి పచ్చ జెండా ఊపే అవకాశముందని తెలుస్తుంది. రాష్ట్రంలో స్వర్ణకారుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఈ క్యాబినెట్‌లో ఆమోదముద్ర పడనుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ జిఓలు ఉండే జనీతిస.జూ.జనీల.తిని వెబ్‌సైట్‌ను తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయించింది. వైసీపీ హయాంలో అప్ లోడ్ చేయకుండా మాన్యువల్‌గా జారీ చేసిన జీవోలను సైతం జీవో ఐఆర్ సైట్లో అప్ లోడ్ చేయాలని ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వైసీపీ హయాంలో రహస్యంగా ఇచ్చిన జీవోలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచేందుకు సైట్‌లో ప్రత్యేక బటన్ తీసుకు రావాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రమ జీవోలు, అడ్డగోలు నిర్ణయాలను ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇక యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ద్వారా వచ్చే కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు స్పెషల్, ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానాలు ఏర్పాటు చేసేందుకు ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనుందని తెలుస్తుంది. రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలకు సవరణలు చేయనుంది. వరదలు వచ్చిన ప్రాంతంలో తనకా... స్టాంపు డ్యూటీ మాఫీ తదితర అంశాలపై ఈ కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. నూతన ప్రభుత్వం రూపొందించిన పాలసీలపై ఈ కేబినెట్‌లో చర్చించి.. వాటికి సైతం ఆమోద ముద్ర వేసే అవకాశముందని సమాచారం.

## నటి జెత్వానీ కేసులో పోలీసుల ముందస్తు బెయిల్

- విచారణ జరిపిన కోర్టు... కేసు 23కు వాయిదా




**అమరావతి, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** ముంబై నటి జెత్వానీ కేసులో పోలీసు అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. కేసును తాజాగా సీఐడీకి అప్పగించారని , కౌంటర్లు వేసేందుకు సమయం ఇవ్వాలని కోర్టును పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యర్థించారు. కేసు డిస్పోజ్ అయ్యే వరకు పోలీస్ అధికారులకు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు అమలయ్యే విధంగా చూడాలని పిటిషనర్ల తరపున న్యాయవాదులు అభ్యర్థించారు. ఈ అంశాలను నోట్ చేసుకున్న న్యాయస్థానం.. కేసు తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేసింది. కాగా.. నటి జెత్వానీ కేసు విచారణను సీఐడీకి అప్పగిస్తూ ఇటీవల డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును విజయవాడ పోలీసులు దర్యాప్తు చేయగా... సీనియర్ పోలీసు అధికారులు నిందితులుగా ఉండటం, ముంబై లింక్‌ల నేపథ్యంలో సీఐడీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ప్రథమ నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో నిందితులుగా ఉన్న అప్పటి విజయవాడ సీపీ క్రాంతి రాణా, డీసీపీ విశాల్ గున్ని, దర్యాప్తు అధికారి సత్యనారాయణ ముందస్తు బెయిల్ కోసం హైకోర్ట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. వైసీపీ హయాంలో జెత్వానీపై కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు చేయగా.. దాని ఆధారంగానే విమానంలో వెళ్లి మరీ ఆమెను విజయవాడకు తీసుకొచ్చారు. దీంతో తప్పుడు కేసు పెట్టి, అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారని జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తనపై అన్యాయంగా కేసు పెట్టి, తల్లిదండ్రులను అరెస్టు చేశారని పోలీసులకు నటి జెత్వానీ ఫిర్యాదు చేశారు. పారిశ్రామికవేత్తపై తాను పెట్టిన కేసును వెనక్కి తీసుకునేలా చేసేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఆగమేఘాల మీద ముంబై వచ్చి తనతో పాటు తల్లిదండ్రులను అరెస్టు చేయడం కుట్రలో భాగమేనని ఆమె పేర్కొన్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులు నేతృత్వంలోనే తనను అక్రమంగా నిరబంధించారని ఆమె పేర్కొన్నారు. తన పూర్వాపరాలు, ముంబైలో తన నివాసం తదితర అంశాలపై విశాల్ గున్ని ద్వారా ఆరా తీయించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించారు. కేసు పెట్టిన విషయాన్ని తెలుసుకున్న అతడు పరారవడంతో పోలీసులు ముమ్మరంగా గాలించి గత నెలలో విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లో విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడ 4వ ఏసీఎంఎం జడ్జి ముందు పోలీసులు హాజరుపరచారు. ఇక.. ఇదే కేసులో ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీ కూడా కీలకంగా ఉన్నారని తేలింది. పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు పెట్టారు. అలాగే ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం.. ఈ ముగ్గురు ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. అధికార దుర్వినియోగ ఆరోపణలు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## జీవో నెంబర్ 24ను కొట్టేసిన ఎపి హైకోర్టు

**అమరావతి, అక్టోబర్15 (జనంసాక్షి) :** ప్రైవేట్ అన్ ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఒకటో తరగతిలో 25 శాతం విద్యార్థులకు రిజర్వేషన్ ఇవ్వాలంటూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. అమ్మఒడి ఇస్తుండటంతో ఒకటో తరగతిలో 25 శాతం వరకు పిల్లలను చేర్చుకోవాలని 2023-24 సంవత్సరంలో జీవో నెంబర్ 24ను గత ప్రభుత్వం జారీ చేసింది. 2022-23 సంవత్సరంలో ఈ ఆదేశాలపై జారీ చేసిన మెమోను కోర్టులో విద్యా సంస్థలు సవాల్ చేశాయి. కోర్టులో విచారణ జరుగుతుండగానే 2023-24 సంవత్సరంలో ఒకటో తరగతిలో 25 శాతం మంది పిల్లలను ప్రభుత్వం సూచించిన వారిని చేర్చుకోవాలని జీవో జారీ అయ్యింది. ఈ జోవోను సవాల్ చేయడంతో అప్పట్లో అడ్మిషన్లు అన్నీ తుది తీర్పుకు లోబడి ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరుగగా... జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 24ను కొట్టివేస్తూ న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చింది. ఈ జోవో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా హక్కు చట్టానికి పూర్తి భిన్నంగా ఉందని తీర్పులో పేర్కొంది. జీవో నెంబర్ 24 అన్ని చట్టాలను కూడా ఉల్లంఘించే విధంగా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే జగన్ ప్రభుత్వం అనాలోచిత చర్యలతో 15 వేల మంది విద్యార్థుల భవితవ్యం అయోమయంలో పడిందన్నారు. వీరిని కొనసాగించాలా లేదా అనే అంశంపై గందరగోళం నెలకొంది. రెండు సంవత్సరాలు చదువు చెప్పినందుకు ఫీజు ఎవరిస్తారని విద్యా సంస్థలు అడుగుతున్న పరిస్థితి.

## సంక్షిప్తంగా..

'జనంసాక్షి'కి స్పందన

### వైకుంఠధామంలో ముళ్లచెట్ల తొలగింపు



**గంభీరావుపేట(జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్మశాన వాటిక గత వారం రోజుల కిందట జనం సాక్షి వార్త పై అధికారులు స్పందించి వైకుంఠధామంలో ముళ్లపదలు చెట్లు దానికి దారి మరమ్మతులు చేపట్టారు ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. దీనితోపాటు స్మశాన వాటికకు వెళ్లే క్రమంలో చెత్త పోయకుండా చూడాలని దుర్వాసన రాకుండా దారి పొడవునా మట్టి పోయించాలని ప్రజలు కోరుకుంటున్నారు

### మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):** మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను బిజెపి నాయకులు సన్మానించారు. వినాయక చవితి, దసరా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాటు చేసి పండగలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ను అభినందిస్తూ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో శాలువా తో సత్కరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా హిందు ఉత్సవాలను ఘనంగా జరిగే విధంగా ఏర్పాటు చేశారని బిజెపి నాయకులు తెలిపారు.సీనియర్ బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్లు ఏసీఎస్ రాజు అర్వ లక్ష్మి సి.పి.ఎల్ రవీందర్ అహంకారి సుధాకర్ లింగంపేట శ్రీనివాస్ కిషోర్ సింగ్, చీటీ చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

### మంథని ఆర్డీవో సరెండర్




**కలెక్టర్ ఉత్తర్వులు**

**మంథని(జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లాలోని మంథని ఆర్డీవో హనుమా నాయక్ ను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్డీవో హనుమా నాయక్ పరిపాలనలో, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకే ఆర్డీవోను ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆర్డీఓపై గత కొన్ని నెలలుగా ఫిర్యాదులు రావడంతోనే అతన్ని ఉన్నట్టుండి సరెండర్ చేసినట్టు సమాచారం. గత 20 రోజుల క్రితం మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికర్జున స్వామిని సరెండర్ చేసిన కలెక్టర్, జిల్లాలో అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో సరెండర్ తో కలెక్టర్ మరోసారి హెచ్చరించినట్లు కనిపిస్తుంది.

### ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్

**సబ్ కలెక్టర్ కిరణ్మయి**



**పిట్లం,అక్టోబర్15,(జనంసాక్షి)** ప్రభుత్వ నిబంధనల ప్రకారమే (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)దరఖాస్తులను పరిష్కరించాలి అని సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఎల్ఆర్ఎస్ ఫీల్డ్ సర్వేను పరిశీలించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తును యూప్ ద్వారా ఏలా పరిష్కరిస్తున్నారో చూశారు.అలాగే ప్లాట్ రెగ్యులరైజేషన్ విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపివేయాలని సూచించారు.ప్రభుత్వ భూములు, శిఖం భూములు లేకుండా దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు.తహసీల్దార్ వేణుగోపాల్,మండల పంచాయతీ అధికారి యాదగిరి,అధికారులు పాల్గొన్నారు.

### జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి నివాళి

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని చేపట్టినప్పటికీ సామాన్యుడిలాగే జీవితం గడిపిన ఏపీజే అబ్దుల్ కలాం మన అందరికీ ఆదర్శనీయులని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం రోజు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులర్పిస్తూ.. పత్రికా ప్రకటన విడుదల చేశారు. అబ్దుల్ కలాం శాస్త్రవేత్తే కాకుండా గొప్ప శాంతి కాముకుడు, మానవతావాది అని ఎమ్మెల్యే కొనియాడారు. రాజ్యాంగానికి, విలువలకు కట్టుబడి పని చేసిన గొప్ప వ్యక్తి కలాం అని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం ప్రసంగాలు విన్న వారిలో స్ఫూర్తిని కలిగిస్తాయని

# హద్దుల్లేని అక్రమఫైనాన్స్

- బాధితులను అన్ని రకాలుగా దోచుకుంటూ యధేచ్ఛగా కార్యకలాపాలు
- జిల్లా వ్యాప్తంగా పోలీసులు దాడుల నిర్వహిస్తున్న కానరాని ఫలితం





**కామారెడ్డిబ్యూరో,అక్టోబర్15(జనంసాక్షి):** జిల్లాలో జరుగుతున్న అక్రమ వ్యాపారులు,అసాంఘీక కార్యక్రమాల స్థావరాలపై పోలీసులు మెరుపుదాడులు చేస్తున్న దందా మాత్రం ఆగడం లేదు.జిల్లా ఎస్పీ సింధూశర్మ ఆధ్వర్యంలో ఇటీవల అక్రమ వ్యాపారం చేస్తున్న జీరో ఫైనాన్స్‌ల పై జిల్లా వ్యాప్తంగా ఒకేసారి దాడులు నిర్వహించారు.అలాగే గుట్కాలపై ,పేకాట స్థావరాలపై, దాబాలలో మద్యం సేవిస్తున్న దాబాలపై దాడులు నిర్వహించారు.అయిన జిల్లాలో దాడులు జరిగిన తరువాత రెండు,మూడు రోజులు ఉరుకొని వారి దందాలను యథావిధిగా కొనసాగిస్తున్నారు.రాజకీయ పలుకుబడితో మామూళ్ల మత్తులో అధికారులకు ముడుపులు ముట్టజెప్పుతు,అక్రమ దందాలను కొనసాగిస్తున్నారు.దీంతో పలువురు వ్యసనాలకు బానిసై ఆర్థికంగా ఆరో గ్యంగా చితికిపోతున్నారు. గుట్కా,అమ్మకాలు నిషేదించినప్పటికి కానీ కామారెడ్డి జిల్లాలో జోరుగా గుట్కా వ్యాపారం సాగుతుంది.కర్ణాటక,మహారాష్ట్రల సరిహద్దు జిల్లా కావడంతో అక్కడి నుంచి గుట్కాను అక్రమ మార్గంగా తరలిస్తూ దందాను కొనసాగిస్తున్నారు.అలాగే వడ్డీ వ్యాపారులు ఇండ్లలోనే ఫైనాన్స్‌లు పెట్టుకొని అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా పల్లెటూరు,పట్టణం అనే తేడా లేకుండా రోజు రోజుకు అక్రమ ఫైనాన్స్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇటీవల చాలా మంది ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యతిరేఖంగా వ్యవహరిస్తూ అమయాక ప్రజలు,చెడు వ్యాపారాల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ వ్యాపారం చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.గ్రామాల్లో పలువురు అధిక వడ్డీ,చిట్టీల వ్యాపారం చేస్తూ అమాయక ప్రజలను దోచుకుంటూ కోట్లకు పడుగలేత్తుతున్నారు.ఈ ఫైనాన్స్ నిర్వహకుల చేతిలో చిక్కిన అమయాక ప్రజలు చిరు వ్యాపారులు వారికి వడ్డీలు కట్టలేక చితికిపోతున్నారు. జిల్లాలో ఎక్కువగా నెల నెల ఫైనాన్స్,వీక్లీ ఫైనాన్స్ చిట్టీల పేరుతో పలువురు ఈ అక్రమ వ్యాపారాన్ని మూడు పూవ్వులు,ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు.జిల్లాలో ఇతర వ్యాపారాలు చేసే వారు కొందరు ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు ఇతర శాఖలో పనిచేసే ఉద్యోగులు గ్రూప్‌గా కలిసి మరికొన్నిచోట్ల ఒక్కరే ఎవరితో కలవకుండా ఈ అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నారు.ఈ అక్రమ ఫైనాన్స్‌లకు తోడుగా కొన్ని మైక్రో ఫైనాన్స్‌లు సైతం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి.జిల్లాలో ప్రభుత్వ అనుమతితో కొనసాగుతున్న ఫైనాన్స్‌ల కన్నా అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహించే ఫైనాన్స్‌లే ఎక్కువగా ఉన్నాయి.ప్రజల నుంచి వస్తున్న పిర్యాదుల ఆధారంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్రమ ఫైనాన్స్‌లపై పోలీసులు ఇటీవల కొరడా ఝుళిపించారు.జిల్లాలో ముకుమ్మడిగా దాడులు చేస్తూ అక్రమ ఫైనాన్స్‌లను నడిపిస్తున్న వారి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి.

**బంగారం,ఇంటి డాక్యుమెంట్లు ఇస్తేనే..**

ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని పలువురు వడ్డీ వ్యాపారులు వారికి ఎక్కువ వడ్డీకి డబ్బులను ఇస్తున్నారు.అక్రమ ఫైనాన్స్ వ్యాపారులు ఈ డబ్బులను ఇవ్వాలంటే డబ్బులు తీసుకునేవారి ఇంటి డాక్యుమెంట్లను,బంగారు వెండి ఆభరణాలను వస్తువులను వాహనాలకు సంబంధించిన ఆర్సీలను కుదవ పెట్టుకుంటున్నారు.తీసుకున్న డబ్బులను నిర్ణీత సమయంలో చెల్లించని యెడల వడ్డీకి చక్రవడ్డీ కలిపి ఇచ్చిన డబ్బుల కంటే ఆమాయకులు,చిరువ్యాపారుల వద్ద దాదాపు 4,5 రెట్ల వరకు ఎక్కువగా డబ్బులను వసూళ్లు చేస్తున్నారు.ఒకవేళ ఇవ్వని యెడల కుదువ పెట్టుకున్న ఇండ్లను జప్తు చేసుకోవడం,వాహనాలను,వెండి,బంగారు ఆభరణాలను స్వాధీన పర్చుకోవడం లేదంటే విక్రయించడం లాంటివి చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో అక్రమ ఫైనాన్స్‌ల బారిన పడి ఆస్తులను,ఆభరణాలను,వాహనాలను కొల్పోయిన బాధితులు ఎంతో మంది ఉన్నారు.అధిక వడ్డీ చెల్లించలేక పలువురు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు జిల్లాలో చాలా ఉన్నాయి.ఈ అక్రమ ఫైనాన్స్ చేస్తున్న వారిలో చాలా వరకు సమాజంలో పేరు ఉన్న పెద్ద పెద్ద వ్యాపారులు ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం విశేషం.

**ఐపీలు పెడుతున్నారు:**

చిట్టీల వ్యాపారం చేస్తూ కొందరు చిట్టీల డబ్బులను స్వంతనికి వాడుకోవడం, ఆస్తులు, వాహనాలు కొనుగోలు చేయడం,షేర్ మార్కెట్ లలో పెట్టుబడులు పెట్టడం లాంటివి చేస్తున్నారు.దీంతో చిట్టీలు పెట్టుకున్న ఎత్తుకున్న వారికి సరైన సమయంలో చెల్లించకపోవడం చేస్తున్నారు.రావాల్సిన చిట్టి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి పెంచడం,పోలీసులను,ప్రజాప్రతినిధులను సంప్రదించడం చేస్తే ఐపీలు పెట్టడం,పారిపోవడం లాంటి సంఘటనలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల ఫైనాన్స్ పాట్నర్‌లకే సక్రమంగా ఫైనాన్స్‌కు సంబంధించి లెక్కలు చూపకుండా డబ్బులను స్వంతానికి వాడుకుంటూ పలువురు బాగస్వాములకు మోసం చేయడం గట్టిగా అడిగితే పారిపోవడం లాంటివి చేస్తున్నారు. చిరువ్యాపారులే లక్ష్యంగా పలువురు వీక్లీ ఫైనాన్స్ వ్యాపారాన్ని మొదలుపెట్టారు.చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లు,ఇతరులకు వీక్లి ఫైనాన్స్ వ్యాపారులు 10 వేలు కావాలంటే ముందుగానే అందులో 1000 నుంచి 1500 వరకు ముందుగానే పట్టుకొని మిగితా డబ్బు లను ఇస్తున్నారు. అంటే 10 వేలు తీసుకుంటే 9వేల నుంచి 8500 వరకు ఇస్తున్నారు.ఈ డబ్బులకు గాను ప్రతి రోజు వంద రూపాయల చొప్పున వంద రోజులు వసూళ్లు చేస్తారు.ఇలా దాదాపు ఒకొక్కరికి రూ.5 వేల నుంచి రూ.50 వేల వరకు ఇస్తున్నారు.ఇలా ఇచ్చిన డబ్బులను సకాలంలో చెల్లించకుంటే వడ్డీకి చక్రవడ్డీ వేస్తూ ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారు.

**అనుమతులు లేకుంటే చర్యలు తప్పవు:**

**- ఎస్పీ సింధుశర్మ**

ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ఫైనాన్స్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఒకేసారి దాడులు నిర్వహించి 23 కేసులు నమోదు చేశాం.అనుమతి లేని ఫైనాన్స్‌ల జోలికి ప్రజలు వెళ్లద్దన్నారు.అక్రమ ఫైనాన్స్‌లు,ఇండ్ల డాక్యుమెంట్లు, ఇతర వస్తువులను కుదువ పెట్టుకొని అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై నిఘా పెట్టారు.గ్రామాల్లో ఇలాంటి వారి వివరాలను తమకు తెలియజేస్తే చర్యలు తీసుకుంటాం.వివరాలు ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం.

# కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం

పాత క్షక్షలతో దాడులు ● ముగ్గురికి గాయాలు,ఒకరికి పరిస్థితి విషయం



**కామారెడ్డిబ్యూరో,అక్టోబర్15(జనంసాక్షి):** కామారెడ్డి జిల్లాలో సోమవారం అర్థరాత్రి ఓ గ్రామంలో పాత క్షక్షలో నేపథ్యంలో కత్తిపోట్ల కలలం సృష్టించింది.స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో కత్తిపోట్ల సంఘటన కలకలం రేపాయి. లింగంపల్లి గ్రామానికి చెందిన గుండెల్ని చిన్న సాయిలు కుమారులు మోహన్ అనిల్‌కు అదే గ్రామానికి చెందిన గుండెల్ని చిన్నిసాయిలు కుమారులు మోహన్,అనిల్‌కు అదే గ్రామానికి చెందిన మరోక గ్రామానికి చెందిన గుండెల్ని చిన్నసాయిలు కుమారులు మోహన్ ,అనిల్‌కు అదే గ్రామానికి చెందిన మరొక వర్గానికి చెందిన వ్యక్తితో గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల గ్రామస్తులు ఇరువర్గాలకు సర్ది చెప్పారు.అది మనుసులో పెట్టుకున్న మరోవర్గానికి చెందిన సంతోష్,ప్రదీప్,మరోక స్నేహితుడు కలిసి సాయిలు కుటుంబపై కత్తులతో దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో మోహన్ ,సాయిలు,అనిల్‌కు గాయాలయ్యాయి.ఈ ఘటనలో సాయిలు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.బాధితుల పిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పాతక్షక్షల వల్లే ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. సీఐ సంతోష్‌కుమార్,ఎస్సై పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో జరిగిన కత్తిపోట్ల ఘటనపై విచారణ జరిపారు.బాధ్యులైన వారిపై బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు

# డిసెంబర్‌నాటికి మిషన్ భగీరథ జలాలు



### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వచ్చే డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ నీటిని కామారెడ్డి మున్సిపల్, 215 ఆవాసాలకు సరఫరా చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద మిషన్ భగీరథ పనులు ఆగిపోయిన ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 195 కోట్లతో మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో రాయి ఏర్పడి పనులు ఆగిపోయాయని, బ్లాస్టింగ్ చేయవలసి ఉన్నదని, ఆర్డీఓ అనుమతి కావాలని ఇంజనీరింగ్ అధికారులు కోరగా వెంటనే అనుమతించాలని ఆర్డీఓ కు కలెక్టర్ సూచించారు. మరికొంత కల్వర్టు ల పనులు అటవీ భూముల్లో చేయవలసి ఉన్నందున జిల్లా అటవీ అధికారి అనుమతులు కావాలని తెలుపగా, అట్టి అనుమతులు ఇవ్వాలని డిఎఫ్ఒ.ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 44 వెంబడి పైప్ లైన్ వేయుటకు ఎన్.హెచ్. ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమతులు కావాలని కోరగా, వెంటనే అనుమతించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనుల్లో భాగంగా 41 కి.మీ. పైప్ లైన్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిచేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మల్లన్న గుట్ట వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. నీటి శుద్ధి విధానం, నాణ్యతలను పరిశీలించారు. ఎస్.ఈ. కే.రాజేంద్ర కుమార్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, ఈఈలు నరేష్, రమేష్, డిప్యూటీ ఈ ఈ లు నవీన, కే.ఎల్.ఎస్.ఆర్. గుత్తే దారు అర్షిద్ అలీఫ్, ఇతర ఇంజనీర్లు, పాల్గొన్నారు.

### బాకాయిలు చెల్లించనందుకు గురుకుల పాఠశాలకు తాళం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల భవనాలకు తాళాలు వేసిన యజమానులు గత 8 నెలలుగా కిరాయి చెల్లించడం లేదని భవన యజమానులు తాళలు వేసిన సంఘటన మంగళవారము వేములవాడలో చోటుచేసుకుంది. మున్సిపల్ పరిదిలోని మొదటి బైపాస్ రోడ్ లో గత ఐదు సంవత్సరాలుగా గురుకుల పాఠశాల నిర్వహిస్తున్నారు. వారికి 8 నెలల నుండి కిరాయి డబ్బులు రూ14 లక్షల 80 వేలు రాకపోవడంతో పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన బకాయిలు చెల్లించకపోవడంతో విసిగిపోయిన భవన యజమానులు ఉదయం పాఠశాలకు తాళం వేశాడు. వెంటనే ప్రిన్సిపాల్ భవన యజమానితో మాట్లాడి కిరాయి డబ్బులు త్వరగా వచ్చే



విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో, తాళం తీయడంతో విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. ఇంటి యజమానులు మాట్లాడుతూ అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో మేము పలు ఇబ్బందులు పడుతున్నామని, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అన్ని గురుకుల పాఠశాలకు తాళాలు వేయడం జరిగిందన్నారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటి యజమానికి రావలసిన డబ్బులు ప్రభుత్వ ఫైనాన్స్ విభాగం వద్ద పెండింగ్ లో ఉందని ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా డబ్బులు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

# ఎన్నికల్లో ఉచితాలపై పిటిషన్..

**ఈసీ,కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలపై అత్యున్నత న్యాయస్థానంలో ఓ పిటిషన్ దాఖలైంది. ఈ క్రమంలో కేంద్రంతో పాటు, భారత ఎన్నికల సంఘానికి సుప్రీం నోటీసులు జారీ చేసింది.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచితాల హామీలను లంచాలుగా పరిగణించాలని కోరుతూ బెంగళూరుకు చెందిన ఓ న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు ఉచిత వాగ్దానాలు చేయకుండా నిరోధించడానికి చర్యలు తీసుకునేలా పోల్ ప్యానెల్‌ను ఆదేశించాలని అందులో కోరారు. ఈ ఉచితాల కారణంగా ప్రభుత్వ ఖజానాపై అధిక భారం పడుతుందని అభ్యర్థనలో వెల్లడించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించింది. ఇదే అంశంపై పెడింగ్‌లో ఉన్న పలు కేసులతో కలిపి దీన్ని విచారించాలని సుప్రీం నిర్ణయించింది. ఈ క్రమంలోనే కేంద్రానికి, ఈసీకి నోటీసులు జారీ చేశారు.పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ హన్సారియా ఈ అంశంపై అత్యవసర విచారణ జరపాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఉచిత వాగ్దానాలు ఓటర్లపై తీవ్ర ప్రభావితం చూపడంతో పాటు ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను దెబ్బతీస్తున్నాయని న్యాయస్థానంలో పేర్కొన్నారు.

# పసిప్రాణానికి భరోసా..

### బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి ఆపన్నహస్తం

### రూ. లక్ష 42 వేలు మంజూరు చేసిన కలెక్టర్ ..చెక్కు అందజేసిన ప్రభుత్వ విప్

**రాజన్న సిరిసిల్లబ్యూరో. అక్టోబర్ 15(జనంసాక్షి)** బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న తమ కొడుకు కాపాడాలంటూ ఓ నిరుపేద నేత కార్మికుడు కలెక్టర్ కు మొరపెట్టుకున్నాడు. సిరిసిల్లలోని గణేష్ నగర్‌కు చెందిన కోడం హరికిషన్ కొడుకుకు బోన్ క్యాన్సర్‌తో బాధ పడుతున్నాడు. తమ కుమారుడిని ఆదుకోవాలని బాలుడి తండ్రి కలెక్టర్ కు విన్నవించారు. కార్మికుడి కుటుంబ పరిస్థితి చూసి చలించిపోయిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రూ.1లక్ష 42వేల ఆర్థికసహా యాన్ని చెక్కు రూ



పంలో అందించి పసిప్రాణానికి భరోసాను అందించారు. చెక్కును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబానికి అందించారు.



### ధాన్యం కొనుగోళ్లకు శ్రీకారం

**నేటి నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**పిట్లం(జనంసాక్షి):** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు అంశంపైనా మంగళవారం స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించినట్లు మండల ప్రత్యేక అధికారి వామన్ రావ్,తహసిల్దార్ వేణుగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం వానకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు,మార్కెట్ కమిటి సెక్రటరీలు,ఐకెపి అధికారులు,గిర్దవర్ శీతల్, సొసైటి సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ చైర్ పర్సన్ వార్డు సందర్శన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** 33వ వార్డును మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డిమంగళవారం పరిశీలించారు. కాలనీ వాసులు డ్రైనేజ్ సమస్య, నీటి సమస్య, ఉందని తెలియజేయడంతో, వెంటనే స్పందించి దగ్గరుండి డ్రైనేజ్ క్లీనింగ్, చెత్తను, శుభ్రం చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మున్సిపల్, ఎస్సై, పర్వేజ్, జవాన్ రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతకు శిక్షణ



**ఎస్పీ అఖిల్ మహాజన్.**

**రాజన్న సిరిసిల్లబ్యూరో. (జనంసాక్షి):** జిల్లాలో ఔత్సాహిక నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధికి అవకాశాలు కల్పించనున్నట్లు ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు.ఉచిత భోజనం, వసతితో మూడు నెలల పాటుగా సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నైపుణ్యాలు పెంపొందించి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. పదవ తరగతి సర్టిఫికేట్ తో సంబంధిత పోలీస్ స్టేషన్లో మంగళవారం నుండి 18సాయంత్రంలోగా పెరు నమోదు చేసుకోవాలని తెలిపారు.నిరుద్యోగ యువత ఈట్టి సువర్ణావకాశన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అందరికీ ఆదర్శప్రాయుడు కలాం



ఓ సందర్భంలో వైద్యులనుద్దేశిస్తూ కలాం వైద్యులు రెండు హృదయాలను కలిగి ఉండాలని, వైద్యం చేసే హృదయం తోపాటు మానవతా హృదయం కూడా ఉండాలని వైద్యులకు దిశానిర్దేశం చేసిన విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు. తమ వద్దకు వచ్చే రోగులకు ధనిక, పేద అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకమైన వైద్య సేవలు అందించటం ద్వారానే వైద్యవృత్తి ప్రతిష్ట పెరుగుతుందన్న మాటలు ఇప్పటికీ తనకు బాధ్యతను గుర్తు చేస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. తన ప్రసంగాలతో కలాం యువతను జాగృతపర్చే వారని, తమకు ఇష్టం ఉన్న రంగాలలో ఆవిష్కరణలకు పూనుకోవాలని ఆశించేవారని ఆయన తెలిపారు. రాజకీయంగా భారత దేశం అంతర్జాతీయ సంబంధాలలో మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకున్నా రన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఆయన పోషించిన పాత్ర శ్లాఘనీయమని శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

# అభివృద్ధి పేరుతో విధ్వంసమా!

**పట్టణ సభలో అధికారులను నిలదీసిన దుకాణదారులు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్రంలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయాని అభివృద్ధి చేస్తారా....లేక రహదారి విస్తరణలో భాగంగా తమ దుకాణాలు కూల్చి విధ్వంసం చేస్తారా అని దుకాణ యజమానులు అధికారులను నిలదీశారు. మంగళవారము మూలవాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం వరకు గల ప్రధాన రహదారికి ఇరుపక్కల ఉన్న 243 మంది దుకాణ,యింటి యజమానులతో ఆర్డిఓ రాజేశ్వర్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో పట్టణ సభ నిర్వహించారు. ఈ సభలో పలువురు దుకాణ యజమానులు మాట్లాడుతూ వేములవాడకు రెండు పక్కల బైపాస్ రోడ్లు ఉండగా ప్రధాన రహదారి విస్తరణ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో రెండో బైపాస్ రోడ్డు నిర్మాణం కొరకు ప్రధాన రహదారి వెంట ఉన్న దుకాణదారులు చందాలు వేసి ఆనాటి ప్రభుత్వానికి రూ 5లక్షల 50 వేలను అందజేశామని మళ్లీ ఈరోజు రహదారి విస్తరణ అంటూ మమ్ములను ఇబ్బంది చేయడం సరైనది కాదన్నారు. పట్టణంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు ఎక్కడవేసినగొంగళిఅక్కడే అన్నట్లుగా ఉన్నాయని, వాటిని పట్టించుకోకుండా ముందుగా రహదారి విస్తరణ చేయడం ఏంటని దుకాణదారులు అధికారులను ప్రశ్నించారు. రాజన్న ఆలయం నుండి బద్ది పోచమ్మ ఆలయం వరకు ఇరుపక్కల చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపార నిర్వ హిస్తున్న వాటిని తొలగించాక పోవడంతో రహదా రిపై భక్తులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ముందుగా రోడ్డుపై అక్ర మంగా వ్యాపారాలు చేస్తున్న చిరు వ్యాపారాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి మేము సహకరిస్తామని,ఆలయ అభివృద్ధి జరిగిన పిదప రహదారి విస్తరణ చేపట్టాలని కోరారు.అభివృద్ధి పనులు చేయకుండా ముందుగా రహ దారి విస్తరణ చేపడితే మేము ఇంటి,దుకాణ యజమానులకు అండగా ఉండి పోరాటంచేస్తా మన్నారు. అనంతరం ఆర్డిఓ రాజేశ్వర్ మాట్లాడు తూ పలువురు చెప్పిన సలహాలు సూచనలను నమోదు చేసుకున్నామన్నారు. బ్రిడ్జి నిర్మాణము కొరకు టెండర్ పూర్తి అయిందని త్వరలో బ్రిడ్జి నిర్మాణం పనులు మొదలవుతాయని, బద్దిపోచమ్మ ఆలయ పనులు ప్రారంభమయ్యాయని, రాజన్న ఆలయ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు.పెరుగుతున్న భక్తుల రద్దీ, పట్టణ జనాభా దృష్ట్యా రహదారి విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ రహదారి విస్తరణలో నష్టపోయిన నిర్వాసితులకు ప్రభుత్వం నుండి అన్ని రకాల సహకారాలు ఉంటాయని ప్రభుత్వం కూడా మీ సమస్యను సానుకూలంగా స్పందిస్తుందన్నారు. రహదారి విస్తరణకు మీరంతా సహకరించాలన్నారు. వైస్‌చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు,తాసిల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి,దుకాణ,ఇంటియజమానులుపాల్గొన్నారు.

# ఆట సాగేనా..?



## 'ఇంప్యాక్ట్ ప్లేయర్' నిబంధన రద్దు

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో 'ఇంప్యాక్ట్ ప్లేయర్' నిబంధన ఎంత హిట్ అయిందో చూశాం. మ్యాచ్ మధ్యలో ఎప్పుడైనా ఓ ఆటగాడి స్థానంలో మరొకరిని తీసుకునేందు కు వీలుండే ఈ నియమంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇంప్యాక్ట్ రూల్‌తో ఆల్‌రౌండర్లకు తీరని నష్టం జరుగుతుందని పలువురు క్రికెటర్లు వాపోయారు. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. తొలిసారి ప్రయోగాత్మకంగా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇంప్యాక్ట్ నియమాన్ని ప్రవేశపెట్టిన బీసీసీఐ ఇప్పుడు ఆ లీగ్‌తోనే ఈ కొత్త ఒరవడికి ఫుల్‌స్టాప్ పెట్టింది. ప్రస్తుతం జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నిబంధనను పాటించొద్దని నిర్వాహకులకు బీసీసీఐ తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాల బోర్డులకు తెలియజేసింది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ ట్రోఫీలో 2023 లో బీసీసీఐ ఇంప్యాక్ట్ నియమాన్ని తీసుకొచ్చింది. ఇంప్యాక్ట్ ప్లేయర్ నిబంధనతో బీసీసీఐ ఐపీఎల్ జోష్‌ను మరింత పెంచింది. 2023లో ఈ నియమాన్ని తీసుకొచ్చి టోర్నీకి మరింత వన్నె తెచ్చింది. అందుకని కొందరు విమర్శిస్తున్నా సరే.. ఈ నియమంపై బీసీసీఐ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాజాగా 18వ సీజన్‌కు ఇంప్యాక్ట్‌ను కొనసాగిస్తూ జనరల్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్‌లో ఇంప్యాక్ట్ రూల్‌ను యథావిధంగానే కొనసాగిస్తామని, 2027 ఎడిషన్ వరకూ ఈ నిబంధన ఐపీఎల్‌లో ఉంటుందని బీసీసీఐ వెల్లడించింది.

## బెంగళూరులో భారీ వర్షాలు..

### నేటి నుంచి ప్రారంభం కానున్న భారత్, న్యూజిలాండ్ తొలి టెస్టు



సొంతగడ్డపై తిరుగులేని భారత జట్టు మరో టెస్టు సమరానికి కాచుకొని ఉంది. ఇటీవలే బంగ్లాదేశ్ ను వైట్‌వాష్ చేసి.. 18వ సారి టెస్టు సిరీస్ పట్టేసిన టీమిండియా ఇక న్యూజిలాండ్‌తో తాడోపేడో తేల్చుకోనుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (2024-25) పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన రోహిత్ శర్మ బృందం కివీస్‌ను మూడు టెస్టుల్లో ఓడిస్తే ఫైనల్ చేరడం ఖాయం. అందుకని అక్టోబర్ 16, బుధవారం రోజు మొదలయ్యే తొలి టెస్టుకోసం భారత ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చుతున్నారు. అయితే.. బెంగళూరు వేదికగా జరగనున్న ఈ టెస్టు మ్యాచ్‌కు వాన ముప్పు పొంచి ఉంది. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య చిన్నస్వామి స్టేడియంలో మొదటి టెస్టు జరగనుంది. అయితే.. బెంగళూరులో గత రెండు మూడు రోజులుగా భారీగా వర్షం పడుతోంది. బుధవారం, గురువారం మాత్రమే కాదు ఆ తర్వాత రోజులు కూడా చినుకులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదు రోజుల్లో వాతావరణం మేఘావృతమై ఉంటుందని, వర్షం కురిసేందుకు 40 శాతం అవకాశముందని బెంగళూరు వెదర్ రిపోర్ట్‌ను వెల్లడించింది.

**ఫలితం సాధించాలంటే..?**

ఈ నేపథ్యంలో ఇరుజట్లకు కీలకమైన తొలి టెస్టు ఐదు రోజుల పాటు సాగడంపై సందేహాలు నెలకొన్నాయి. అదే జరిగితే.. కాన్పూర్ టెస్టు మాదిరిగా టీ20 తరహాలో చెలరేగి ఫలితాన్ని సాధించాల్సి ఉంటుంది. బంగ్లాపై అద్భుత విజయంతో జోష్ మీదున్న భారత్‌కు.. శ్రీలంక పర్యటనలో క్లీన్ స్వీప్ అయిన న్యూజిలాండ్ గట్టి పోటీ ఇవ్వాలనుకుంటోంది. కానీ, ఆ జట్టు మాజీ సారథి కేన్ విలియమ్సన్ తొలి టెస్టుకు దూరం కానున్నాడు. యువ పేసర్ బేన్ సియర్స్ కూడా గాయంతో డగౌట్‌కే పరిమితం కానున్నాడు. దాంతో.. స్వదేశంలో ఎంతటి ప్రత్యర్థినైనా చిత్తుగా ఓడించే టీమిండియాకు కివీస్ సైన్యం ఏ మేరకు సవాల్ విసురుతుందో చూడాలి.



## న్యూజిలాండ్‌కు భారీ షాక్

ఇటీవల శ్రీలంక పర్యటనలో టెస్టు సిరీస్ కోల్పోయి పరాభవా న్ని మూటగట్టుకున్న కివీస్.. భారత్‌తో మూడు టెస్టుల సిరీస్‌కు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో టీమిండియా గట్టి పోటీ ఇవ్వాలను కుంటున్న న్యూజిలాండ్‌కు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ గాయం కారణంగా మొదటి టెస్టు ఆడటం లేదు. తాజాగా పేసర్ బెన్ సియర్స్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. మోకాలి గాయం కారణంగా అతడు సిరీస్ కు దూరమవుతున్నట్లు న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. సియర్స్ స్థానంలో జాకబ్ డఫీని జట్టులోకి తీసుకున్నారు. అక్టోబర్ 16న బెంగళూరు వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభంకానుంది. అయితే, ఈ మ్యాచ్కు వర్షం ముప్పు పొంచి ఉంది. శ్రీలంకతో టెస్టు సిరీస్ సమయం లోనే బెన్ సియర్స్ మోకాలి నొప్పితో బాధపడ్డాడు. భారత్‌తో సిరీస్ నాటికి కోలుకుంటాడని భావించి అతడిని ఎంపిక చేశారు. గత వారం న్యూజిలాండ్ టీమ్ భారత్ రాగా.. సియర్స్ స్వదేశంలోనే ఉండి పోయాడు. స్కానింగ్ గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తేలడంతో వైద్యులు అతడికి విశ్రాంతి ఇవ్వాలని సూచించారు. దీంతో సియర్స్‌ని పక్కన పెట్టి జాకబ్ డఫీని తీసుకున్నారు. 30 ఏళ్ల జాకబ్ ఇప్పటివరకు 6 వన్డేలు, 14 టీ20లు ఆడాడు.

**భారత్‌తో మూడు టెస్టుల సిరీస్‌కు కివీస్ జట్టు:**

టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్ (వికెట్ కీపర్), మైఖేల్ బ్రాస్వెల్ (తొలి టెస్టుకు మాత్రమే), మార్క్ చాప్మన్, డెవాన్ కాన్వే, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఓ రూర్క్, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్, జాకబ్ డఫీ. ఇష్ సోధి (రెండు, మూడు టెస్టులకు మాత్రమే), టిమ్ సౌథీ, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.



## భారత సంతతిగా గర్విస్తున్నా : రచిన్ రవీంద్ర



**బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా భారత్-న్యూజిలాండ్ల మధ్య బుధవారం తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో భారత సంతతికి చెందిన కివీస్ స్టార్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర తన కుటుంబానికి బెంగళూరుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. 'భారతదేశంలో టెస్ట్ క్రికెట్ ఆడటం నాకు చాలా ప్రత్యేకంగా అనిపిస్తుంది. ఇక్కడ ఐదు రోజులు ఉంటాం. ఇక్కడి ఆచారాలు, అలవాట్లు అన్నీ తెలుసు. కుటుంబ అనుబంధం కారణంగా ఇది నాకు మరింత ముఖ్యమైనదని భావిస్తున్నా. మా నాన్న రవి కృష్ణమూర్తి.. నా ఆట చూడటానికి వెల్లింగ్టన్ నుంచి వస్తాడు. ఆ క్షణాలను తలుచుకుంటేనే కొత్తగా అనిపిస్తుంది. నేను పుట్టి పెరిగిందంతా వెల్లింగ్టన్లోనే. అన్నివిధాలుగా నేను న్యూజిలాండ్కి చెందిన వ్యక్తిని. కానీ భారతీయ సంతతికి చెందినవాడిగా ఎంతో గర్వపడుతున్నాను. నా కుటుంబంలో చాలామంది ఇప్పటికీ ఇక్కడ ఉన్నారు. ఇక్కడ ఆడటం ప్రత్యేకమైన విషయం. అయితే నేను బెంగళూరులో ఆడటం ఇదేమీ మొదటిసారి కాదు. గతేడాది వన్డే ప్రపంచకప్లో పాకిస్దాన్పై సెంచరీ.. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) తరపున ప్రాతినిధ్యం వహించడం.. ఈ రెండూ నాకు చక్కటి అనుభవాలు, జ్ఞాపకాలు' అంటూ చెప్పుకొచ్చాడు రచిన్. ఇదిలాఉండగా, భారత్-న్యూజిలాండ్ మధ్య జరగనున్న తొలి టెస్ట్కు వర్షం ముప్పు పొంచి ఉందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం ఉదయం నుంచి బెంగళూరులో భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఉదయం 11:15 గంటలకు జరగాల్సిన భారత జట్టు ప్రాక్టీస్ సెషన్ రద్దయిన విషయం తెలిసిందే.**

## టీమ్ ఇండియానే గెలుస్తుంది: బ్రాడ్ హాగ్



**బెంగళూరు వేదికగా బుధవారం నుంచి భారత్-న్యూజిలాండ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ మాట్లాడుతూ.. కివీస్‌తో జరగనున్న మూడు టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియానే విజయం సాధిస్తుందన్నాడు. 'ఇటీవలే శ్రీలంక స్పిన్నర్లను ఎదుర్కొలేక న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ కోల్పోయింది. భారత్‌తో జరగనున్న సిరీస్‌లో ఆ లోపాలను సరిదిద్దుకుంటారనుకోవడం లేదు. దీంతో భారత్ టెస్టు సిరీస్‌ని సులువుగా చేజిక్కించుకోనుంది. విలియం ఓరూర్కే.. న్యూజిలాండ్ పేసర్. వెంటనే వెంటనే బంతులు విసురుతాడు కానీ ఒక పేస్‌తో బౌలింగ్ చేయడానికి ప్రయత్నించడు. భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో టీ20ల్లో, భారత్ అద్భుత ప్రదర్శనను కనబరుస్తోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టుని ముందుండి నడిపిస్తున్నాడు" అని బ్రాడ్ హాగ్ పేర్కొన్నాడు. అయితే భారత్‌లో న్యూజిలాండ్‌కు ఓ చెత్త రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన 36 టెస్టు మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలు మాత్రమే కివీస్ నమోదు చేసింది.**



## సిల్వర్ మెడల్ గెలిచిన సోనమ్ మస్కర్

10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఈవెంట్.. న్యూఢిల్లీ: ప్రపంచ షూటింగ్ వరల్డ్‌కప్‌లో ఇండియాకు పతకం వచ్చింది. షూటర్ సోనమ్ ఉత్తమ్ మస్కర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో 252.9 పాయింట్ల స్కోర్‌తో సిల్వర్ మెడల్ గెలిచింది. చైనాకు చెందిన షూటర్ యుటింగ్ హువాంగ్ స్వర్ణ పతకం, ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్ కాంస్య పతకాలు గెలిచారు. 167.7 పాయింట్లతో తిలోత్తమ సేన్ ఆరవ స్థానంలో నిలిచింది.

## రోహిత్ కావాలంటే

### ఏ జట్టైనా కోట్లు ఖర్చు పెట్టాల్సిందే : అశ్విన్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రాబోయే ఐపీఎల్‌లో 2025 ఏ జట్టు తరఫున ఆడతాడనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. వచ్చే ఏడాది ఐపీఎల్ మెగా వేలం జరగబోతోంది. ఈ మెగా వేలానికి ముందు ఒక్కో జట్టు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి బీసీసీఐ అనుమతించింది. దీంతో ఏయే జట్లు ఎవరెవరిని రిటైన్ చేసుకుంటాయి? ఎవరిని వదులుకుంటాయి? అనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా రోహిత్ శర్మను ముంబై జట్టు రిటైన్ చేసుకోకపోవచ్చనే వార్తలు ఎక్కువగా వస్తున్నాయి. హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా చేసినప్పటి నుంచి ముంబై మేనేజ్‌మెంట్‌తో రోహిత్‌కు గ్యాప్ వచ్చిందని సమాచారం.

దాదాపు 13 ఏళ్లుగా ముంబై ఇండియన్స్‌తో ఉన్న అనుబంధానికి ఫుల్‌స్టాప్ పెట్టి వేరే ఫ్రాంఛైజీలో చేరాలని రోహిత్ భావిస్తున్నట్టు సమాచారం. రోహిత్ కనుక వేలానికి అందుబాటులో ఉంటే చాలా ఫ్రాంఛైజీలు అతడిపై ఆసక్తి ప్రదర్శిస్తాయి. ప్రస్తుతానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ రోహిత్ శర్మను తీసుకునేందుకు ఆసక్తిగా ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ స్పిన్నర్ అశ్విన్ ఓ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడుతూ ఐపీఎల్‌లో రోహిత్‌ను, కోహ్లిని ఒకే జట్టులో చూసే అవకాశముందా- అనే ప్రశ్నకు అశ్విన్ ఆసక్తికర సమాధానం చెప్పాడు.

'రోహిత్‌ను దక్కించుకోవాలంటే ఆర్సీబీ టీమ్ కనీసం రూ.20 కోట్లను పక్కన పెట్టుకోవాల్సిందే. అంతకంటే తక్కువ ధరకు రోహిత్‌ను దక్కించుకోవడం అసాధ్యం' అని అశ్విన్ అన్నారు. ఇక, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ కూడా ఆర్సీబీ తరఫున వచ్చే సీజన్‌లో ఆడతాడని వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలపై రాహుల్ గతంలో స్పందిస్తూ.. 'అదే జరుగుతుందని ఆశిద్దాం' అంటూ కామెంట్స్ చేశాడు. ఏదేమైనా వచ్చే సీజన్ నుంచి ఐపీఎల్‌లో భారీ మార్పులు చోటు చేసుకోబోతున్నాయి.

## నీ గుండు భలే ఉంది..



: క్రికెట్ మైదానంలో బ్యాటర్ల మెరుపులు.. బౌలర్ల వికెట్ల వేట.. ఫీల్డింగ్ విన్యాసాలు అభిమానులను అలరిస్తాయి. అప్పుడప్పుడు ఫన్నీ సంఘటనలు కూడా జరుగుతుంటా యి. తాజాగా పాకిస్థాన్, ఇంగ్లండ్ జట్ల మధ్య ముల్తాన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో అలాంటి ఓ సరదా సన్నివేశం చోటు చేసుకుంది. ఇంగ్లండ్ మాజీ సారథి జో రూట్ బంతికి మెరుపు తేవడం కోసం సరికొత్తగా ప్రయత్నించాడు నున్నటి అరగుండుతో ఉండే స్పిన్నర్ జాక్ లీచ్ తలపై బంతిని రుద్దాడు. అరేయ్.. నీ గుండు భలే ఉంది. అలాగే ఉండు బంతిని కాస్త మెరుపు తెద్దాం అన్నట్టు రూట్ అతడి గుండు మీద బంతిని కాసేపు రుద్దాడు. రూట్ అలా బంతికి నునుపు తెచ్చేందుకు ప్రయత్నించిన దృశ్యాలు కెమెరాలో రికార్డయ్యాయి. దాంతో, క్షణాల్లోనే ఆ వీడియో వైరల్ అయింది.



## ఇదేం సంస్కృతి బండి జీ..!

### రాజ్‌నాథ్‌సింగ్ కాళ్లకు వంగి దండం పెట్టిన మంత్రి సంజయ్

### గతంలో కూడా వివాదస్పమైన బండి తీరు

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 15 (జనం సాక్షి) :**

కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమైతే గడీల పాలన అంటివి. గాంధీ కుటుంబం అధికారంలోకి వస్తే.. కుటుంబ పాలన అంటివి. బిజెపి అగ్ర నేతలు తెలంగాణ కు వస్తే.. ఒకసారి చెప్పులెత్తి రెండోసారి కాళ్లకు వంగి దండం పెడితివి. ఇదేం సంస్కృతి బండి అంటూ జనం చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేవీ రాడార్ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడానికి వస్తున్న నేపథ్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎయిర్ పోర్టులో స్వాగతం పలకడానికి వెళ్లారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజునాథ్ సింగ్ విమానం దిగగానే స్వాగతం పలుకుతూ ఆయన కాళ్లకు వంగి దండం పెట్టడం చర్చనీయంగా మారింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు వేదికపై ఆయనకు చెప్పులు అందిస్తున్న వీడియో అప్పట్లో ప్రసారం మాధ్యమాల్లో తెగ వైరల్ అయింది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రావడం మర్యాదపూర్వకంగా ఆయన కాళ్లకు వంగి దండం పెట్టడం చర్చనీయాంశంగా మారింది. అప్పట్లో బండి సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్రం బీజేపీ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ఇప్పుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హోదాలో ఉండి దండం పెట్టడం హాట్‌హాట్ టాపిక్‌గా మారింది. పదవుల కోసం దిగజారుడా.. లేక బాంచన్ దొర అనడమా..? అయినా అందరికీ నీతులు చెప్పే బండి సంజయ్ జీ.. ఇదేం సంస్కృతిని అందరూ చర్చించుకోవడం కోసం మెరుపు.

## అపోహలు నమ్మొద్దు...

### నేవి రాక వల్ల అటవీ సంపదకు సురక్ష : చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (జనం సాక్షి):**

నేవి రాడార్ స్టేషన్ శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ కు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా కొంత మంది దామగుండం అడవిలో పన్నెండు లక్షల చెట్లు కొట్టేస్తారు అని అబద్ధాలు ప్రచారం చేస్తు న్నారని విమర్శించారు. అసలు దామగుండం అడవిలో ఉన్నవే దాదాపు 2 లక్షల చెట్లు. నాకు ఉన్న అధికారిక సమాచా రం ప్రకారం అక్కడ కేవలం 800-900 చెట్లు మాత్రమే ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా కొట్టేస్తారని అన్నారు, అఫారెస్టేషన్ కింద వేలు, లక్షల్లో చెట్లు తిరిగి నాటుతారు. అడవిని రియల్ ఎస్టేట్ ఆక్రమణల నుండి, అక్రమ వేటగాళ్ల నుండి, దొంగతనంగా అటవీ సంపదను కొల్లగొట్టేటోల్ల నుండి ఈ నావల్ ప్రాజెక్టే కాపాడుతుందని అన్నారు. అడవి మరింత పచ్చగా మారుతుంది. వన్య ప్రాణులకు కూడా రక్షణ దొరుకుతుందని అన్నారు. ఇక రాడార్ వల్ల మనుషుల ఆరోగ్యం పాడైతది అని మాట్లాడే వాళ్ళు అజ్ఞానుల మనం వాడే సెల్ ఫోన్ కంటే తక్కువ రేడియేషన్ తో పని చేస్తుందన్నారు. దేశ పరిరక్షణలో భాగంగా నేవీ వాళ్ళు మన ప్రాంతాన్ని అనువైనదిగా 2007-2008 నుండి సర్వే చేసి, 2011-2013 ప్రాంతంలో ఫారెస్ట్ క్లియరెన్స్ తెచ్చుకొని, 2017లో రాష్ట్ర ప్రభుత్వం కూడా పని చేసుకో వచ్చు అని నేవీకి అనుమతి ఇచ్చి ఇప్పుడు శంఖుస్థాపనకు సిద్ధమయ్యారు. ప్రభుత్వాలు మారినా, పార్టీలు ఏవైనా మన దేశ రక్షణకు సంభందించిన నిర్ణయాలు కొనసాగుతాయన్నారు. వేరే దేశాల భావజాలంలో బతికే వాళ్ళ మాటలు విని, వాళ్ళకు వంత పాడుతున్న టి.ఆర్.ఎస్. లాంటి పార్టీల మాటలు విని మోసపోవద్దు. వాళ్ళను ఎప్పుడూ నమ్మవద్దు. మన ప్రభుత్వం మీద, మన ప్రధాని మోడీ మీద నమ్మకంతో మనం ఈ ప్రాజెక్టును స్వాగతించాలని కోరారు

## నేవీ రాడార్‌తో ప్రకృతికి ముప్పు

- తాండూరు లో నల్ల బడ్జీల నిరసన
- సముద్రాల తీరాలను ఎంచుకోవాలి
- ప్రజాభిప్రాయం ఎందుకు సేకరించలేదు
- నేవీ రాడార్ వద్దే వద్దు
- బిఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు



**తాండూరు ఆక్టోబర్ 15 (జనంసాక్షి) :** ప్రకృతి అందాలకు నిలయం అయిన దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ప్రకృతికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని బిఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు అన్నారు. దామగుండం అడవిలో ఎన్నో ఔషధ మొక్కలు, అరుదైన పక్షులు, అనేక జంతు జాతులు ఉన్న ఈ ప్రాంతంలో ప్రజలందరూ ప్రశాంతంగా జీవిస్తున్నారు. అలాంటి అడవిలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేస్తే దాని నుంచి వచ్చే రేడియేషన్ ప్రభావం వల్ల ప్రజలతో పాటు పక్షులు, జంతు జీవులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. 12 లక్షలకు పైగా చెట్లు నరికి వేయాలన్న ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దామగుండంపై పునరా లోచన చేసిరాడార్ స్టేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాను, సాయి,నరేష్, రమేష్, అరవింద్ కుమార్, వినయ, విజయ్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయండి


### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్పల్లి అక్టోబర్ 15(జనంసాక్షి):**

కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం జోనల్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి విన్నవించారు. పార్కులు, గ్రేవియార్డ్, కమ్యూనిటీ హాల్స్ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అవసరమైతే వాటికోసం ప్రత్యేక నిధులు కేటాయించి పనులను ప్రారంభించాలన్నారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ అపూర్వ చాహన్ వీలైనంత త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఇ గోవర్ధన్ ఎస్ ఈ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణలో అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి అక్టోబర్ 15 (జనంసాక్షి):**

షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం చేసిన భూ సేకరణలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని మంగళవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ యం.జి. గోపాల్‌కి ఫిర్యాదు చేశారు. సిద్దాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 252 (122-00 ఎకరాల),278 (ఎకరాలు.66-29), మరియు సర్వే నెంబర్ 361 (ఎకరాలు.14-05 గుంటలు)లలో దాదాపు 230 ఎకరాల 10 గుంటల భూమిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేయుటకు గత ప్రభుత్వంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే మొత్తం సేకరించిన భూమిలో దాదాపు 140 ఎకరాల భూమి అసైన్ భూమి, మిగతాది భూమి ప్రభుత్వం. 2021 సంవత్సరం జనవరి 8 తేదీ నాడు దినపత్రికలలో భూమి సేకరణకు సంబంధించి ఫాం-సి నోటిఫి కేషన్‌ను జారీ చేసి దాదాపు 250 మంది రైతులను నుంచి 240 ఎకరాల 16 గుంటల భూమిని సేకరణ చేసినట్లు ప్రకటించి భూమి పరిహారం డబ్బులను వారి ఖాతాలకు జామచేయటం జరిగింది. అయితే సిద్ధాపూర్ గ్రామానికి చెందిన అసైన్డ్ పట్టాదారులు, ఖాస్తుదారు రైతులు భూసేకరణలో జరిగిన అక్రమణాలు ఎమ్మెల్యే దృష్టికి తెస్తూ....దాదాపు 80 మంది వ్యక్తులు భూ రికార్డులలో వారి పేరు నమోదు కాకున్నా పరిహారాన్ని పొందారు. అలాగే కొంత మంది వ్యక్తులు రెవెన్యూ రికార్డులలో వారి పేరుపై నమోదైన విస్తీర్ణం కన్నా అధిక పరిహారం పొందారు అని తెలిపారు. ఇట్టి విషయంపై లోతైన దర్యాప్తు చేసి భూసేకరణలో అక్రమణాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజిలెన్స్ కమిషనర్ ఆధారంతో సహా లేఖను సమర్పించారు..

# ప్రజావాణికి తరలొచ్చిన వీఆర్‌ఏలు




- 906 దరఖాస్తులు అందజేత
- అర్జీదారుల సమస్యల పరిష్కారం కోసం చిన్నారెడ్డి, దివ్య ప్రత్యేక చొరవ

**హైదరాబాద్, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవంలో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీ ఎత్తున విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ (వీఆర్‌ఏ)లు తరలివచ్చారు. 61 సంవత్సరాలు పైబడిన 3,797 మంది విఆర్‌ఏ వారసులకు కారుణ్య నియామకం కోసం జారీ చేసిన జీవో నంబర్లు 81, 85 లను వెంటనే అమలు చేయాలని వీఆర్‌ఏ లు ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ మోడల్ అధికారి దివ్య లను కోరారు. విఆర్‌ఏల సమస్యలను చిన్నారెడ్డి దివ్య సానుకో ఓపికగా విని సానుకూలంగా స్పందించారు ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు సబ్ కమిటీ దృష్టికి తీసుకెళ్తామని, సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని వారు హామీనిచ్చారు. కాగా యూరోపియన్ దేశాల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని బంజారాహిల్స్ కు చెందిన ఓ కన్సల్టెన్సీ తమను తమ వద్ద నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి ముఖం చాటేసిందని బాధితులు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తక్షణం స్పందించిన చిన్నారెడ్డి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ కు ప్రత్యేకంగా లేఖ రాసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 906 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖ కు సంబంధించి 306, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 138, విద్యుత్ శాఖ కు సంబంధించి 138, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 134, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించి 130, ఇతర శాఖలకు సంబంధించి 192 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# అబ్జర్వేషన్ హోమ్‌ను తీర్చిదిద్దుతాం

- పిల్లలకు శిక్షణ ఇప్పిస్తాం: సీతక్క



**హైదరాబాద్, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** సైదాబాద్ లోని స్పెషల్ అబ్జర్వేషన్ హోమ్‌ను మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇక్కడ 72 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ బాల నేరస్తులుగా వచ్చినవారిలో పరివర్తన తీసుకొస్తున్నామన్నారు. ఇది శిక్ష కాలం కాదు శిక్షణ కాలమని ఆమె వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వ అబ్జర్వేషన్ ఉన్నంతవరకు వాళ్ళలో మంచి పరివర్తన రావాలని, వాళ్లకి కావాల్సిన ఎడ్యుకేషన్, వృత్తిపరమైన కోర్సులను నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. విలు విద్యలో నేషనల్ గేమ్స్ వరకు రాణిస్తున్నారని, ఇంకా అవకాశాలు కల్పించి యోగ్యులుగా తీర్చిదిద్దుతామన్నారు.

**కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వార్నింగ్..**

తెలిసి తెలియని వయసులో తప్పులు చేసి ఉంటారని, వాళ్ల పరివర్తన తెచ్చేందుకు మహిళ సంక్షేమ శాఖ నుంచి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇక్కడ అవసరాలను సమీక్షించుకొని విద్యార్థుల కోరిన అన్ని వసతులను కల్పిస్తామని, తొందరలో వారిని సత్ప్రవర్తన తీసుకొచ్చి ఇంటికి పంపిస్తామన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రి అనే భరోసా ఇస్తామని, వారి టాలెంట్ను బయటికి తీసుకొచ్చి ట్రైనింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు చక్కగా ఉండేలా తీర్చిదిద్దామని మంత్రి సీతక్క అన్నారు.



# అంతరిక్షంలో అద్భుతాల సృష్టికర్త అబ్దుల్ కలామ్

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** భారత క్షిపణి శాస్త్రవేత్తగా దేశ చరిత్రను అగ్రభాగాన నిలిపిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ అంతరిక్షంలో అద్భుతాల సృష్టికర్త అబ్దుల్ కలామ్ అని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిగర్వి, నిరాడంబరుడు అబ్దుల్ కలాం అని, రాష్ట్రపతి వంటి అత్యున్నత హోదాలో ఉన్నప్పటికీ అతి సాధారణ జీవితాన్ని గడిపిన గొప్ప మానవతా వాదియని గుర్తు చేశారు. నిరు పేద కుటుంబంలో పుట్టి న్యూస్ పేపర్లు అమ్ముకుంటూ ఎదిగిన ఆయన జీవితం ఆదర్శప్రాయుడని అన్నారు శాస్త్రవేత్త స్థాయికి చేరుకోవడానికి ఆయన పడ్డ శ్రమ అనితర సాధ్యం అన్నారు కలామ్ ఆశయాలు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, మున్సిపల్ కోఆప్టెడ్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్, నాయకులు జోహెబ్ హుస్సేన్, సబ్బిరెడ్డి యుగంధర్ రెడ్డి, సూర్యవంశపు గిరి, సయ్యద్ జమేల్, పాషా, ఆరీఫ్, సునీల్ వాల్మీకి, మహేశ్వర్ రెడ్డి, జె.శ్రీనివాసులు, బెంగాలీ రఘు, అయ్యుబ్, బలీద్ పల్లి అంజి, తోటశ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి కలిసిన నర్సాపూర్ ఎమ్మెల్యే

**మెదక్ బ్యూరో, అక్టోబర్ 15 (జనం సాక్షి) :** విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రిని కేసీఆర్ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఎర్రవల్లిలోని కెసిఆర్ నివాసంలో కలిసి మొక్కను అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్, బారాస రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి యువ నాయకులు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూలురుపాడులో చిరుత సంచారం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ చిరుతపులి కలకలం సృష్టిస్తోంది. జూలురుపాడు మండల పరిధిలోని సూరారం గ్రామ శివారులో చిరుత సంచారం చేస్తోందని రైతులు తెలిపారు. ఓ రైతు మిర్చి పంట వద్ద కుక్కను కాపలా ఉంచాడు. ఆ కుక్కపై చిరుత దాడి చేసి చంపింది. అనంతరం కుక్కను సమీప అడవుల్లోకి లాక్కెల్లింది చిరుత. చిరుత సంచారాన్ని రైతులు అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్ఆర్‌వో ప్రసాద రావు తన సిబ్బందితో చిరుత సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చిరుత పాదముద్రలను గుర్తించారు. చిరుత సంచారం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా?

- క్యాట్‌ను ఆశ్రయించిన ఐఎఎస్‌లకు ప్రశ్న

**న్యూఢిల్లీ, అక్టోబర్15 (జనంసాక్షి) :** ఎపిలో ప్రజలకు సేవ చేసేందుకు ఉన్న ఇబ్బంది ఏమిటని ఐఎఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించినట్లు సమాచారం. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లో నే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.

# డిఎస్సీకి ఎంపికైన వారికి నిరీక్షణ

- పోస్టింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ వాయిదా



**హైదరాబాద్, అక్టోబర్15 (జనంసాక్షి) :** తెలంగాణ డీఎస్సీ 2024 లో ఎంపికై ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్న నిరుద్యోగ యువతకు కొంత నిరీక్షణ తప్పేలా లేదు. ఉపాధ్యాయ పోస్టింగ్ కేటాయించేందుకు నిర్వహించే కౌన్సెలింగ్ వాయిదా పడింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాల్సిన కౌన్సెలింగ్ కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని విద్యాశాఖ తెలిపింది. ఈ మధ్య విడుల చేసిన డీఎస్సీ-2024 ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించిన వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. ఈ పత్రాలు తీసుకున్న 10,006 మందికి మంగళవారం నుంచి పోస్టింగ్ అలాట్ చేయాల్సి ఉంది. అయితే ఈ పక్రియను వాయిదా వేస్తున్నట్టు విద్యాశాఖ వెల్లడించింది. డీఈవో ఆఫీస్‌లకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా సమాచారం ఇచ్చారు. కొత్త తేదీలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. జిల్లాలకు సంబంధించిన డాటా ఇంకా పూర్తిస్థాయిలో రాకపోవడంతో ప్రస్తుతానికి కౌన్సెలింగ్ వాయిదా వేసినట్టు అధికారులు తెలిపారు. డాటా వచ్చిన వెంటనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్నారు. ఒకట్రెండు రోజుల్లోనే ప్రకటన ఉంటుందని అంటున్నారు. జిల్లాలో కౌన్సిలింగ్ నిర్వహించాలి అంటే వివిధ జిల్లాలో ఉన్న వేకెన్సీలు, స్కూళ్ల డాటా లేటెస్ట్ ఉండాలి. దాన్ని ఇంటిగ్రేట్ చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ పక్రియ పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ డాటా లేకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తే గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.

## దొంగతనం కేసులోరెండు సంవత్సరాల జైలుశిక్ష

**బెల్లంపల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 15 2022 రోజున రాత్రి గడ్డం మార్కండేయ ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డ దొంగకు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ దేవయ్య తెలిపారు. బెల్లంపల్లి పట్టణం ఇందిరమ్మ కాలని , పాలిటెక్నిక్ కాలేజీ దగ్గర లోని గడ్డం మార్కండేయ తన ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లగా గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగల గొట్టి బీరువా లో ఉన్న వెండి సామాగ్రి, 1 గ్రామ్ గోల్డ్ సుమారు విలువ 235000 రూపాయలు గల వాటిని ఎత్తుకొని పోయినారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి రాజు కేస్ నమోదు చేసి సమగ్ర విచారణ జరిపగా, నేరస్తుడు అయిన సయ్యద్ సికిందర్ అలి నివాసం కాగజ్ నగర్ అతని పై ఎస్సై సంతోష్ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. ఇట్టి కేసులో ప్రస్తుత వన్ టౌన్ సీఐ దేవయ్య, కోర్టు కానిస్టేబుల్ కే సురేష్ ఆరుగురు సాక్షులను అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్ కుమార్, ఆరుగురు ప్రధాన సాక్షుల తరుపున వాదించగా బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్ట్ మేజిస్ట్రేట్ ముకేశ్ సాక్షులని విచారించి, నిందుతునిపై నేరము రుజువు కావడం తో నిందుతుడు సయ్యద్ సికిందర్ అలికి రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష విధించారని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ దేవయ్య తెలిపారు.

# గందరగోళంగా ఉపాధ్యాయ కౌన్సిలింగ్ నియామక ప్రక్రియ

- మొదట కౌన్సిలింగ్ వాయిదా వేసిన అధికారులు
- మళ్లీ కొన్ని గంటల తర్వాత కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం
- ఉదయం 10 గంటలకు కావాల్సిన ప్రక్రియ సాయంత్రం 4 గంటలకు ప్రారంభం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** ఉపాధ్యాయ నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభంలోనే గందరగోళంగా తయారయింది. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ ఎట్టకేలకు సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైంది. మొదట కౌన్సిలింగ్ వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో అభ్యర్థుల్లో గందరగోళం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా 10,006 పోస్టు భర్తకి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 300 పైచిలుకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 ఉపాధ్యాయ నియామక ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. ఉదయం నుంచి అభ్యర్థులు , వారి వెంట వచ్చిన సహాయకులు పిల్ల పాపలతో దినమంతా ఎండలో చెట్ల కింద ఉంటూ ఇబ్బందులు పడ్డారు. అభ్యర్థులకు సంబంధించిన లిస్టు ను పద్ధతి ప్రకారం ప్రకటించకపోవడం అభ్యర్థులను గందరగోళానికి గురిచేసింది. జిల్లాలో ఎన్ని పోస్టులు ఉన్నాయి? ఎక్కడ ఖాళీలు, ఏ గ్రామం, ఏ పట్టణంలో ఉన్నాయో స్పష్టంగా తెలిపే ప్రక్రియను అధికారులు ప్రకటించకపోవడం అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేసింది. ఎట్టకేలకు సాయంత్రం 4గంటలకు ఉపాధ్యాయ నియామక ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలాల వారిగా ఉపాధ్యాయ పోస్టుల నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ మంగళవారం అర్ధరాత్రి, బుధవారం వేకువ జాము వరకు కొనసాగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. కౌన్సిలింగ్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, విద్యాశాఖ అధికారులు సందర్శించారు. ఉపాధ్యాయ నియామక పత్రాలు తీసుకోవడం ఆలస్యంగా జరగడం, అందులో వెనువెంటనే ఈనెల 16వ తేదీన ప్రభుత్వం కేటాయించిన పాఠశాలలో కౌన్సిలింగ్లో సీట్ సాధించిన అభ్యర్థులు జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాల్సి ఉంది. దీంతో అభ్యర్థులు, వారి బంధువులకు నరకం ఎదుర్కోవడం తప్ప, వేరే మార్గం లేకుండా పోయింది. ప్రభుత్వ అధికారుల ప్రణాళిక సక్రమంగా లేకపోవడం, కనీసం కౌన్సిలింగ్ కేంద్రంలో కనీస వసతులు లేకపోవడం అభ్యర్థులను వారి సహాయకులను పరేషాన్లు పడేసింది.

## పంజాబ్‌లో నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను మంగళవారంనాడు ప్రకటించిన ఎన్నికల కమిషన్ ఇదే సమయంలో పంజాబ్ లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 23న ఫలితాలను ప్రకటిస్తామని తెలిపింది. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజున ప్రకటించనున్నారు. పంజాబ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న నాలుగు అసెంబ్లీ స్థానాల్లో దేరాబాబా నానక్, చబ్బేవాల్, గిదడ్బాహ, బర్నాలా నియోజవర్గాలు ఉన్నాయి. సుఖ్జిందర్ సింగ్ రాంధ్వా రాజీనామాతో దేరాబాబా నానక్‌లోనూ, డాక్టర్ రాజ్ కుమార్ రాజీనామాతో చబ్బేవాల్ నియోజకవర్గంలోనూ, అమరిందర్ సింగ్ రజా వారింగ్ రాజీనామాతో గిదడ్బాహలోనూ, గుర్మీత్ సింగ్ మీత్ హయర్ రాజీనామాతో బర్నాలాలోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి.

# నేడు బీఆర్ఎస్ పార్టీ కీలక భేటీ

**హైదరాబాద్, అక్టోబర్15 (జనంసాక్షి) :** ఈ నెల 16న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం జరగనుంది. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ సుందరీకరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా హైడ్రా, మూసీ సుందరీకరణ విషయంలో బీఆర్ఎస్ పార్టీ తమ కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది. ఇక మూసీ సుందరీకరణ పేరిట వేల కోట్లు దొబ్బేం దుకు యత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిప్పులు చెరుగుతున్న విషయం తెలిసిందే. ఢిల్లీకి మూటలు పంపేందుకు మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలను బలి చేస్తారా..? అంటూ రేవంత్ సర్కార్‌ను బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తూనే ఉంది. అంబర్‌పేట, హైదర్షాకోట్, కొత్తపేట వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు పర్యటించి, మూసీ బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా, మూసీ బాధితులు వందల సంఖ్యలో తెలంగాణ భవన్‌కు చేరుకుని తమ గోడును వెల్లబోసుకున్నారు.

# నిజాయితీతో ప్రజలకు సేవలందించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ




**దామెర, అక్టోబర్ 15 (జనం సాక్షి) :** పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీ సేవాలందించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళ వారం దామెర పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని . నిజాయితీ తో పనిచేస్తూ ప్రజలకు సేవలందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తు సమాచారాన్ని సేకరించడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలి. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ, వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ , పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ కుమార్ , ఎస్. ఐ, అశోక్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370